నవతెలంగాణ

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ

ప్రత్యేక సంచిక

హైదరాబాద్ | శనివారం | 21 అక్టోబర్, 2023



పోలీస్ అన్నా సెల్యూట్ ..

- దేశ రక్షణ కోసం పోలీసులు ప్రాణాలు వదిలిన తొలి ఘట్టం
- నేడు పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం
- 'పోలీస్ ఫ్లాగ్ డే' వారోత్సవాలు

(ఇ.రత్నాకర్)

భారత్ చైనా సరిహద్దులో ఉన్న లడక్‌లోని అక్సాయ్ చిన్ వద్ద, కేంద్ర రిజర్వు పోలీసు దళం (సీఆర్‌పీఎఫ్) సరిహద్దు రక్షణలో ఉన్నారు. 1959 అక్టోబరు 21న విపరీతమైన చలిలో పది మంది సీ.ఆర్.పీ.ఎఫ్ పోలీసులు విధులు నిర్వహిస్తుండగా, ఇతర దేశ సైనికులు భారీ సంఖ్యలో మన దేశ సరిహద్దులోకి చొచ్చుకువచ్చారు. వారిని ఈ పది మంది పోలీసులు ధైర్యముతో ఎదిరించి, చివరి రక్తపు బొట్టు వరకు పోరాడి, దేశం కోసం అసువులు బాశారు. భారత దేశ రక్షణ కోసం పోలీసులు ప్రాణాలు వదిలిన తొలి సంఘటన అది. ఇందుకు గాను అన్ని రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారులు 1960 జనవరి 9న

మిగతా 2లో..



అమరవీరులకు జోహార్లు

- ప్రాణాలను లెక్కచేయకుండా విధులు నిర్వహించే పోలీసులు
- అమరులైన పోలీసుల త్యాగనిరతిని స్మరిద్దాం

(పులికంటి మల్లికార్జున్)

శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు వారి ప్రాణాలను లెక్కచేయకుండా విధులు నిర్వర్తిస్తుంటారు. తమ విధి నిర్వహణలో వారు ఎన్నో కష్టనష్టాలు ఆటుపోట్లు ఎదుర్కొంటారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసులు మాత్రం మేల్కొని ఉండి ఎండ, వాన, చలి, పగలు రాత్రి అనే తేడా లేకుండా శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పని చేస్తారు. ప్రజల కోసం జీవించి ప్రజల కోసం మరణించే పోలీసుల త్యాగనిరతిని గుర్తించి గౌరవించాల్సిన బాధ్యత ప్రజలందరి పైన ఉన్నది. వారి విధి నిర్వహణలో భాగంగా తీవ్రవాదం, ఉగ్రవాదం, సమాజంలోని అసాంఘిక శక్తులతో జరిగిన పోరాటాలలో ఎంతో మంది పోలీసులు, పోలీసు అధికారులు ప్రాణాలు కోల్పోయారు. అలా అమరులైన పోలీసుల త్యాగనిరతిని స్మరించుకుంటూ వారికి నివాళులు అర్పించడం , పోలీసులు , పోలీసు ఉద్యోగానికి రాబోతున్న వారిలో నూతన ఉత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీస్ అమరవీరుల దినోత్సవ ముఖ్య ఉద్దేశం.

వివరాలు 6 లో

పోలీస్ అన్నా సెల్యూట్ ..



(మొదటి పేజీ తరువాయి)

సమావేశమై 'అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా' పాటించాలని నిర్ణయించారు. ఆనాటి నుండి నేటి వరకు దేశ వ్యాప్తంగా అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నారు. అమర పోలీసుల వీర త్యాగాన్ని స్మరించుకుని, వారి కుటుంబాలకు సానుభూతినీ, సహకారాన్ని ప్రకటించి, వారికి ఘనమైన నివాళులర్పిస్తున్నారు.

ఈ సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం. ఈ నెల21 నుంచి 31 వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ, 'పోలీస్ ఫ్లాగ్ డే' వారోత్సవాలు సందర్భంగా సంస్మరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 21న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా 'జాతీయ ఐక్యత దినోత్సవం' నిర్వహించనున్నారు. దీనికనుగుణంగా హైదరాబాదు సిటీ పోలీసు పరిధిలోని అన్ని జోన్లు, ట్రాఫిక్, హెడ్ క్వార్టర్స్ లలో అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.

పోలీస్ ఉద్యోగం అంటే ఇతర ఉద్యోగంలా కాదు...

పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది. ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు. 2 గంటల ఉద్యోగం. పోలీసులు లేని సమాజాన్ని ఉహించుకోలేం. ఎలాంటి ఆపద వచ్చినా ప్రతి ఒక్కరు ఆశ్రయించేది పోలీసులనే. అన్ని పరిస్థితిలో అన్ని వేళలో పోలీసులే ముందుంటారు. సంపన్నుడు మొదలు సామాన్యుడి వరకు ప్రతి ఒక్కరూ ప్రతీ అవసరానికి సాయం కోరేది పోలీసులనే! దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది పోలీసు. సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు. శాంతిభద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్ళను నియంత్రించడం పోలీసు కర్తవ్యం. అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణా లను సైతం అర్పిస్తున్నారు. ప్రజా సేవలో ఉండే వారి నుంచి నీతి, నిజాయితీ, అంకిత భావం, మానవత్వం, త్యాగం వంటి లక్షణాలను సమాజం ఆశిస్తుంది.ఎంత చేశామన్నది కాదు ఎలా చేశావన్నది ముఖ్యమని సమాజం అంటుంది. ఇరవైనాలుగు గంటలు ప్రజల మధ్య ఉండే పోలీసు నుంచి కూడా ఇటు వంటి విలువలనే సమాజం కోరుకుంటుంది.



ప్రాణాలను సైతం లెక్క చేయకుండా..




నవతెలంగాణ-సిటీబ్యూరో

ఒకవైపు ఆధునీకరణ దిశగా పోలీసింగ్‌లో సరికొత్త విధానాలు ఉపయోగించుకుంటూ మెరుగైన సేవలను పౌరులకు అందిస్తూనే మరో వైపు సరికొత్త ఆలోచనలతో నేరాలకు పాల్పడు తున్న నేరస్తులను మరింత సమర్థవంతంగా అణచివేసేందుకు పోలీస్ శాఖ నిర్విరామ కృషిచేస్తోంది. ఈ ప్రయాణంలో పోలీసులు వారి ప్రాణాలను లెక్క చేయకుండా, తమ కుటుంబ సభ్యుల భవిష్యత్తు ఆలోచించకుండా ప్రజల రక్షణే ధ్యేయంగా నిర్విరామంగా విధులు చేపడుతున్నారు. విధులు నిర్వర్తిస్తు పోరాడుతూ అసువులు బాసిన అమర పోలీసులకు హైదరాబాద్ యావత్తు ప్రజానీకం నివాళులు అర్పిస్తోంది. ప్రజల భద్రత, శాంతి పరిరక్షణ కై నిస్వార్థ సేవలందించిన ఈ అమర పోలీసులకు మొత్తం దేశ ప్రజలు అక్టోబర్ 21 న నివాళులు అర్పిస్తున్నారు.







పోలీసు అమరవీరులకు జోహార్లు !
విధి నిర్వాహణలో జీవితాన్ని ఆవిరి చేశారు.దేశానికి ఊపిరి పోశారు..
మీ ఆత్మార్పణం అనన్యం అందుకోండి మా అశ్రుతర్పణం!
శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలను అర్పించిన పోలీసులకు
శ్రద్ధాంజలి ఘటిద్దాం...!!
బేగంపేట్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్
ఎస్.ఐ.లు మరియు సిబ్బంది
SECUNDERABAD
WOMEN'S HOSPITAL
(Unit of Secunderabad Women's Clinic & Infertility Centre)
Minister Road, Secunderabad.






పోలీసు అమరవీరులకు అశ్రునివాళి
విధి నిర్వాహణలో జీవితాన్ని దేశం కోసం ప్రాణాలు
అర్పించారు. మీ ఆత్మార్పణం అనన్యం
అందుకోండి మా అశ్రుతర్పణం!
శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలను అర్పించిన
పోలీసులకు శ్రద్ధాంజలి ఘటిద్దాం...!!
ఎల్.బి. నగర్
పోలీస్ స్టేషన్
& సిబ్బంది
BVR INFRA DEVELOPERS PVT.LTD
H.NO.8-15-120/C/31/FF, 2ND FLOOR,
ABOVE RAYMONDS SHOWROOM
BESIDE MC DONALDS,
CHINTALKUNTA,
LB NAGAR, HYDERABAD-500074.
BVR
Infra Developers
B venkateswarlu
Chairman&managing director
PH NO: 8074856575


పోలీసు అమర వీరులకు జోహార్లు
ప్రజల కోసం విలువైన తమ జీవితాలను పణంగాపెట్టి, అహర్నిషలు
అవిశ్రాంతంగా సమాజంలో శాంతి భద్రతలు కాపాడుతూ,
సమాజ శ్రేయస్సుకు పాటుపడుతూ, విధి నిర్వహణలో అసువులు
బాసిన పోలీస్ అమరవీరులకు జోహార్లు!


BECCUN INFRASTRUCTURES LIMITED
H NO.6-3-456/B/102, ROOM NO.2, MODEL HOUSE
PUNJAGUTTA HYDERABAD HYDERABAD TG 500082 IN


పోలీసు అమరవీరులకు జోహార్లు !
అక్టోబర్-21
విధి నిర్వాహణలో జీవితాన్ని ఆవిరి చేశారు. దేశానికి ఊపిరి పోశారు..
మీ ఆత్మార్పణం అనన్యం అందుకోండి మా అశ్రుతర్పణం!
శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలను
అర్పించిన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటిద్దాం...!!
BGB
BALAJI GRAND BAZAR
Shop No. 12-2-826/A/3/14, 2 to6, 15,16,17, Basheerabag, Hyderabad-028
website : www.balajigrandbazar.com, Email : info@balajigrandbazar.com
BRANCHS : MEHIDIPATNAM, ATTAPUR, CHANDA NAGAR
BGB
BALAJI COSMETIQUE
Basheerbagh :
5-9-30/9, Mor Chambers
Basheerbagh, Hyderabad-500 029
Ph : 23220475, 9396220475
Email : balajicosmetique98@gmail.com
Banjara Hills :
8-2-466, S.S.Plaza, Raod No.4
Opp GVK, One. Banjara Hills
Hyderabad - 500029
Ph : 23358802, 9030050055

వెంగళరావునగర్ డివిజన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

వెంగళరావునగర్ డివిజన్‌లోని మధుర నగర్'డి' బ్లాక్‌లో అక్కడి స్థానికులు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం మధుర నగర్‌కాలనీ ఆడపడుచులతో పూజలో పాల్గొని బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో ప్రజల కోసం పథకాలను తీసుకొచ్చారన్నారు. ఈసారి విడుదల చేసిన మ్యానిఫెస్టోలో కూడా మహిళలకు ప్రథమ స్థానం ఇచ్చి ఇంటికి పెద్ద దిక్కుగా నిలిచారు అని తెలిపారు. ఈ వేడుకలో సీరియల్ ఫ్రేమ్ నటి విష్ణు ప్రియ ఆకర్షణీయంగా నిలిచా రు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేదీప్య ,సుగుణ, పద్మావతి, నిర్మల, సుష్మ, చంద్రావతి, హరిత, సుధ, లలిత, స్థానికులు, కాలనీ వాసులు పాల్గొనారు.

అమరవీరులకు జోహార్లు



లడక్‌లోని మంచుకొండల మధ్యలో హాట్ స్ప్రింగ్స్ వద్ద పోలీసు అమరవీరుల గౌరవార్థం నిర్మించిన పులికంటి మల్లికార్జున్ స్థూపం

(మొదటి పేజి తరువాయి)

అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల దినోత్సవం. పోలీసుల త్యాగాలను స్మరించుకునే రోజు. సముద్ర మట్టానికి 16 వేల అడుగుల ఎత్తులో ఉన్నటువంటి ఆక్సాయ్ చిన్ ప్రాంతంలోని రక్తం గడ్డకట్టించే మంచు పర్వతాలు మధ్యన ఉండే ఒక వేడి నీటి బుగ్గ పోలీసు అమరవీరుల త్యాగానికి గుర్తుగా నిలిచి ఉంది. అది 1959 అక్టోబర్ 20, ఆరోజు ఇండియా చైనా సరిహద్దు ప్రాంతంలో లడక్ ప్రాంతంలో సీఆర్పీఎఫ్ మూడవ బెటాలియన్‌కు చెందిన మూడు యూనిట్ల పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. సముద్ర మట్టానికి 16 అడుగుల ఎత్తులో ఆక్సైచిన్ ప్రాంతంలోని రక్తం గడ్డకట్టే మంచు పర్వతాల మధ్యన వారు విధులు నిర్వహిస్తున్నారు. సరిహద్దు ప్రాంతంలోని ఇతర దేశ సైన్యం కదలికలపై ఒక కన్నేసి ఉంచడం కోసం వారిని ప్రత్యేకంగా నియమించారు. అప్పటికి ఇంకా సరిహద్దు భద్రతా దళం, ఇండో టిబెట్ సరిహద్దు భద్రత దళాలు ఏర్పడలేదు. సరిహద్దుల్లోని గస్తీని సీఆర్‌పీఎస్ దళాలు నిర్వహించేవి. అప్పటికే సరిహద్దులో ద్రిక్తతలు నెలకొన్నాయి. కాగా ఆరోజు గస్తికి వెళ్లిన మూడు యూనిట్లలో రెండు యూనిట్లు తిరిగి వచ్చాయి. కానీ ఒక యూనిట్ మాత్రం తిరిగి రాలేదు. దాంతో ఆ యఙూనిట్‌ను వెతకడానికి డిప్యూటీ కమాండెంట్ కరమ్ సింగ్ నాయకత్వంలో ఇంటెలిజెన్స్ బ్యూరో, సీఆర్పీ ఎఫ్ దళాలతో కూడిన 20 మంది సభ్యులతో ఒక యూనిట్ బయలుదేరింది. వారు మంచు పర్వతాల మధ్యలోని వేడి నీటి బుగ్గ ప్రాంతానికి రాగానే సమీపంలోని ఇతర దేశ సైనికులు అప్రమత్తంగా లేని భారతీయ జవాన్లపై కాల్పులు జరిపి గ్రెనేడ్లు విసిరారు. దీంతో వారు ఎదురొడ్డి పోరాటం జరిపారు. ఆ ఘర్షణలో పది మంది పోలీసులు చనిపోయారు. ఏడుగురు పోలీసులను ఇతర దేశ సైనికులు బంధీలుగా పట్టుకున్నారు. ముగ్గురు సభ్యులు అక్కడి నుంచి తప్పించుకున్నారు. మూడు వారాల తర్వాత ఇతర దేశ సైన్యం భారతీయ పోలీసుల మృతదేహాలను అప్పగించింది. ఆ అమరవీరుల మృతదేహాలకు ఆ వేడి నీటి బుగ్గ ప్రాంతంలోనే అంత్యక్రియలు నిర్వహించారు. ఆరోజు భారతీయ పోలీసులు ఇతర దేశ సైనికులతో జరిపిన విరోచిత పోరాటానికి ఆ వేడి నీటి బుగ్గ ప్రాంతం సాక్ష్యంగా నిలిచింది. ఆ వేడి నీటి బుగ్గ భారతీయ జవాన్ల రక్తంతో తడిసి నెత్తుటి బుగ్గ గా మారి ఒక పవిత్ర స్థలంగా రూపుదిద్దుకుంది. ఈ సంఘటన తర్వాత 1960 వ సంవత్సరం జనవరి నెలలో దేశంలోని అన్ని రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌ల సమావేశంలో అక్టోబర్ 21ని పోలీసు అమరవీరుల సంస్కరణ దినోత్సవంగా గుర్తిస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

పోలీసులు మృతి చెందిన ఆక్సయ్ చిన్ వేడినీటీ బుగ్గ ప్రాంతంలో ఒక స్మారక కట్టడాన్ని నిర్మించారు. ఆ తర్వాత దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీసులతో ఏర్పడిన బృందం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న ఆ ప్రాంతాన్ని అధిరోహించి, ఆ వేడినీటి బుగ్గ ప్రాంతాన్ని చేరుకొని అక్కడ అమరులైన పోలీసుల గౌరవార్థం రెండు నిమిషాలు మౌనం పాటించి వారికి నివాళులు అర్పించడం సాంప్రదాయంగా మారింది.

ప్రపంచమంతా నిద్రపోయినా మేల్కొని ఉండే ఒకే ఒక్కడు పోలీస్

- నేడు పోలీస్ అమరవీరుల దినోత్సవం
- ప్రజల కోసం జీవించి, మరణించే పోలీసులకు గౌరవం చూపడం మనందరి బాధ్యత
- సంపన్నుడు మొదలు సామాన్యుడి వరకు సాయం కోరేది పోలీసులనే
- ప్రభుత్వ ఉద్యోగులతో పోల్చితే పోలీసుల వీధులు భిన్నం అనారోగ్య సమస్యలు వెంటాడుతున్న విధులను మరువని పోలీసులు



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీస్ మేల్కొని, శాంతి, భద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు.ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండుగ, పబ్బాలను మరిచి, ప్రజల కోసం జీవించి, మరణించే పోలీసులకు గౌరవం చూపించడం మనందరి బాధ్యత, పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే నేడు పోలీస్ అమరవీరుల దినోత్సవం జరుపుకోవడానికి ప్రధాన ఉద్దేశం.పోలీస్ విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది.ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయ్యేది కాదని, 24 గంటల ఉద్యోగం ఒక పోలీస్ ఉద్యోగమేనని, పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం, ప్రతి ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే ప్రభుత్వం అంటే ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసే, అన్ని పరిస్థితుల్లో, వేళల్లో పోలీసులే ముందుంటారు.సంపన్నుడు మొదలు సామాన్యుడి వరకు ప్రతి ఒక్కరూ ప్రతి అవసరానికి సాయం కోరేది పోలీసులనే దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను రక్షించేది పోలీసులే, శాంతి భద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్లను నియంత్రించడం పోలీస్ కర్తవ్యం. అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారు. నిద్రాహారాలు మానీ డ్యూటీలు చేసే పోలీసులంటే అటు అధికారులకు ఇటు సమాజానికి చిన్న చూపే, సమయపాలన లేని విధులు, పై అధికారులతో తిట్లు, జనంతో ఛీత్కారాలు ఇలా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటు న్నారు.అన్ని సమస్యలతో విధులు నిర్వర్తిస్తున్న ఎవరు గుర్తించడం లేదని చాలా మంది పోలీసులు వాపోతున్నారు.పోలీసులకు విశ్రాంతి కావాలనే విషయాన్ని పాలకులు, అధికారులు విస్మరిస్తున్నారు.

ప్రభుత్వ ఉద్యోగులతో పోల్చితే పోలీసుల విధులు భిన్నం

పోలీసులకు పని గంటలతో సంబంధం ఉండదు, నిత్యం అప్రమత్తంగా ఉండవలసిందే ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక ప్రతిక్షణం ఆలోచించవలసిందే దీంతో వారు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతు న్నారు. ఈ ఒత్తిడి కారణంగా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు.పోలీసులు అందరినీ పరిగణలోకి తీసుకుంటే 70 శాతం మంది తల నొప్పి, బీపీ, మధుమేహం, మెడ, వెన్ను నొప్పి ఇలా ఏదో ఒక సమస్యతో బాధప డుతు న్నట్లు అధికారిక లెక్కలే చెబుతు న్నాయి. హెూంగార్డ్, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుళ్ళ పరిస్థితి మరి దారుణం. డ్యూటీకి వచ్చింది మొదలు తిరిగి ఇంటికి వెళ్లేంత వరకు విరామం లేకుండా పని చేయ వలసి ందే, బందోబస్తు డ్యూటీల్లో పాల్గొనే వారి పరిస్థితి మరి దారుణం, సిబ్బంది కొరత కార ణంగా సెలవులు మంజూరు కాకపో వడంతో రాష్ట్ర వ్యాప్తంగా రోజు 40 మంది సిబ్బంది అనారోగ్యంతోనే విధులకు హాజరవు తున్నట్లు సమాచారం.ట్రాఫిక్ డ్యూటీలు నిర్వ హించే సిబ్బంది కాలుష్యం వల్ల ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. ట్రాఫిక్ సిబ్బంది అనారోగ్యకర వాతావర ణంలో విధులు నిర్వహిస్తున్నందున ప్రభుత్వం వారికి అదనపు వేతనం చెల్లిస్తున్న సరైన ఆరోగ్య పరీక్షలు లేని కారణంగా ఇబ్బందులు తప్పడం లేదు.ఇన్ని సమస్యల మధ్య సమాజానికి ఇంత సేవా చేస్తున్న పోలీసులను గౌరవించడం మనందరి బాధ్యత.

శాంతి భద్రతలకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

సజువుగా ఎలక్షన్ల నిర్వాహణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి : సీఐ అశోక్



నవతెలంగాణ-అంబర్‌పేట

సంఘ విద్రోహ శక్తులతో పోరాడి విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకునేందుకు పోలీస్ అమరవీరుల దినోత్సవం జరుపుకుంటున్నామని అంబర్‌పేట ఇన్‌స్పెక్టర్ అశోక్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పోలీసు విధి నిర్వహణ అత్యంత శ్రమతో కూడుకు న్నదని, ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు పరి మితమైనది కాదన్నారు. ఎండా.. వాన, పగ^లూ.. రాత్రి అనే తేడా లేకుండా విధులు నిర్వ హిస్తుంటారు పోలీసులు అని తెలిపారు. పోలీ సులు లేని సమాజాన్ని ఊహించుకో లేమని, సంపన్నుడు మొదలు.. సామాన్యుడి వరకు ప్రతి ఒక్కరూ ప్రతి అవసరానికీ సాయం కోరేది పోలీసులనే అని.. దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడేవారు సైనిక జవానులైతే.. అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు అన్నారు. రాబోయే రోజులలో జరగబోయే పండుగలు శాంతి భద్రతలకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని ఇలాంటి ఘర్షణ వాతావరణం లేకుండా సోషల్ మీడియాలో వ్యక్తిగత దూషణలు పెట్టుకోకూడదని తెలిపారు సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



బీఆర్ఎస్ పార్టీలో చేరిన అంబర్‌పేట శంకర్

నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు అంబర్‌పేట శంకర్ శుక్రవారం మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రుద్ర సహిత రాజశ్యామల యాగం



నవతెలంగాణ-అంబర్‌పేట

అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నారాయణగూడలోని పద్మశాలి భవనంలో శుక్రవారం రుద్ర సహిత రాజశ్యామల యాగాన్ని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమం 'దసరా నవరాత్రులను పురస్కరించుకొని బ్రహ్మశ్రీ డాక్టర్ పాశి కంటి ధనుంజయ శాస్త్రీ ఆచార్యత్వంలో రుద్ర సహిత రాజశ్యామల యాగం, మహాపూజ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్, కందగల్ల స్వామి, బొల్లా శివశంకర్ యాగంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజ స్వస్తి పుణ్యాహవచనం, అఖండదీప స్థాపన, అంకురార్పణం, కర్కర్ స్థాపనం, దీక్షధారణ, వాస్తు నవగ్ర, యోగిని క్షేత్రపాలక, సర్వ తోభద్ర మండప స్థాపన యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ట, హారతి తదితర పూజలు నిర్వహించారు. సాయం త్రం స్థాపిత దేవతార్చనలు, స్థాపిత దేవత హావనములు, రుద్రయాగం, రాజశ్యామల యాగం, రుద్ర సహిత రాజశ్యామల మహాక్షీరాభిషేకం, కుంకుమార్చన, తదితర పూజలు జరిగాయి. 23వ తేదీ వరకు పూజా కార్య క్రమాలు జరుగుతాయని వారు తెలిపారు. సిలువేరు సునిత, పురుషోత్తం, రంగారాములు, తాటిపాముల వెంకటేశ్వర్లు, పుట్టా రుషికృష్ణ, గాడిపెల్లి సంధ్యా తదితరులు పాల్గొన్నారు.






ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ-బేగంపేట

శ్రీ ఉజ్జయినీ మహా కాళి, మాణిక్యాలమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మహంకాళి దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టారు. వందల మంది భక్తులకు అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మహేష్ మాట్లాడుతూ ప్రతి ఏడాది మహంకాళి జాతర, నవరాత్రులు సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రమణరాజు, మోహన్, సూరజ్, శేఖర్, సతీష్, భూషణ్, ప్రవీణ్ యాదవ్ పాల్గొన్నారు.



సనత్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేతుల మీదుగా బి ఫామ్‌ను శుక్రవారం అందుకున్నారు.

నవతెలంగాణ-బేగంపేట/ జూబ్లీహిల్స్





అమీర్‌పేట డివిజన్‌లో మంత్రి తలసాని ఇంటింటి ప్రచారం



హారతితో ఆశీర్వదించిన మహిళలు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

సనత్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం అమీర్‌పేట డివిజన్‌లో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బల్కంపేట ఎల్లమ్మ ఆలయం నుంచి ఈ ప్రచారాన్ని ప్రారంభించి రాష్ట్ర ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఆయన పాదయాత్రను కొనసాగించారు. అనంతరం కెసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పథకాలను కరపత్రాలు పంచుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలు హారతిపట్టి తిలకం దిద్ది తలసాని శ్రీనివాస్ యాదవుకు ఆహ్వానం పలికారు. అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని అన్నిచోట్ల హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని వివరిస్తూ ఆయన పాదయాత్ర కొనసాగించారు. రేణుకనగర్, బీజేఆర్‌నగర్ తదితర ప్రాంతాలలో దేవీ నవరాత్రుల సందర్భంగా ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. నిర్వహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కాని మా సమస్యలు పరిష్కరించిన తలసాని శ్రీనివాస్ యాదవ్ కారు గుర్తుకే తమ ఓటేస్తామని తమ సంపూర్ణ మద్దతును తెలిపారు. అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని శ్రీరాంనగర్ కాలనీ వాసులు తలసాని శ్రీనివాస్ యాదవ్ కు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అత్యధిక మెజార్టీ సాధించే మొదటి 5గురిలో తలసాని శ్రీనివాస్‌యాదవ్ కూడా ఒకరుగా ఉండాలని స్థానిక ప్రజలు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో రాష్ట్రంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని చెప్పారు. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో 50 సంవత్సరాలలో జరగని, ఎవరు ఊహించని స్థాయిలో గడిచిన 10 సంవత్సరాల కాలంలో జరిగాయని వివరించారు. నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తూ వచ్చానని తెలిపారు. జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు కళ్ళ ఎదుటనే ఉన్నా యని, మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగేందుకు మీ బిడ్డగా ఆశీర్వదించాలని కోరారు. ప్రచారంలో ప్రజలు తన పట్ల చూపుతున్న ఆదరాభిమానాలు, ప్రేమను ఎన్నటికి మరువలేనని అన్నారు. మంత్రి వెంట ప్రచారంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు హన్మంతరావు, జనరల్ సెక్రెటరీ సంతోష్, నాయకులు అశోక్ యాదవ్, కర్ణాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, కూతురు నర్సింహ, ఉత్తమ్ కుమార్ రాజ్ పురోహిత్, టిల్లు, లాహెూర్ సింగ్, జోగిందర్ సింగ్, నందీశ్, మల్లయ్య గౌడ్, వనం శ్రీనివాస్, హరిసింగ్, రమేష్ మోత్కుపల్లి, కట్టా బలరాం, తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల సేవలు వెలకట్టలేనివి





- ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- మేడ్చల్ సీఐ నర్సింహారెడ్డి

నవతెలంగాణ-మేడ్చల్

పోలీసు అమరవీరుల సేవలు వెలకట్టలేనివని మేడ్చల్ సీఐ నర్సింహారెడ్డి అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నవతెలంగాణ ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకమని శాంతిభద్రతాలు కాపాడటంలో అసువులుబాసిన అమరుల త్యాగాలు మరువలేనివని అన్నారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సైలు, కిందిస్థాయి సిబ్బంది ప్రజల నుండి ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నట్లుగా పేర్కొన్నారు. 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు శాంతిభద్రతల పట్ల భరోసా ఇస్తున్నట్లు చెప్పారు. ప్రజల నుండి ఫిర్యాదులు అందిన 10 నిమిషాల్లోనే సంఘటన స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లుగా వివరించారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పకడ్బందీగా వ్యూహరచన చేస్తూ ఇటీవల బోనాల పండుగ, వినాయక చవితి ఉత్సవాలు, మీలాద్ ఉన్ బీ ర్యాలీలను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు ఉన్నతాధికారుల సూచనలు, సలహాలు పాటిస్తూ క్రైమ్‌రేట్ తగ్గించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్క ఫిర్యాదుదారుడి పట్ల ఫ్రెండ్లీ పోలీస్‌గా వ్యవహరిస్తూ ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ గ్రూపుల్లో రెచ్చగొట్టే విధంగా, కించపరిచేలా అవమానపరిచేలా, పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రూప్‌అడ్మిన్‌లు అందరూ మీమీ గ్రూపుల్లోని సభ్యుల గురించి తెలుసుకొని గ్రూప్ నుంచి తొలగించాలన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు : కీసర సీఐ వెంకటయ్య



నవతెలంగాణ-కీసర

ఎన్నికల కోడ్ ఉల్లఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కీసర సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ వెంకటయ్య తెలిపారు. సోషల్ మీడియాలో వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ గ్రూపుల్లో రెచ్చగొట్టే విధంగా, కించపరిచే విధంగా, అవమానపరిచే విధంగా పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రూప్ అడ్మిన్‌లు అందరూ మీమీ గ్రూపుల్లోని సభ్యుల గురించి తెలుసుకొని, పై విధమైన చర్యలకు పాల్పడే అవకాశం ఉంటే అలాంటి వారిని గ్రూప్ నుంచి తొలగించాలన్నారు. లేని యెడల గ్రూపు అడ్మిన్ బాధ్యత వహించాల్సి వస్తుందని తెలిపారు.















పోలీస్ అమరుల త్యాగాలను దేశం ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది

- వారి త్యాగాలను స్మరిస్తూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న సంస్మరణ దినోత్సవం
- రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి. వారి సేవలను దేశం ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది. దేశ రక్షణ, ప్రజా సంరక్షణే ధ్యేయంగా పనిచేస్తూ విధి నిర్వాహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమర వీరుల స్ఫూర్తిగా పనిచేయాలి. అక్టోబర్ 21న లద్దాఖ్‌లో గల హాట్ స్ప్రింగ్ ప్రాంతంలో 1959లో చైనా సైనికుల ఆకస్మిక దాడిలో ప్రాణాలు కోల్పోయిన సీఆర్‌పీఎఫ్ జవానుల త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నాం.







మల్లాపూర్ డివిజన్‌లో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపునకు మల్లాపూర్ డివిజన్ పరిధిలో ప్రతి ఇంటింటి ప్రచారం చేశారు. స్థానికులకు సంక్షేమ పథకాలు వివరిస్తూ ముందుకు సాగారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బాంక్ కాలనీ, చండియనగర్, మీనానగర్ కాలనీల్లో శుక్రవారం ప్రచారం చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని తెలిపారు. సీఎం కేసీఆర్, కేటీఆర్ సారధ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందన్నారు. కాంగ్రెస్ నాయకుల మాటలను నమ్మొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఉన్నారు.

కీసర మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ..

రామిడి విజయ్ కుమార్‌రెడ్డి నియామకం



నవతెలంగాణ-కీసర

కీసర మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రామిడి విజయ్ కుమార్‌రెడ్డి నియామకం అయ్యారు. ఆయనకు శుక్రవారం మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ..కీసర మండల కేంద్రానికి చెందిన విజయ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తునందున్న కీసర మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించిన్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. అనంతరం రామిడి విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..తనపై నమ్మకంతో పార్టీ అధిష్టానం గుర్తించి ఈ పదవి ఇవ్వడం చాలా సంతోషం అన్నారు. గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పటిష్టత కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, కీసర మండల అధ్యక్షులు కృష్ణ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు జూపల్లి రవీందర్, బీసీసెల్ అధ్యక్షులు చిక్కుడు రమేష్ ముదిరాజ్, మైనార్టీ అధ్యక్షులు సాధీక్ అలీ, వార్డ్ మెంబర్ ముద్దం వెంకటేష్ యాదవ్, యాద్గర్ పల్లి గ్రామ అధ్యక్షులు హరిబాబుగౌడ్, చీర్యాల గ్రామ అధ్యక్షులు మధు యాదవ్, నాయకులు కృష్ణారెడ్డి కీసర మైనార్టీ శాఖ అధ్యక్షులు నక్కి బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కామ్రేడ్ వీ.ఎస్ అచ్యుతానందన్

100వ జన్మదిన వేడుకలు

- కమలానగర్‌లోని కమ్యూనిస్టు కార్యాలయంలో కేక్‌కట్ చేసి ఆయన సేవలను కొనియాడిన నాయకులు



నవతెలంగాణ-కాప్రా

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో కమలానగర్ ఆఫీసులో స్వాతంత్ర పోరాట యోధుడు, కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ వీ.ఎస్ అచ్యుతానందన్ 100వ జన్మదిన వేడుకలను శుక్రవారం నిర్వహించారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డీజీ నరసింహారావు కేకులు కట్ చేశారు. ఈ సందర్భంగా డీజీ నరసింహారావు మాట్లాడుతూ.. అచ్యూతానందన్ పేద కుటుంబంలో జన్మించిస్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటం స్పూర్తిగా పున్నప్ప న్వాయిలార్ పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించారు. కేరళ చీఫ్ మినిస్టర్‌గా పనిచేశారని చెప్పారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, జిల్లా పార్టీ కార్యదర్శి సత్యం ప్రసంగించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంతోష్, శ్రీమన్నారాయణ, చంద్రశేఖర్, అశోక్, శ్రీనివాస్, శ్రీనివాస్, శ్రీనివాస రావు, నర్సింగరావు, శివన్నారాయణ, జయరాజ్, బసవ పున్నయ్య, చందన్ రాజు, సాంబశివరావు పాల్గొన్నారు.

నేర చరిత్ర కలిగిన వారిపై నిఘా : సీఐ వెంకటేశ్వర్ రావు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా నడిపిస్తున్న బెల్ట్ షాపులపై దాడులు చేసి 50 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని, ఏడుగురిపై కేసులు నమోదు చేశామని సీఐ యం.వెంకటేశ్వర్ రావు తెలిపారు. వాహనాల తనిఖీలో ఎలాంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.5,80,000 సీజ్ చేశామన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలీసులు ఎన్నికల సంఘం నియంత్రణలో, పర్యవేక్షణలో క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఎలాంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని, ఎన్నికలకు సంబంధించి ప్రతీ అంశంపై పోలీసులు, అధికారులు సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. ఒకటికి రెండుసార్లు విషయాలు తెలుసుకొని పకడ్బందీగా అమలు చేయాలని స్పష్టం చేశారు. పోలీసు అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పటిష్ఠ చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే డివిజన్లో ఎలాంటి సమస్యలు లేకుండా, సమస్యలు సృష్టించే వారిని బైండోవర్ చేయాలని, ఇంతకుముందు ఎలక్షన్ల సమయంలో సమస్యలను సృష్టించిన మరియు నేరచరిత్ర కలిగిన వారిపై పూర్తి నిఘా ఏర్పాట్లు చేసినట్లు సీఐ వెంకటేశ్వర్ రావు తెలిపారు.



దుర్గమాత సన్నిధిలో అన్నదానం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

చింతల్ డివిజన్ పరిధి ,ఓల్డ్ చింతల్ ప్రాంతంలో స్థానిక దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం దుర్గామాత సరస్వతి దేవిగా దర్శనమిచ్చారు. కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు లక్ష్మణ్ యాదవ్, బాల్ రెడ్డి, బసంత్ రెడ్డి, గిరీష్, కుమార్, రాజేష్ ,సుబ్రహ్మణ్యం, కృష్ణ యాదవ్ ,పార్థసారథి, బంటి, వార్డు సభ్యులు గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి ,బస్తీ పెద్దలు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-మల్కాజిగిరి

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఐఎన్ నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ నుండి రామ్ చందర్ కొమురయ్యతో పాటు సుమారు 100 మంది ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు హారతులు ఇచ్చి ఎమ్మెల్యే కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సతీష్ కుమార్, బి కే శ్రీనివాస్, కన్నెమల నాగరాజు, సనాది యాదవ్, వినోద్ గ్యారా ప్రవీణ్, బాలరాజు యాదవ్,శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్‌లో..

ఈస్ట్ ఆనంద్ బాగ్‌లో ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గురువారం సీపీఎం నాయకులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మణ ను కలిసి మద్దతు కోరారు. ఈ కార్యక్రమంలో జి.ఎన్.వి సతీష్ కుమార్, పిట్ల శ్రీనివాస్, బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, ఉమేష్ సింగ్, బి కే శ్రీనివాస్, సంతోష్ రాందాస్, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ కలిసి పని చేయాలి

కార్పోరేటర్ శ్రావణ్ కుమార్

నవతెలంగాణ - కూకట్‌పల్లి

రాబోయే ఎన్నికల్లో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలుపు కోసం అనుసరించాల్సిన విధానాలను మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ డివిజన్ పరిధిలోని ముస్కిపేట్, చైతన్య బస్తీ, ఇందిరా నగర్,జనతా నగర్ లకు సంబంధించిన బూత్ స్థాయి కార్యకర్తలకు వివరించారు.ప్రతిఒక్క రు కలిసికట్టుగా పనిచేసి కూకట్ పల్లి నియోజకవర్గంలో గులాబీ జెండాను మరోసారి రెపరెపలాడించాలని సూచించారు.ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు ముందు తెలంగాణ ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో ఏ విధంగా అభివృద్ధి చెందిందో ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, రాజ్ కుమార్, నాని, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గంలో మరో సారి బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తేనే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందుతాయని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సామ్రాట్ ఫంక్షన్ హాల్‌లో రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలుపు కోసం అనుసరించవలసిన విధి విధానాలను బూత్ కమిటీ కార్యకర్తలకు క్షుణంగా వివరించారు. ఇందులో భాగంగా బాలానగర్ డివిజన్ పరధిలోని ఇందిరా నగర్, రాజీవ్ గాంధీ నగర్, శ్రీ శ్రీ నగర్, ఎన్టీఆర్ నగర్ కు సంబందించిన 7వ బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పాల్గొని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పథకాలు అమలు చేస్తున్నారని, సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కార్పొరేటర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందన్నారు. బూత్ కమిటీ సభ్యులు స్థానిక నాయకుల సహకారంతో ప్రతి ఒక్కరికి క్షుణ్ణంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షమా ఫలాలను ప్రజలకు తెలియజేయాలని తద్వారా ప్రతి బూత్ కమిటీ సభ్యుడు తనకు కేటాయించిన మెజారిటీ ఓట్లు సాధించడానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మరోసారి సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు హ్యాట్రిక్ సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అన్ని సర్వేలు బీఆర్ఎస్ అధికారంలోని వస్తుందని చెబుతున్నాయన్నారు. కూకట్ పల్లి నియోజక వర్గంలో గులాబీ జెండా ఎగురవేయడానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా పార్టీ ఆదుకుంటుందన్నారు. కూకట్ పల్లిలో ఎప్పుడూ లేని విధంగా సీఎం కేసీఆర్, మంత్రి కేటీర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులు డివిజన్ అధ్యక్షులు దర్శనం శాఖయ్య, ప్రధాన కార్యదర్శి మహ మ్మద్ ఖాజా, సీనియర్ నాయకులు గోవ్వ వెంకట్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న చేరికలు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో కేపీహెచ్‌బీ డివిజన్‌కు చెందిన పలువురు బీజేపీ,టీడీపీకి చెందిన 50 మంది బీఆర్స్ పార్టీలో చేరారు. ఇందులో ప్రథమంగా భోగాది శ్రీనివాస్ రావు, గంధం బాలకృష్ణ ,గంధం పృథ్వీ, రాకేష్ రెడ్డి, ప్రభాకర్ చౌదరి, కొమ్మన బోయిన నాగ సురేష్, ఆంజనేయ చౌదరి తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వెమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో, కూకట్‌పల్లి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఈ 10 ఏండ్ల కాలంలో శాంతి భద్రతలు విషయంలో కానీ, విద్యుత్ మౌలిక సదుపాయాలు అద్భుతంగా తీర్చిదిద్దారని తెలిపారు. అందుకే అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు.


సరస్వతీ దేవికి పూజలు

నవతెలంగాణ - బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పైప్ లైన్ రోడ్డు లో గల శ్రీ కనకదుర్గాదేవి, శీతలా దేవి, కాళికాదేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు కూడా అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, ప్రత్యేక అభిషేకం, కుంకుమార్చనలు, విశేష పసుపు బొట్టు కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం మూలా నక్షత్రం శుభ సందర్భంగా అమ్మవారికి చదువుల తల్లి సరస్వతి దేవి అలంకరణ చేశారు. ముఖ్యంగా చదువుకునే బాలబాలికలందరికి కూడా పుస్తకం, పెన్ను ప్రసాదంతో వారికి కుంకుమ, కంకణం అందజేశారు. ఇట్టి కార్యక్రమం అర్చకులు కాశీనాథ్ శర్మ పర్యవేక్షణలో నిర్వహించారు.

అమరులైన పోలీసుల స్ఫూర్తితో

యువ పోలీసులు సమాజ సేవలో ముందుండాలి



నవతెలంగాణ-నాగోల్

శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజలకు రక్షణ కల్పించడంలో ఎదుటి శతృవులతో వీరోచితంగా పోరాడి అమరులైన పోలీసుల జీవితాలను యువ పోలీసులు ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలి. వారి త్యాగాలకు గుర్తుగా పోలీసు అమరవీరుల వారోత్సవాలు జరుపుకొని దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులకు యేటా నివాళులర్పిస్తారు. నిరంతరం విధి నిర్వహణలో దేశానికి కాపాడేవారు సైనికులు అయితే, అంతర్గత శక్తుల నుంచి ప్రజలను కాపాడి వారి ధన, ప్రాణాలకు భద్రత కల్పించేది పోలీసులు. సామాజిక ఆస్తుల రక్షణ కూడా వారి బాధ్యతే. పోలీసుల విధులు భిన్నంగా ఉంటాయి. ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటారు. పని గంటలలో తేడా ఉంటుంది. మానసిక ఆరోగ్యం మీద ఒత్తిడి ప్రభావం చూపుతుంది. అనారోగ్యం సమస్యలు ఎదురవుతాయి. బందోబస్తు విధులో పాల్గొనేవారు విరామం లేకుండా విధులు నిర్వహిస్తారు. కొన్ని సందర్భాలలో సిబ్బంది కొరత కారణంగా పోలీసులకు సెలవు కూడా దొరకదు. అత్యవసర పరిస్థితులలోనూ విధి నిర్వహణలో ఉండాల్సి వస్తుంది. సీఆర్‌పీఎఫ్ , బీఎస్ఎఫ్, ఐటీబీఎఫ్, డీఆర్‌పీఎఫ్, సీఐఎస్ఎఫ్, సివిల్, ట్రాఫిక్, క్రైం విభాగాలలో విధి నిర్వహణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశ సమగ్రతను, శాంతిభద్రతలను కాపాడుతున్నారు. అందుకే భారత ప్రభుత్వం అమరవీరుల కుటుంబాలకు ఆయా రాష్ట్రాలలో సంక్షేమ నిధి కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ సంక్షేమ నిధి ద్వారా అమరు కుటుంబాల పిల్లలకు స్కాలర్‌షిప్, ఉచిత విద్యను అందించడం జరుగుతుంది. కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు.

ఆ డ్రెస్‌లోనే ఆ ధైర్యం


హైదరాబాద్ సీపీ సందీప్ షాండిల్యా


సైబరాబాద్ సీపీ స్టిఫెన్ రవింద్రా


రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్

• వ్యూహాలతో ముందు కెళ్తున్న ట్రై పోలీస్ కమిషనర్లు
• నేడు పోలీస్ అమరవీరుల దినోత్సవం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆ ఖాకీ డ్రెస్‌లో ఆ ధైర్యం.. విధులు అంతకంటే ఎంతో రిస్క్‌తో కూడుకొని ఉంటాయి... శాంతి భద్రతల పరిరక్షణలో ఉగ్రవాదుల నుంచి కరుడగట్టి నేరస్తులతో ప్రాణాలకు తెగించి పోరాడుతారు. కొన్ని సంఘటనలో సంఘవిద్రోహ శక్తుల చేతిలో వీరమరణం పొందుతారు... ఇక ధర్నాలు, రాస్తారోకోలు... వీఐపీలు, వీవీఐపీల భద్రతతోపాటు పండుగలు, ర్యాలీలు, సామాన్యుల నుంచి బడా బాబులు, వ్యాపారులు, రాజకీయ నాయకుల వరకు ఏ వర్గాలకైనా ఏ అవసరమచ్చినా పోలీసులే బాధ్యతగా డ్యూటీ చేస్తారు... ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి(తెల్లారే వరకు) గస్తీ నిర్వహిస్తారు... ఎక్కడ విధుల్లో ఉంటారో వారికే తెలియదు.. ఎన్నో ఒత్తిడులతో పనిచేస్తున్న పోలీస్‌లకు కాస్త ఉపసమనం కల్పించాలని హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ ట్రై పోలీస్ కమిషనర్లు సందీప్ షాండిల్యా, డీఎస్ చౌహాన్, స్టిఫెన్ రవింద్రా తీవ్రంగా కృషి చేస్తున్నారు.

అత్యవసర సమయంలోనే మినహాయింపు

రోల్‌కాల్ అంటే ఆ రోజు విధులు సక్రమంగా కొనసాగించేదుకు పర్యవేక్షణ. ఉదయం ఫిర్యాదు దారులకు అందుబాటులో ఉండడం, శాంతి భద్రతల విషయంలో నిర్లక్ష్యం లేకుండా విధులు నిర్వహిండంతో సమయపాలన పాటించాలనే ఉద్దేశంతో పోలీస్ శాఖలో మాన్యువల్‌లో రోల్‌కాల్ విధానం పొందపర్చారు. శాంతి భద్రత ఠాణాల్లో ఎస్‌హెచ్‌వో (సీఐ) సహా క్షేత్రస్థాయి సిబ్బంది ఉదయం తొమ్మిది గంటలకల్లా హాజరుకావాల్సిందే. అంతకు ముందు రోజు రాత్రి విధులు నిర్వర్తిస్తే మాత్రం అత్యవసర పరిస్థితుల్లో మినహాయింపు లభిస్తుంది. తొమ్మిదింటికే సీఐలు సిబ్బందిని సమావేశపరిచి, ఆ రోజు నిర్వర్తించాల్సిన విధులు, పర్యవేక్షించాల్సిన కేసుల గురించి సమీక్షించి (రోల్‌కాల్) దిశానిర్దేశం చేస్తారు. ఇక్కడి నుంచి రోజు వారీ విధులు ప్రారంభవుతాయి. రోల్‌కాల్ పూర్తి కాగానే ఎస్‌హెచ్‌వో ఫిర్యాదుదారులను కలుసుకుంటారు. పై అధికారులతో వైర్‌లెస్ సెట్‌లో మాట్లాడుతారు. ఇక కిందిస్థాయి సిబ్బంది ఎవరికి అప్పగించిన పనిలో వారు వెళ్లిపోతారు.

కుటుంబసభ్యుల సహకారం ఎంతో అవసరం

ఆ ఖాకీ డ్రెస్‌తో ఎంతో ధైర్యం ఉంది. ఒంటిపై ఆ డ్రెస్ వేసుకున్నారంటే చాలు ఎక్కడ లేని ధైర్యం వస్తుంది. నగరమంతా రాత్రి నిద్రిస్తే పోలీసులు మాత్రం విధుల్లో ఉంటారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కుటుంబాలకు దూరంగా ఉంటున్నారు. దాంతో కుటుంబసభ్యులల్లో కాస్త నిరాశ ఏర్పడుతుంది. పోలీసులు తమ వృత్తిని బాధ్యతాయుతంగా నిర్వర్తించాలంటే ముఖ్యంగా కుటుంబ సభ్యుల సహకారం ఎంతైనా అవసమని అధికారులు గుర్తించారు. ఇందులో భాగంగా కుటుంబసభ్యులకు పోలీస్ డ్యూటీ గురించి తెలియపర్చేవిధంగా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఇదిలావుండగా అమరులైన పోలీస్, హోమ్ గార్డుల కుటుంబ సభ్యుల సేవలను ట్రై కమిషనర్లు ఎప్పటికప్పుడు గుర్తు చేస్తూ వారి కుటుంబాలకు బాసటగా నిలుస్తున్నారు. పోలీస్ శాఖ మొత్తం వెన్నంటి నిలుస్తుందనే భరోసా ఇస్తున్నారు.

చలికాలం, వర్షాకాలం, ఎండాకాలం అనే తేడా లేదు

ఇక ట్రాఫిక్ పోలీసు అనగానే గుర్తొచ్చేది.. తెల్లని డ్రెస్సు.. నెత్తిలో టోపీ, ముక్కుకు మాస్కు, మెడలో విజిల్, కెమెరా, ఓ చేతిలో వాకీటాకీ గుర్తుకొస్తాయి. మూడు కమిషనేర్ల పరిధిలో వాహనాల రద్దీని క్రమబద్దీకరించే ట్రాఫిక్ పోలీసులు పాత్ర కీలకమైంది. రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోకుండా, ట్రాఫిక్ జామ్స్‌లేకుండా అప్రమత్తంగా వ్యవహరిస్తారు. చలికాలం, వర్షాకాలం, ఎండాకాలం అనే తేడా లేకుండా విధులు నిర్వహిస్తుండడంతో కొందరికి ఆరోగ్యసమ్యలు తలెత్తుతున్నాయి. వాతారవణంలో మార్పులు, పోల్యూషన్ కారణంగా మరికొంత మంది దీర్ఘకాలం జబ్బులకు గురవుతున్నారు.

బాధితులకు బాసటగా నిలుస్తున్న ట్రై కమిషనర్లు

బాధితులకు బాసటగా నిలుస్తున్న ట్రై పోలీస్ కమిషనర్లు సందీప్ షాండిల్యా, డీఎస్ చౌహాన్, స్టీఫెన్ రవీంద్ర ఎప్పటికప్పుడు సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. ప్రజలల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. పోలీస్ శాఖలో ఉద్యోగాలు సాధించే విధంగా నిరుద్యోగ యువతీయువకులకు ఉచితంగా శిక్షణ అందిస్తూ ప్రొత్సాహిస్తున్నారు. కొత్తకొత్త వ్యూహాలతో ముందుకెళ్తున్నారు.

పోలీసుల అమరుల త్యాగాలను మర్చిపోబోం..

• డీసీపీ సాయి శ్రీ

నవతెలంగాణ-హాయత్‌నగర్



అమరుల త్యాగాలను ఎప్పటికి మరిచిపోలేమని రాచకొండ యల్‌బి నగర్ జోన్ డీసీపీ సాయి శ్రీ అన్నారు. పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఆమె నవతెలంగాణతో మాట్లాడుతూ 24గంటలు ప్రజల భద్రతే ధ్యేయంగా పని చేసేది ఒక్క పోలీస్ శాఖ మాత్రమేనని అట్టి విషయాన్ని ప్రజలు గుర్తెరిగి పోలీసులకు, మన దేశ సైనికుల వలె గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 24గంటలు ప్రజా శ్రేయస్సు కోసం, ప్రజల ఆస్తి, ప్రాణ, మాన రక్షణ కోసం పని చేసే ఒకే ఒక్క వ్యవస్థ పోలీస్ శాఖ అని ధీమా వ్యక్తంచేశారు. తనకు ఇద్దరు పిల్లలు వున్నా కూడా ప్రస్తుత పరిస్థితుల్లో పోలీస్ శాఖలో ఉద్యోగం పొంది, ప్రజలకు సేవలు చేయడం చాలా గొప్ప విషయమన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను కొందరు దుర్వినియోగం చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల సహకారం ఉంటే ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రబలకుండా అరికట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రతి పోలీస్ పనిచేయాలని, గీత దాటితే వాత పడుద్దాని హెచ్చరించారు.

న్యాయమే ధ్యేయంగా శాంతిభద్రతలను కాపాడుతారు

• వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి

నవతెలంగాణ-వనస్థలిపురం



నాటికి నేటికి పోలీసు వ్యవస్థలో ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ సీఐ జలంధర్ రెడ్డి తెలియజేశారు. అమరవీరుల సంస్కరణ దినోత్సవం పురస్కరించుకుని ఆయన నవతెలంగాణ ప్రతినిధితో మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని కోరారు. తమ ఆరోగ్యం లెక్కచేయకుండా కుటుంబం, భార్య పిల్లలను వదిలి సమాజ రక్షణ కోసం రాత్రనగా పగలనకా అనేక సేవలందిస్తూ తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులకు ఇదేనా జోహార్లు అని తెలియజేశారు. సమాజం నిద్రలో ఉండగా ప్రజల కోసం మేల్కొని ఉండే ఏకైక ఉద్యోగి పోలీస్ అని తెలిపారు. విధి నిర్వహణలో శత్రువులతో పోరాడి తమ అమూల్యమైన ప్రాణాలను ప్రజల కోసం దేశ సంరక్షణ కోసం త్యాగం చేయటంలో ఒక తెలియని అనుభూతి ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పోలీసు అమరవీరుల సంస్కరణ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న జరుపుకుంటూ వారిని స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. ఎంతోమంది అమరవీరుల ప్రాణ చేసుకున్న సివిల్ పోలీసుల ఆత్మలు శాంతించాలని ఆయన కోరారు.

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో మల్ రెడ్డి రాంరెడ్డి



నవతెలంగాణ - ఎల్బీనగర్

కొత్తపేట్ ఓల్డ్ విలేజ్‌లోని శ్రీ ప్రసన్న మహంకాళి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఆలయ కమిటీ చైర్మన్ వజీర్ ప్రకాష్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యుల ప్రత్యేక ఆహ్వానం మేరకు మల్ రెడ్డి రాంరెడ్డి, జక్కిడి ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక పూజకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో కలిసి మెలిసి ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం వజీర్ ప్రకాష్ గౌడ్ వారిని శాలువాలతో సన్మానించారు. తర్వాత అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్, దాచేపల్లి శ్రీపాల్ రెడ్డి, కుట్ల నర్సింహ యాదవ్, పన్యాల జైపాల్ రెడ్డి, ఎస్టీ సెల్ రమేష్ నాయక్, ఎస్సీ సెల్ రాజశేఖర్, కృష్ణారెడ్డి, వెంకట రాం రెడ్డి , గోవర్ధన్, చరణ్, నరేందర్ రెడ్డి, సూర్య, మూర్తి, సురేష్, లక్ష్మారెడ్డి, రాములు, శ్రీను, వీరేష్, మధు పాల్గొన్నారు.

అమరులైన పోలీసులకు నివాళులు : ఇన్‌స్పెక్టర్ అంజి రెడ్డి

నవతెలంగాణ - హయత్ నగర్



అప్పట్లో చైనా బార్డర్‌లో మన పోలీసులను షియాచిన్ ప్రాంతంలో ఉన్న ఓ చీకటి గదిలో బంధించగా..కొందరు పోలీసులు అమరులైన ఘటనను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఏటా అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా పోలీసుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటామని ఎల్బీనగర్ ఇన్‌స్పెక్టర్ అంజిరెడ్డి అన్నారు. విధి నిర్వహణలో ఉండి అశువులు బాసిన పోలీసుల మరణానికి చిహ్నంగా వారికి నివాళులు అర్పిస్తామన్నారు. తదనంతరం చేసిన సేవలను గుర్తుచేసుకుంటామన్నారు. 24గంటలూ మన దేశ చట్టాలకు లోబడి ప్రజల, మాన, ప్రాణ, ఆస్తిని కాపాడడమే ధ్యేయంగా పని చేస్తున్నామని వెల్లడించారు. తెలంగాణలో అత్యాధునిక టెక్నాలజీ రావడంతో 24గంటల్లో నేరస్తులను పట్టుకుని బాధితులకు న్యాయం చేయగల్గుతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు సైతం యూనిఫాం లేని పోలీసులే నని, సమాజంలో ప్రతి ఒక్కరూ కూడా బాధ్యతగా ఉంటేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.

ఎల్బీనగర్‌లో రూ.10,27,000 పట్టివేత



నవతెలంగాణ - హయత్‌నగర్

ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్నికల కోడ్ వచ్చిన సందర్భంగా చేపట్టిన వాహనాల తనిఖీల్లో భాగంగా రూ. 10,27,000 నగదు పట్టుబడినట్లు ఎల్బీనగర్ పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఈ నెల 19న జల్ల శ్రీనివాస్ గౌడ్ నుండి రూ. 2,70,000, పీసర కాయ మహేష్ రెడ్డి నుండి రూ. 4,22,000, పసర్ల గణేష్ నుండి రూ. 3,35,000నగదను పట్టుకున్నారు. మొత్తం వారి వద్ద నుండి రూ. 10,27,000(పది లక్షల ఇరవై ఏడు వేల రూపాయలు స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సురక్షిత పాలనను అందిస్తున్నాం



● మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - చైతన్యపురి

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో సురక్షిత పాలనను అందిస్తున్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. హరిపురి కాలనీ సంక్షేమ సంఘం భవనంలో శుక్రవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కాలనీలో మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. గతంలో ఏమి చేశాం.. భవిష్యత్‌లో ఏమి చేస్తాం అనేది అందరికీ అర్థమైందన్నారు. ఐదు సంవత్సరాలుగా నియోజకవర్గంలోని చాలా సమస్యలను పరిష్కరించినట్లు వివరించారు. సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి ఎంతో తపన పడుతూ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. కాలనీలో మహిళా భవనాన్ని ఎక్స్టెన్షన్ చేశామని, సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు.

కాలనీలో అవకాశం ఉన్న చోట్ల రీడింగ్ రూమ్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు. రూ. 4 కోట్లతో నియోజక వర్గంలో పెద్ద గ్రంథాలయం ఏర్పాటు చేశామన్నారు. 2014 ముందు విద్యుత్ సమస్యలు ఉండేవని, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో 24 గంటలూ విద్యుత్ అందిస్తున్నామన్నారు. పరిపాలనా దక్షత, తాగు నీరు అందిస్తూ రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ శ్రీధర్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మూరుకుంట్ల అరవింద్ శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు లిక్కీ ఊర్మిళ రెడ్డి, డివిజన్ యూత్ వింగ్ మాజీ అధ్యక్షుడు శ్యామ్ గుప్తా, గొడుగు శ్రీనివాస్, అనురాధ శర్మ, రంగారెడ్డి జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడు వెంకటేశం గుప్తా, హరి పురి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణ మూర్తి, మహిళా మండలి అధ్యక్షురాలు సుకన్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి ఎరుకల సంఘం మద్దతు



నవతెలంగాణ - ఎల్బీనగర్

లింగోజిగూడ డివిజన్ పరిధిలోని అల్తాఫ్ నగర్‌లో ఎరుకల సంఘం ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, లింగోజిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎరుకల సంఘ సభ్యులు మాట్లాడుతూ..ఎరుకల సాధికారత పథకాన్ని తెచ్చిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని అన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని మరోసారి గెలిపించేందుకు కారు గుర్తుకే ఓటు వేస్తామని ఎరుకల సంఘం ప్రతినిధులు ఏకగ్రీవ తీర్మానం చేశారన్నారు. సుధీర్ రెడ్డిని కలిసి మద్దతు ప్రకటించి, తీర్మాన పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఎల్బీనగర్ నియోజక వర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసిన సుధీర్ రెడ్డికి ఎప్పటికీ రుణపడి ఉంటామని అన్నారు. హైదరాబాద్‌లో ఎరుకల భవనాన్ని నిర్మిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో అందించబోతున్న సంక్షేమ పథకాలు నచ్చి మేము అందరం బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి, బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఎరుకల కులస్తులకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని, సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా మరోసారి ప్రమాణస్వీకారం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, కందికంటి శ్రీధర్ గౌడ్, రాకేశ్ ఠాగూర్, లక్ష్మీ ప్రసన్న, భాస్కర్ గంగపుత్ర, ఆశిష్, శ్రీనివాస్, కృష్ణ, సాయిబాబా, సంజీవ, శ్రీనివాస్, కళ్యాణ్, వెంకటయ్య, అంజలి, కవిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

"త్యాగమూర్తులను స్మరించుకుందాం
అమర పోలీస్ వీరులకు నివాళులర్పిద్దాం"

అమరుల త్యాగాలు స్మరించుకోవాలి

- ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ - హయత్ నగర్

విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన పోలీసుల త్యాగాలను స్మరించుకోవాలని హయత్ నగర్ ఇనిస్పెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా అక్టోబర్21 దేశ వ్యాప్తంగా వారి సేవలను స్మరిస్తూ.. పోలీసుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. 24 గంటలూ ప్రజల కోసం పని చేస్తూ, సమాజానికి, ప్రజల ఆస్తి, మాన, ప్రాణాలను కాపాడడమే ధ్యేయంగా పని చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

వచ్చే ఎన్నికల్లో కూడా మద్యం, డబ్బు ఓటర్ల ను ప్రభావితం చేయకుండా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అడ్డుకట్ట వేసేందుకు రాచకొండ పోలీసులు సిద్ధంగా ఉన్నామని ధీమా వ్యక్తం చేశారు.

"దేశం కోసం, ప్రజలకోసం ప్రాణాలర్పించిన భరతమాత ముద్దు బిడ్డలైన మా పోలీసు జవాన్లకు ఇవే మా జోహార్లు.."

కష్టపడితేనే సత్ఫలితాలు వస్తాయి



● డిపో మేనేజర్ విజయ్

నవతెలంగాణ - హయత్ నగర్

కష్టపడితేనే సత్ఫలితాలు వస్తాయని హయత్ నగర్ 1 డిపో మేనేజర్ విజయ్ తన ఉద్యోగులకు హిత బోధ చేశారు. ప్రతి నెల ఉత్తమ ఉద్యోగులకు ఇచ్చే అవార్డ్స్ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనపర్చిన 24 మందికి శుక్రవారం హయత్ నగర్‌లో ఉన్న డిపో కార్యాలయంలో అవార్డ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థలో ఉత్తమ ఉద్యోగులకు అన్ని కేటగిరి వాళ్లకు అభినందనలు అందుతాయని, ప్రతి ఒక్కరూ అవార్డ్స్ పొందాలనే కసితో పనిచేయాలని సూచించారు. అనంతరం హయత్ నగర్ 1 డిపోలో మహిళా ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సహాయ మేనేజర్లు విజయకుమారి, చందర్, శ్రీనివాస్ రెడ్డి ఉద్యోగులు, శ్యామ్ సుందర్ రామ్మోహన్ రావు, దామోదర్ జంగయ్య, లక్ష్మన్, వెంకటేష్, వినయ్, కరుణ, ఉదయశ్రీ, సుజాత, మమత, శ్రీలత, శివలీల పాల్గొన్నారు.

దాడులలో '32 కేసులు..16 మంది అరెస్ట్'

నవతెలంగాణ - చైతన్యపురి

ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చినప్పటినుండి నేటి వరకూ ప్రొహిబిషన్, ఎక్సైజ్ రంగారెడ్డి డివిజన్ డిప్యూటీ కమిషనర్ డి. డేవిడ్ రవికాంత్, అసిస్టెంట్ కమిషనర్ ఏ.చంద్రయ్యల ఆదేశాల మేరకు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి, సరూర్నగర్ గారైన టి. రవీందర్ రావు సూచనల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిటెండెంట్ బి. హనుమంతరావు నేతృత్వంలో సరూర్నగర్ ఎక్సైజ్ స్టేషన్ అధికారులు, సిబ్బంది విస్తృతంగా దాడులు చేసి 32 కేసులను నమోదు చేసి, 16 మందిని అరెస్టు చేశారు. ఈ దాడులలో 2681 లీటర్ల లిక్కర్, 2848 లీటర్ల బీరు, 500 లీటర్ల కల్లు, 132 లీటర్ల గోవా లిక్కర్ స్వాధీనం చేసుకున్నారు. మొత్తం స్వాధీన సొత్తు విలువ రూ. 65, 09,000 కలదు. ఈ ఈ దాడులలో సరూర్నగర్ ఎక్సైజ్ స్టేషన్ ఇనిస్పెక్టర్ జి. శ్రీనివాసరావు, సబ్ ఇన్‌స్పెక్టర్ ముజాహిద్ సుతారి, ఇబ్రహీం పాష తదితరులు పాల్గొన్నారు.



పోలీసుల సేవలు మరువలేనివి

నవతెలంగాణ- నాగోల్



భారతదేశంలో పోలీసు వ్యవస్థ ఎంతో పటిష్టంగా ఉంది. దేశంలోని పోలీసుల సేవలు ఎప్పటికీ మరువలేనివి. న్యాయమే తమ దైవంగా భావిస్తూ శాంతి భద్రతలను కాపాడుతుంటారు. తమ ఆరోగ్యాలను కూడా లెక్కచేయ కుండా కుటుంబాలకు దూరంగా ఉంటారు. ప్రజల రక్షణతో పాటు, ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో ఎదుటి శత్రువు మూకలతో పోరాడి ప్రాణాలను కోల్పోయిన వారు కూడా జీవితంలో కన్న కలలకు దూరమయ్యారు. నాటికి నేటికి పోలీసు వ్యవస్థలో ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి. ఒకప్పుడు పోలీసులు అంటేనే ప్రజల్లో భయాందోళన వాతావరణం నెలకొని..తాము ఎదుర్కొం టున్న సాధక బాధకాలను చెప్పుకోలేకపోయేవారు. దీంతో మారుతున్న కాలానుగుణంగా నేటి ప్రభుత్వాలు కూడా ఎన్నో మార్పు లను తీసుకొచ్చి పోలీసులకు ప్రజలకు ఒక స్నేహపూ రితమైన వాతావరణాన్ని కల్పించారు. అన్యాయానికి గురైన వారు నేరుగా పోలీసులకు తెలియజేసుకునే ధైర్యాన్ని ప్రజల్లో తెచ్చారు.

ప్రపంచమంతా నిద్రపోయినా ప్రజల కోసం మేల్కొని ఉండే ఒకే ఒక ఉద్యోగి పోలీస్ అని చెప్పవచ్చు. ఎన్ని విపత్కర పరిస్థితులు ఎదురైనా వాటిని లెక్కచేయకుండా అన్నింటినీ వదులుకొని ప్రజల కోసం జీవించి, మరణించే వారే పోలీసులు. అటువంటి పోలీసులు విధి నిర్వహణలో శత్రువులతో పోరాడి ప్రాణాలను వదిలిన వారిని స్మరించుకునేందుకే ఈ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం.

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న జరుపుకుంటున్నాం. చరిత్రలోకి వెళ్తే భారత్, చైనా సరిహద్దులోని అక్షయ్ బెన్ ప్రాంతంలో 16 వేల అడుగుల ఎత్తున రక్తం గడ్డకట్టే మంచు పర్వతాల మధ్యన ఉన్న వేడి నీటి బుగ్గ అనే ప్రాంతం అమర జవానుల త్యాగలకు ప్రత్యేకతగా నిలిచిందని చెప్పవచ్చు.

మిలటరీ ఎత్తుగడలకు చైనా సరిహద్దుని భారత భూ భాగాలైన లడక్, సియాచిన్ ప్రాంతాలు కీలకమైనవి. సరిహద్దు భద్రత దళం ఇండో -టిబెటిన్ బోర్డర్ పోలీసు వంటి ప్రత్యేక దళాల ఏర్పడక ముందు సరిహద్దులను రక్షించే బాధ్యతగా కేంద్రం రిజర్వ్ పోలీస్ ఆఫ్ ఫోర్స్ బలగాలు నిర్వర్తించేవి.

1959 అక్టోబర్ 21న డి.ఎస్.పి కరణ్ సింగ్ నేతృత్వంలో పంజాబ్ కు చెందిన 21 మంది సభ్యుల బృందం సరిహద్దుల్లో విధులను నిర్వహిస్తుండగా చైనా రక్షణ బలగాలు సియాచిన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో సిఆర్పిఎఫ్ బలగాలు (హార్ట్ స్ప్రింగ్) వేడి నీటి బుగ్గ ప్రాంతంలో ధీటుగా ఎదురోడ్డి పోరాడింది. ఈ పోరాటంలో పదిమంది భారత జవాన్లు ప్రాణాలను కోల్పోయారు. కానీ భారత జవాన్లు రక్తంతో తడిచిన హాట్ స్ప్రింగ్ నెత్తుటి బుగ్గగా మారి పవిత్ర స్థలంగా రూపుదిద్దుకుంది. అప్పటినుండి దేశంలోని అన్ని రాష్ట్రాలలోని పోలీసులుతో కూడిన బృందం ఆ పవిత్ర స్థలాన్ని సందర్శించి అమర జవాన్లకు నివాళులర్పించడం ఆనవాయితీగా వస్తుంది. వారి స్మృతి చిహ్నంగా జరుపు కుంటున్న అమరవీరుల సంస్మరణకు నేటికీ 64 ఏళ్ళు . పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం ప్రతి ఒక్కరికి ఏ ఇబ్బంది ఎదురైనా ఆశ్రయించేది పోలీసులని, అన్ని పరిస్థితుల్లో, అన్ని వేళలో పోలీసులు ముందుంటారు. ఇలా ఎన్నో సమస్యల మధ్య సమాజానికి ఎంతో సేవ చేస్తున్న పోలీసులను గౌరవించడం ప్రతి ఒక్కరీ బాధ్యత.



అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాండియా కోలాటం



నవతెలంగాణ-కాప్రా

అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఉష గ ఆధ్వర్యంలో జరిగిన దాండియా కోలాటం కార్యక్రమం డాక్టర్ ఏఎస్‌రావు నగర్ డివిజన్ అనుపురం ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం హట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, ఇన్‌చార్జి రావుల శ్రీధర్ రెడ్డి, మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలచారి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, నాయకులు కొండూరు మురళీ పంతులు, వెంకట హరి, రాజశేఖర్ రెడ్డి, అభయ ఫౌండేషన్ మహిళలు సుభాషిని కోలాట బృందం మరియు వివిధ కాలనీలకు చెందిన మహిళలు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ



● విద్యాశాఖ ఏడీ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక అని హైదరాబాద్ డీఈవో కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ బి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు కె.ఆర్.రాజ్ కుమార్, ఎం.భాస్కర్ వారి కార్యవర్గం అధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాల్లో ఏడీ ముఖ్యఅతిథిగా పాల్గొని సర్వసతి దేవీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం మహిళా ఉద్యోగులంతా కలిసి బతుకమ్మ ఆడారు. ఈ వేడుకల్లో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా జాయింట్ సెక్రటరీ సుజాత, గీత, ప్రచార కార్యదర్శి వైదిక్ శస్త్ర, ఈసీ సభ్యులు శంకర్, శ్రీధర్, జిల్లా ప్రభుత్వ పరీక్షల విభాగం కమిషనర్ నర్సింగ్ రావు, ఎఫ్ఏవో శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ అసోసియేట్ ప్రెసిడెంట్ వి.డేవిడ్, ఉపాధ్యక్షుడు వి.రవి కుమార్, జేటీ జయంతి, పబ్లిసిటీ సెక్రటరీ రవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫిరోజ్ అహ్మద్, ఈసీ ప్రియదేవ్ ఠాకూర్, ముజాహిద్ అలీ, ఈసీ మెంబర్లు సూర్య ప్రకాష్, సుదర్శన్, అరుణ, లావణ్య, రమేష్, అనురాధ, సెక్టోరియల్ ఆఫీసర్ ఉమాదేవీ, కనీజ్ ఫాతీమా, సచ్చినంద చారి, జి.రాజ్ కుమార్, రాజశేఖర్, చక్రవర్తి, సరళాదేవి, సుగుణా రెడ్డి, డబ్ల్యూ.ప్రవీణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారంతా టీఎన్జీవోస్ భవన్‌లో జరిగే బతుకమ్మ వేడుకలకు హాజరయ్యారు.

టీఎన్జీవో ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో శుక్రవారం గృహకల్ప కార్యాలయ ఆవరణలో అన్ని యూనిట్ల మహిళా సభ్యులతో కలిసి బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మారం జగదీష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు కె.ఆర్.రాజ్ కుమార్, కోశాధికారి జె.బాలరాజ్, ఉపాధ్యక్షుడు కుర్రాడి శ్రీనివాస్, సుజాత, గీత సింగ్, ఖలీద్ అహ్మద్, వైదిక్ శాస్త్ర, శ్రీధర్ నాయుడు, మొహమ్మద్ వహీద్, ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, నాయకులు జి. ప్రభాకర్, కె.దేవేందర్, జిల్లా ఏపీఆర్వో మహమ్మద్ వహీద్ పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలను గ్రాండ్ సక్సెస్ చేసిన మహిళా ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపడంతో పాటు తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఉప్పల్‌లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. శుక్రవారం ఈసీ నగర్ గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చర్లపల్లి డివిజన్ పరిధిలోని రైల్ విహార్ కాలనీ, న్యూ మింట్ కాలనీలో పాదయాత్ర ద్వారా ఇంటింటికీ వెళ్లి కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మైనార్టీ, బీసీ, ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. మేనిఫెస్టోలో చెప్పని ఎన్నో పథకాలను కూడా ప్రవేశపెట్టి దేశంలోనే తెలంగాణను అగ్రస్థానంలో నిలిపిన ఘనత మన కేసీఆర్ కే దక్కుతుందన్నారు. మరోమారు బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేసి లక్ష్మారెడ్డి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్


ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ వెంకట్ రెడ్డి అన్నారు. ట్రాఫిక్ రూల్స్ పై సూరారం చౌరస్తా, పరిసర ప్రాంతాలకు చెందిన ఆటో డ్రైవర్లకు శుక్రవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సురెన్స్, పొల్యూషన్ లకు సంబంధించిన పత్రాలను తమ వద్ద ఉంచుకోవాలని సూచించారు. రాంగ్ రూట్‌లో వాహనాలను నడపొద్దన్నారు. మైనర్లు వాహనాలను నడపొద్దన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపొద్దన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై, సిబ్బంది, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.













పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ - ముషీరాబాద్

సంక్షేమ పథకాలు చూసి ప్రజలు ఆకర్షితులవుతున్నారని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. భోలక్ పూర్ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీని వాస్ రావు ఆధ్వర్యంలో రంగానగర్ ఏర్పాటు చేసిన సభలో ప్రముఖ సంఘ సేవకుడు నజీర్, సద్దాంతో పాటు కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 100 మంది నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నేతలకు ఎమ్మెల్యే ముఠా గోపాల్ గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ గడిచిన ఐదేండ్లలో నియోజకవర్గంలో కోట్లాది రూపా యలు వెచ్చించి అనేక జటి లమైన సమస్య లను పరి ష్కరించడంతో పాటు కలుషిత నీటి సమస్యను పరిష్కరించామని అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముఠా జయ సింహ, పార్టీ సీనియర్ నాయకుడు రెబ్బ రామారావు, మై నారిటీ రాష్ట్ర నాయకుడు షరీపోద్దిన్, జునేద్ బాగ్దాది, డివిజన్ ఉపా ధ్యక్షుడు ఎ.శంకర్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షుడు ఉమాకాంత్ ముదిరాజ్, ప బ్బ కృష్ణ, శ్రీని వాస్, మున్వర్ చాంద్, మక్బూల్, జబ్బార్, ఆరీపోద్దిన్, పాల్గొన్నారు.



జలమండలిలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలిలో తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బతుకమ్మ పండగను ఘనంగా జరిపారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఈ సంబు రాల్లో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. బతుకమ్మను పేర్చి దాని చుట్టూ ఆడిపాడుతూ ఉల్లాసంగా వేడుక చేశారు.

వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

సాఫ్ట్‌వేర్ ఉద్యో గి ఇంట్లో ఉరి వేసు కొని ఆత్మ హత్యకు పాల్పడిన సంఘటన బోర బండ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్ర వారం చోటు చేసు కుంది. బోరబండ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తెలిపిన వివరాలు ప్రకారం కల్యాణ్‌నగర్ వెంచర్ త్రీలో నివసి స్తున్న అనంత కుమార్ (44) సంవత్సరాలు సాఫ్ట్ వేర్ ఇంజ నీర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తు న్నాడు. ఇతనికి భార్య ఒక కూతురు ఉన్నా రు. శుక్రవారం ఉదయం భార్య అరుణ బెడ్ రూమ్ డోర్ కొట్టగా అతని స్పందన లేదు. సీలింగ్ ఫ్యాన్‌కు ఉ రివేసుకొని మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

ప్రజాస్వామ్యం, పరిరక్షణ కోసం నిరంతరం పోరాడి ప్రాణాలుకోల్పోయిన పోలీసుల త్యాగ నిరతికి ఇవే మాజోహార్లు



జూబ్లీహిల్స్ డివిజన్ భగత్ సింగ్ కాలనీలో దేవి నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. భగత్‌సింగ్‌యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్‌లు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజ అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్థానికులతో కలిసి భాగస్వాము లయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- బంజారాహిల్స్



జూబ్లీహిల్స్ నియోజక వర్గం యాదగిరి నగర్ రేణుక ఎల్లమ్మ మందిరం వద్ద, జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు సుమారు 600 మందికి నోట్ బుక్స్, పెన్నులు, పలకలు పంపిణీ చేశారు.

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

మందుల కులస్తులు రాజకీయ రంగంలో రాణించాలి

సంచార జాతుల సంఘం వ్యవస్థాపకులు ఒంటెద్దుల నరేందర్



నవ తెలంగాణ - ముషీరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో మం దుల సామాజిక వర్గానికి చెందిన వారు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో రాణించాలని సంచార జాతుల సంఘం వ్యవస్థాపకులు ఒంటెద్దుల నరేందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర మందులు కుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక బాగ్లింగంపల్లి సుందరయ్య . విజ్ఞాన కేంద్రంలో శు క్రవారం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా హాజరైన సభ్యులతో జనరల్ బాడీ నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన అధ్యక్షుడి పదవికి ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికల్లో సింగజోగి శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర మందుల కుల సంఘం అధ్యక్షులుగా ఎన్నిక య్యారు. అనంతరం అధ్యక్షునితో పాటు పలువురిని ఉపాధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా, కోశాధికారి తదితర పదవులకు నాయకులను ఎంపి క చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన సంచార జాతుల సంఘం వ్యవస్థాపకులు ఒంటెద్దుల నరేందర్ మాట్లాడుతూ ప్రజాస్వా మ్య బద్ధంగా, రాజ్యాంగ బద్ధంగా ఎన్నికలు నిర్వహించుకుని రాష్ట్ర అధ్యక్షున్ని ఎన్నుకోవడంపై మందుల సామాజిక వర్గం ప్రజలు చూపిన చైత న్యానికి అభినందనలు తెలియజేశారు. రానున్న రోజుల్లో అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సంఘం ద్వారా నాయకత్వంలోకి వచ్చిన ప్రతి ఒక్కరూ కులం అభివృద్ధి కోసం పాటుపడాలని సూచించారు. కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులుగా మేకల రామ స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి రమేష్, ప్రధాన కార్యదర్శి మేకల లింగయ్య, జల్లి అశోక్, కృష్ణ, కుమార్ తదితరులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ నాయకులను మందుల కులం సభ్యులు ఘనంగా సత్కరించారు.

నాంపల్లి కోర్టులో శివ రామ్ రాదోడ్ హాజరు..

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

మృతురాలు కల్పన కేసులో శివరాం రాథోడ్ అరెస్ట్ చేయొద్దని కోర్టు అనుమతి తీసుకున్న శివ రామ్ రాదోడ్ అడ్వకేట్ చీఫ్ జస్టిస్ ను కలిసి కేసు పూర్తి వివరాలు నాంపల్లి కోర్టు కు తెలియజేశామని శివ రామ్ రాథోడ్ న్యాయవాది చెప్పారు.శివ రామ్ రాథోడ్ పై నేరారోపణ అభియోగాలు లేనందున జ్యుడిషియల్ రిమాండ్ పిటిషన్ కొట్టేసినట్టు చెప్పారని న్యాయవాది చెప్పారు. అనంతరం నాంపల్లి కోర్టు లో శివరాం ను చిక్కడపల్లి పోలీసులు అదుపులోకి తీసుకొనికోర్టు నుంచి నేరుగా చిక్కడపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారని శివరాం బాబాయ్ మీడియాకు తెలిపారు.

పోలీసుల అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం



- జీడిమెట్ల సీఐ ఎం.పవన్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరులను ప్రజలు చిరస్మణీయంగా గుర్తుంచుకుంటారని జీడిమెట్ల సీఐ ఎం.పవన్ అన్నారు. నేడు పోలీసు అమర వీరుల దినోత్సవం ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ - పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి, మరణించే పోలీసులకి, అందునా ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత అని జీడిమెట్ల సీఐ ఎం.పవన్ అన్నారు. పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమర వీరుల సంస్మరణ దినం జరుపుకోవడంలోని ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. అక్టోబర్ 21, అంటే పోలీసు అమరవీరుల దినం, 1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు ఇది. ఈ సమరంలో ఎంతోమంది సైనికులు అమరుల య్యారు.



ఆ రోజును పురస్కరించు కుంటూ, విధి నిర్వహణ లో అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలను స్మరించుకుందాం. దేశ సరిహద్దుల్లో సైనికులు అమరు లైన రోజు ఇది. 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సిఆర్‌పి ఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారు. వారి స్మృతి చిహ్నంగా జరుపుకుంటు న్న ఈ అమరవీరుల సంస్మరణకు నేటితో సరిగ్గా 64 ఏండ్లు అవుతోంది. పోలీస్ అంటే ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు. అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుంటారు. సంపన్నుడు మొదలు సామాన్యుడి వరకు ప్రతి ఒక్కరూ ప్రతి అవసరానికీ సాయం కోరేది పోలీసులనే. దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవాను లైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షిం చేది పోలీసులు. శాంతి భద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్ళను నియంత్రించ డం పోలీసు కర్తవ్యం. అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారన్నారు.



ఎక్సైజ్ అధికారులు ఆధ్వర్యంలో రూ.35 లక్షల మద్యం స్వాధీనం



నవతెలంగాణ-బాలానగర్

రానున్న సార్వత్రిక ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చి న అనంతరం తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు వరుస దాడులు చేస్తూ సోదాలు ముమ్మరం చేశారు. రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ డిసై ఆదేశాల మేరకు కమిషనర్ డేవిడ్ రవికాంత్, అసిస్టెంట్ కమిషనర్ చంద్రయ్య గౌడ్ ఆదేశాల మేరకు మేడ్చల్ డీపీవో విజయ్ భాస్కర్ డంప్ లు, ఇతర స్థలాలపై దాడులు నిర్వహించాలని సూచించారు. బాలానగర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ డి.వేణు కుమార్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మాధవయ్య ఎస్‌ఐలు, ఇతర సిబ్బంది వరుస దాడులు నిర్వహించి, సుమారు 23 కేసులు నమోదు చేశారు. రూ.లక్ష విలువైన మెటీరియల్‌ను స్వాధీనం చేసుకున్నారు. రూ.35,02,234 విలువైన మద్యం తోపాటు, అలాగే 6 వ్యక్తులను అదు పులోకి తీసుకుని బైండ్-ఓవర్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసులకు సంబంధించి ఇప్పటికే అరెస్టయిన నిందితులను విచారించిన అనంతరం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వేణుకుమార్ మాట్లాడుతూ అక్టోబర్ 9వ తేదీ నుంచి 19 వరకు దాడులు నిర్వహించి, 137.72 లీటర్ల మద్యం, 61.8 లీటర్ల నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం, టోడీ, 17 గ్రాముల ఎండీఎంఏ, 1330 లీటర్ల టోడీ, 49 లీటర్ల టోడీని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గ్రాముల చరస్, హెూండా డియో ద్విచక్ర వాహనం, 2 మొబైల్ ఫోన్లు , వైన్ స్వాపింగ్ లిక్కర్ మొత్తం రూ. 30,68,975 స్వాధీనం చేసుకున్నారు. బైండ్ ఓవర్ నిబంధనలను ఉల్లంఘించిన నిందితుడి నుంచి రూ.2 లక్షలు వసూలు చేశారు. ప్రస్తుత ఎన్నికల కోడ్ దృష్ట్యా నిత్యం రూట్ వాచ్ నిర్వహిస్తామని చెప్పారు. అలాగే కేసుల్లో ఎవరైనా ప్రమేయం ఉంటే కఠినంగా శిక్షిస్తామని వేణుకుమార్ హెచ్చరించారు.

























జీవిల అనారోగ్యంతో మతి చెందిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాతమూర్తి మంజులమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే ముఠా గోపాల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. లక్ష్మీ గణపతి దేవాలయం చైర్మెన్ ముచ్చ కుర్తి ప్రభాకర్ , రామాలయం మాజీ చైర్మెన్ శంకర్ ముదిరాజ్, తెలంగాణ గహకల్ప షాపుల సంఘం అధ్యక్షులు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-ముషీరాబాద్



ఎన్నికల విధులపై అవగాహన ఏర్పర్చుకోవాలి

- ఎన్నికల కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అన్ని వసతులు కల్పించాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా శాసనసభ ఎన్నికలకు ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా అమలయ్యేలా సంబంధిత శాఖల అధికారులు అవసరమైన చర్యలు తీసుకుంటేనే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగుతాయని, ఈ విషయంలో నిర్లక్ష్యం చేయరాదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బందితో, క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల ఖరారు, నామినేషన్ల తయారీ - ఎన్‌కోర్ సాఫ్ట్‌వేర్‌పై అవగాహన, పోస్టల్ బ్యా లెట్ కేటాయింపు - సంసిద్ధత, ఈవీఎం స్ట్రాంగ్ రూమ్, సువిధ పోర్టల్, ర్యాండమైజేషన్ తర్వాత పీఓలు/ఏపీఓలకు శిక్షణ కోసం వేదికల గుర్తింపు, పోలింగ్ స్టేషన్ల సందర్శన, పోలింగ్ స్టేషన్లలో ఏవైనా మార్పులు, ఎన్నికల వ్యయ బందాలు తీసుకోవాల్సిన చర్యలు, పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పూర్తి వివరాలను త్వరగా సమర్పించాలని సూచించారు. దీంతో పాటు నామినేషన్ల తయారీ ఎన్కోర్ సాఫ్ట్‌వేర్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లాలోని 5 నియోజకవర్గాలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎమ్) స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ పాయింట్లకు అన్ని రకాల వివరాలను పూర్తి స్థాయిలో అందజేయాలని అధికారులకు ఆదేశిం చారు. జిల్లాలోని ఆయా శాసనసభ నియోజకవర్గాల్లో నామినేషన్లు వేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాల్సిందిగా నామినేషన్లు వేసే సమయంలో తీసుకోవాల్సిన చర్యలు గురించి తెలిపారు. ఎన్నికల కమిషన్ రూపొందించిన సువిధ యాప్ ద్వారా ఆయా రాజకీయ పార్టీలు, వారు నామినేషన్ వేసేందుకు 48 గంటల ముందు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా సంబంధిత రిటర్నింగ్ అధికారి ద్వారా అనుమతి తీసుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 12,500 పోలింగ్ సిబ్బందికి శిక్షణ అవసరమని, అందులో ఒక్కో నియోజకవర్గానికి 2,500 మందికి శిక్షణ ఇవ్వడానికి ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాలను రిటర్నింగ్ అధికారులందరూ తప్పకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి, అక్కడ అన్ని రకాల మౌలిక వసతులు ఉన్నాయా..? లేవా..? అని చూసి ఏమైనా వసతులు లేకుంటే వెంటనే సమకూర్చాలని సూచించారు. ఎన్నికల ఖర్చుల బృందం తప్పని సరిగా ప్రతి రిటర్నింగ్ ఆఫీసును పరిశీలించాలని, అక్కడ రిజిస్టర్లను తప్పకుండా మెయింటెన్ చేయాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్లలో ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే తన దృష్టికి తీసుకొచ్చి తనకు నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయో గించుకునే వారికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, జిల్లాలోని ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





అంబర్ పేట మునిసిపల్ గ్రౌండ్లో బతుకమ్మ సంబరాల అంబరాన్నంటాయి. శుక్రవారం రాత్రి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకలు సందడిగా జరిగాయి. వందలాది మహిళలు పాల్గొని ఆడి బతుకమ్మ సంబరాల చేసుకున్నారు. కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ముఖ్య అతిథి గా విచ్చేసారు. అందరి మనసుల పులా లాగా స్వచ్ఛంగా ఉండాలని ఆకాంక్షించారు. నవతెలంగాణ-అంబర్‌పేట

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.



ఆగాపుర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉమేరా సమ్రిన్, జ్యోత్స్న, స్వాతి ,నాగరాణి, సుజాత, ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ -సుల్తాన్ బజార్



కోఠి టీఎస్ఎంహెచ్ఆర్‌బీ ఆవరణలో ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్అండ్ హెల్త్ ఉమెన్ ఎంపవర్మెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కే.శశిశ్రీ, ప్రధాన కార్యదర్శి టి.విజయనిర్మల, డాక్టర్ అనిత రెడ్డి, డాక్టర్ షీలా, డాక్టర్ మంజులా రెడ్డి, కల్పన, డాక్టర్ లలిత, సుజాత , టి హెచ్‌ఏపీ సభ్యులు బి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ఎన్నికలను సమర్థవంతంగా నిర్వర్తించాలి

- జిల్లా ఎన్నికల అధికారి కమిషనర్ రోనాల్డ్ రోస్
- సెక్టోరియల్ అధికారుల శిక్షణ కార్యక్రమం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల కమిషన్ నిబంధనలు అనుసరించి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. శుక్రవారం బంజారాహిల్స్ లోని బంజారా భవన్ లో ఏర్పాటు చేసిన సెక్టోరియల్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ప్రతి పది నుండి 12 పోలింగ్ స్టేషన్లకు ఒక సెక్టోరియల్ అధికారిని నియమించినట్లు తెలిపారు. సెక్టోరియల్ అధికారులు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ స్టేషన్‌లో మూడు సార్లు సందర్శించి ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఏ.ఎం.ఎఫ్ (కనీస అవసరాల)లో భాగంగా దివ్యాంగుల సౌకర్యార్థం ర్యాంప్‌లు, త్రాగునీరు, ఫ్యాన్లు, లైట్లు, ఇంటర్నెట్, సాకెట్స్, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు ఉండేవిధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల్లో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి ఒక రోజు కేటాయించి వారికి పోస్టల్ బ్యాలెట్‌ను అందించి అదే రోజు పోస్టల్ బ్యాలెట్ ను స్వీకరిస్తామని తెలిపారు. ఈ ఎన్నికల్లో మహిళా పోలింగ్ సిబ్బందికి పోలింగ్ రోజు ఉదయం 5 గంటలకు తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్ లో రిపోర్ట్ చేసేవిధంగా కేంద్ర ఎన్నికల సంఘం వెసులుబాటు కల్పించిందని తెలిపారు. సెక్టోరియల్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ స్టేషన్లలోని పోలింగ్ సిబ్బంది సమాచారాన్ని కలిగి ఉండాలన్నారు. సెక్టోరియల్ అధికారులకు పోలింగ్‌కు వారం ముందు మెజిస్టీరియల్ పవర్స్ ఉంటాయని, తద్వారా ఎన్నికలకు భంగం కలిగించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధించి రూట్ మ్యాప్‌ను రూపొందించుకొని సిద్ధంగా ఉండాలని తెలిపారు. నవంబర్ 10 తర్వాత బీ.ఎల్.ఓలు ఓటరు స్లిప్‌లను పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ సారి కొత్తగా ఓటరు సంబంధిత సమాచారాన్ని స్టిక్కర్స్ రూపంలో ప్రతి ఇంటికి అతికిస్తారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఎటువంటి సమస్య తలెత్తినా సెక్టోరియల్ అధికారులే సమస్యను పరిష్కరించాలని తెలిపారు. ఈ.వీ.ఎంల పనితీరుపై ప్రిసైడింగ్ అధికారులు సెక్టోరియల్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. పోల్ రోజు ముందుగా మాక్ పోల్ నిర్వహించాలని, పోలింగ్ సమయం ముగిసిన అనంతరం క్యూలో నిలబడిన వారందరూ ఓటు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ రోజు మాక్ పోల్ రిపోర్ట్, ఓటరు టర్న్ అవుట్ రిపోర్ట్ ఇతర రిపోర్ట్‌లను ప్రిసైడింగ్ అధికారి సెక్టోరియల్ ఆఫీసర్‌కు అందించడం ద్వారా డీ.ఈ.ఓకు చేరుతుందని తెలిపారు. డిప్యూటీ డీ.ఈ.ఓ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... సెక్టోరియల్ అధికారులు జిల్లా మిషనరి, ఆర్.ఓ, పోలింగ్ బూత్ సిబ్బందికి వారధి లాగా పనిచేస్తారని తెలిపారు. సెక్టోరియల్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పోలింగ్ రోజు గంట నుండి గంటన్నర వ్యవధిలో పూర్తిగా సందర్శించే విధంగా ప్లాన్ చేసుకోవాలని తెలిపారు. మాక్ పోలింగ్ సమయంలో 50 ఓట్లను ప్రతి ఒక్క అభ్యర్థికి, నోటాకు వేసేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హైదరాబాద్ డీ.ఆర్.ఓ, యాకత్‌పుర ఆర్.ఓ వెంకటచారి మాట్లాడుతూ సెక్టోరియల్ అధికారులకు ప్రిపోల్, పోల్‌ఈవ్, పోల్ డే రోజులలో తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా వివరించారు. ఈ.వీ.ఎం, వి.వి ప్యాట్ రీప్లేస్ మెంట్, ఓటరు నమోదు శాతం, రిపోర్ట్ లపై పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో 1500 ఓటర్లకు మించిన వాటిని ఆగ్జలరి పోలింగ్ కేంద్రాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఖైరతాబాద్ జోనల్ కమిషనర్, ఆర్.ఓ వెంకటేష్ దోత్రె, అడిషనల్ కమిషనర్ ఎలక్షన్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

గాజాపై సైనిక ముట్టడికి వ్యతిరేకంగా నిరసన



- పాలస్తీనాకు సంఘీభావం తెలపండి
- సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి ఎం హన్మేశ్

నవతెలంగాణ-ముషీరాబాద్

గాజాపై ఇజ్రాయిల్ సైనిక ముట్టడికి, నరమేధానికి వ్యతిరేకంగా నిరసన పాలస్తీనాకు సంఘీభావం తెలపండి అని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి ఎం హన్మేశ్ అన్నారు. సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో రాంనగర్ చౌరస్తాలో పాలస్తీనాకు సంఘీభావంగా, ఇజ్రాయిల్ దురాక్రమణ యుద్ధానికి వ్యతిరేకంగా రాంనగర్ చౌరస్తాలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా వత్తాసుతో ఇజ్రాయిల్ నరమేధం సష్టిస్తుందని అన్నారు. కనీసం యుద్ధ నియమాలను పాటించడం లేదన్నారు. ఇప్పటి వరకు 5 వేల మందిని చంపారని తెలిపారు. ఆస్పత్రి మీద బాంబు దాడి చేసి 500 మంది పైగా మట్టు పెట్టారన్నారు. పాలస్తీనా భూభాగాన్ని మొత్తం దురాక్రమించి. 1948 లో వుండటానికి ఐక్య రాజ్య సమితి ఆధ్వర్యంలో ఏకపక్షంగా అవకాశం ఇస్తే ఈ రోజు పాలస్తీనాకే ఉండటానికి స్థలం లేదన్నారు. వేలాది గాజా యువకులు ఇజ్రాయిల్ జైళ్లలో మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాడికి గురవుతున్న పాలస్తీనాకు మన ప్రధానమంత్రి మోడీ సంఘీభావం ప్రకటించాల్సింది పోయి ఇజ్రాయిల్ యుద్ధాన్ని బలపరచడం దుర్మార్గమైన చర్య అన్నారు. గాజా ప్రజలకు మందులు , నీళ్ళు , ఆహార పదార్థాల తో పాటు అత్యవసర సరుకులు లేకుండా నిర్బంధిస్తున్నదన్నారు. గాజా ప్రజలకు సంఘీభావం తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ అధ్యక్షులు ఎస్ఐ పద్మ ప్రసంగించారు. పీఓడబ్ల్యూ స్వరూప , ప్రదీప్ పీవై ల్ , ఎస్.నాగేశ్వరరావు, రామకృష్ణ , పీడీఎస్‌యూ అనిల్ , రవి కుమార్, కిరణ్ ఆటో, వరలక్ష్మి, పుష్ప, పీడీఎస్‌యూ ప్రభాకర్ , అఫ్జల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

జనాభా దామాషా ప్రకారం మాలలకు సీట్లు కేటాయించాలి



- రాష్ట్ర మాల సంఘాల జేఏసీ డిమాండ్

నవతెలంగాణ - ముషీరాబాద్

రాజకీయ పార్టీలు మాలలకు జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని లేని పక్షంలో వచ్చే ఎన్నికల్లో ఓడిస్తాం అనిరాష్ట్ర మాల సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు మాల సంఘాల జేఏసీ చైర్మెన్ చెరుకు రామచందర్ హాజరై మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో మాలల జనాభా దామాషా ప్రకారం మాలలకు అన్ని రాజకీయ పార్టీలు 12 సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. మాలలు . విద్యా ఉద్యోగ ,ఉపాధి, ఆర్థిక ,రాజకీయ, సామాజిక రంగాలలో ,వెనుకబడి ఉన్నారన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలలో ఎస్సీ కార్పొరేషన్ లోన్ మూడెకరాల భూమిలో గురుకుల పాఠశాలలో, దళిత బంధులో తీవ్రంగా అన్యాయం జరుగుతున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాలల రాజకీయంగా ప్రాతినిధ్యం కొన్ని జిల్లాల్లో లేకుండా పోయిందన్నారు. నామినేటెడ్ పదవుల్లో మాలలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. మాలలకు జనరల్ సీట్లలో కూడా అవకాశాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. మాలలను విస్మరిస్తే రాజకీయ పార్టీలకు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ ధర్నాలో చీఫ్ అడ్వైజర్ రావుల చంద్రయ్య, రాజు, బాలకృష్ణ, తాళ్లపల్లి రవి, వినోద్ కుమార్, గజేందర్ ,నరసింహ, కనకరాజు తదితర నాయకులు పాల్గొన్నారు

చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి

నవతెలంగాణ -సుల్తాన్ బజార్



చిన్నపిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని కింగ్ కోఠి క్లస్టర్ ఆర్ బి ఎస్ కే డాక్టర్ వసంత అన్నారు. శుక్రవారం అంగన్వాడి కేంద్రంలో చిన్నపిల్లలకు దంత, దష్టి, గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధులపై జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు సూచించారు. పుట్టుకతోనే వచ్చే వ్యాధులను వెంటనే గుర్తించి ఆయా ఆస్పత్రులకు తీసుకెళ్లి శస్త్ర చికిత్సలు అందిస్తున్నామన్నారు. పిల్లల బరువు, ఆరోగ్య సమస్యలు ఉన్న చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందిస్తున్నామన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు

బ్రాహ్మణులకు అన్ని రాజకీయ పార్టీలు 5 స్థానాలు కేటాయించాలి

- బ్రాహ్మణ రాజకీయ వేదిక డిమాండ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 8 శాతం బ్రాహ్మణ జనాభా దామాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు అసెంబ్లీ ఎన్నికల్లో 5 స్థానాలకు సీట్లు కేటాయించాలని తెలంగాణ బ్రాహ్మణ రాజకీయ వేదిక డిమాండ్ చేసింది.శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వేదిక రాష్ట్ర అధ్యక్షులు జమలపురం శ్రీనివాసరావు, కన్వీనర్ కె.లత మాట్లాడుతూ ఒక్కొక్క రాజకీయ పార్టీ 5 అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని, అలాగే అధికారంలోకి వచ్చిన తరువాత తమకు నామినేటేడ్ పదవుల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని వారు కోరారు. లోక కళ్యాణం కోసం కషి చేస్తున్న బ్రాహ్మణ సమాజం స్వాతంత్ర్యం అనంతరం వచ్చిన సంస్కరణలలో ఉనికి కోల్పోయిందని, అంత మాత్రాన బ్రాహ్మణ సమాజాన్ని నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో గెలుపోటములను శాసించే స్థాయిలో బ్రాహ్మణులు ఉన్నారని, హైదరాబాద్ నగరంలో 15 లక్షల మంది జనాభా ఉన్నారని, ఎన్నో త్యాగాలు చేశారని వారు గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం టిక్కెట్ ను పార్టీ సీనియర్ నాయకులు జమలపురం శ్రీనివాసరావుకు కేటాయించాలని కోరారు.ఆ నియోజక వర్గం నుంచి తాము తప్పకుండా గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.తాము గెలిస్తే మహేశ్వరం నియోజక వర్గ అభివృద్ధికి, దేవాలయ భూములను పరిరక్షించుకోవడం, గిరిజన ప్రాంతాల ప్రజలకు రోడ్లు, ఆరోగ్యం, మంచినీరు వంటి తదితర మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని భూములను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తామని వారు స్పష్టం చేశారు. బ్రాహ్మణ ఉప కులాలను గుర్తించి వారికి నామినేటెడ్ పదవులు కేటాయించాలని కోరారు.ఈ సమావేశంలో వేదిక కో-కన్వీనర్లు చంద్రమౌళి, గూడ రాజేశ్వర్ రావు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సీకే మూర్తిని కలిసిన సునీత ముదిరాజ్



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

కాంగ్రెస్ గోషామహల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు సి కే మూర్తిని శుక్రవారం ఇసామియా బజార్ లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ గోషామహల్ నియోజకవర్గం అభ్యర్థి సునీత ముదిరాజ్ కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోషామహల్ నియోజకవర్గంలో పార్టీ గెలుపు కోసం కషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్లకు మహిళా అధ్యక్షులను నియమించారు. గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు ఉషశ్రీ, ఏ బ్లాక్ అధ్యక్షరాలు రోజీ, జంబాగ్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు బి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికారం బీఎస్పీతోనే సాధ్యం



- బీఎస్పీ సికింద్రాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ పోచగారి నరేందర్

నవతెలంగాణ ముషీరాబాద్

బహుజన రాజ్యాధికారం బీఎస్పీ తోనే సాధ్యమని బీఎస్పీ సికింద్రాబాద్ జిల్లా ఇన్ చార్జ్ పోచగారి నరేందర్ అన్నారు. బీఎస్పీ ఆధ్వర్యంలో ఇంటింటి పాదయాత్రలో భాగంగా రాంనగర్ డివిజన్ బాగ్ లింగంపల్లి సుందరయ్య పార్క్, లంబాడి బస్తి, శ్రీరామ్ నగర్ బస్తీలలోలి ఇంటింటికి తిరుగుతూ బీఎస్పీ గురించి, మన్యవర్ కాన్షిరాం గురించి, బేహెన్ కుమారి మాయావతి గురించి, డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గురించి వివరిస్తూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ బలపరిచిన అభ్యర్థికి ఏనుగు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. పోచగారి నరేంద్ర మాట్లాడుతూ. బహుజన రాజ్యాధికారం సాధించాలంటే కేవలం బీఎస్పీ తోనే సాధ్యమని బహుజనులు అందుకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అబ్రహార్ హుస్సేన్ ఆజాద్, రాష్ట్ర ముస్లిం మైనారిటీ కన్వీనర్, పిట్ల బాలరాజు, జిల్లా ఇంచార్జ్, విశ్వ చారి ఉపాధ్యక్షులు,బండారి శ్రీనివాస్ కార్యదర్శి, పి వై పరమేశ్వర్ నియోజకవర్గం అధ్య క్షులు, రహీం ఖాన్ ఉపాధ్యక్షులు, విశ్వనాథ్ మహారాజ్ రాంనగర్ డివిజన్ అధ్యక్షులు, హరి ప్రసాద్ భోలక్ పూర్ డివిజన్ అధ్యక్షులు, దుర్గాప్రసాద్ డివిజన్ ఇన్‌చార్జ్, రాజు, రవితేజ, సోను, చింటూ మహారాజ్, రవీంద్ర, దుర్గా మహారాజ్, వినయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

సమాజం కోసం రాసే వారే అసలైన కవులు

నవతెలంగాణ-కల్చరల్



పదవుల కోసమే లేదా డబ్బు కోసమో కవిత్వం రాసే వారి కన్నా సమాజ శ్రేయస్సు హితం కోరి రాసే వారే అసలైన కవులుగా గుర్తించాలని ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వీ.రమణ అన్నారు.శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదికపై జీ.వీ.అర్.కల్చరల్ ఫౌండేషన్ నిర్వహణలో పొత్తూరి సుబ్బారావు రచించిన రాళ్ళు చిగురిస్తాయి కవితా సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా డాక్టర్ రమణ పాల్గొని సంపుటిని ఆవిష్కరించి మాట్లాడారు. రాతి హృదయాల మనుషులు అధికంగా ఉన్న ప్రస్తుత సమాజం లో రాళ్ళు కరిగి చిగురించేలా సున్నిత భావాలు వారిలో కలగాలని కవి ఆశిస్తున్నారని ఆయన అన్నారు. గొప్ప భావుకతతో అన్ని కవితలు ఉన్నాయని పేర్కొన్నారు. అధ్యక్షత వహించిన నేటి నిజం దినపత్రిక సంపాదకుడు బైస దేవదాసు అధ్యక్షత వహించి మాట్లాడుతూ పొత్తూరి సుబ్బారావు కవితలు మానవీయతకు అద్దం పడతాయని వివరించారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వై.రామ కృష్ణారావు మాట్లాడుతూ కవి నిత్య చైతన్య శీలిగా ఉండాలని అట్టి చైతన్య వంతుడు సుబ్బారావు అని అభినందించారు. పొత్తూరి సుబ్బారావు తన కవితా సంపుటిని లాంఛనం గా గందూరి శివరామ మూర్తికి అంకిత మిచ్చారు. గుదిబండి వెంకట రెడ్డి స్వాగతం పలికిన సభకు తొలుత పెద్దూరి వెంకట దాసు నిర్వహణ లో కవి సమ్మేళనం జరిగింది

సమాజంలో పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి



- పోలీసు శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ పి.మధుకర్

నవతెలంగాణ-అంబర్‌పేట

సమాజంలో పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని అంబర్‌పేట పోలీసు శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ పి.మధుకర్ స్వామి తెలిపారు. పోలీసు అమవర వీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం అంబర్‌పేట పోలీసు శిక్షణ కేంద్రంలో మెగా రక్తదాన శిబిరం చేపట్టారు. ఈ రక్తదాన శిబిరాన్ని ప్రిన్సిపల్ ప్రారంభించి రక్తదానం చేసిన పోలీసు సిబ్బందిని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విధి నిర్వాహణలో పోలీసులు చూపిస్తున్న త్యాగం ఎంతో గొప్పదన్నారు. సమాజంలో పోలీసు పాత్ర కీలకమన్నారు. రక్తదానంతో ఇతరుల ప్రాణాలు కాపాడవచ్చని, పోలీసులకు విధులతో పాటు సామాజిక సేవా గుణం కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ రక్తదాన శిబిరాన్ని లయన్స్ క్లబ్ (గ్రీన్‌ల్యాండ్స్), రాంకీ ఫౌండేషన్ సంస్థల సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీటీసీ వైస్ ప్రిన్సిపల్స్ ఎం.పిచ్చయ్య, జి.జగన్, డీఎస్పీలు పి.లక్ష్మీకాంత్, టి.లక్ష్మీ కేవి. విజయ్కుమార్, ఎ.శ్రీధర్ రెడ్డి, ఏఓ రామరావు, రాంకీ ఫౌండేషన్ ప్రతినిధులు రాంరెడ్డి, సుజాత, సుమలత, లయన్స్ క్లబ్ చైర్‌పర్సన్ లక్ష్మీ కూమరి, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై సకల జనుల సంబురం



- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానంద్

నవతెలంగాణ-దుండిగల్

ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేసిన ఎన్నికల ప్రజా మ్యానిఫెస్టోను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గంలో గడప గడపకు తెలియజేయాలని ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, ఎమ్మెల్యే కే పి వివేకానంద్ తెలిపారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి లోని గండి మైసమ్మ సమీపం లోని జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వారు హాజరై ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోను సమావేశంలో బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు వివరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ విడుదల చేసిన మ్యానిపెస్టో ప్రతిపక్షాలకు నిద్ర లేకుండా చేసిందని అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమం, స్వావలంబనే లక్ష్యంగా మ్యానిఫెస్టో ఉండటం హర్షణీయం అన్నారు. రాష్ట్రంలో 93లక్షల కుటుంబాలు లబ్ది పొందేలా రూ. 5 లక్షల బీమా కల్పించడం గొప్ప నిర్ణయం అని , అలాగే ఆసరా పింఛన్ లను దశల వారీగా రూ. 5000 వరకు పెంచడం హర్షనీయమని,రైతు బంధును 16 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం రైతాంగానికి శుభ వార్త అని తెలిపారు. నియోజక వర్గంలో 6500 ఇండ్లు నిర్మాణం చేసి ప్రజలకు అందజేస్తామని అలాగే ఆరోగ్యశ్రీని రూ. 15 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం గొప్ప నిర్ణయంగా అభివర్ణించారు.

గృహ లక్ష్మి ద్వారా అర్హులైన ప్రతీ ఒక్కరికి 3లక్షల రూపాయలు ఇస్తామని ప్రస్తావించడం సంతోషం అని, ప్రజలందరికీ ఎప్పటి నుంచో వారి వద్దనున్న అసైండ్ భూములను అమ్మకానికి రైతుకు హక్కులు కల్పించేందకు ముందుకు రావడం సంతోషకరమని కరమన్నారు. ఈ పదేండ్లలో జరిగిన అభివృద్ధిని ప్రజలు బేరీజు వేసుకోవాలని, ఈ రెండు దఫాల్లో వేల కోట్ల రూపాయలు నియోజక అభివృద్ధి కోసం ఖర్చు చేశామని తెలిపారు. విజన్ ఉన్న నాయకుడు సీఎంగా ఉండటం వల్లే నియోజకవర్గాన్ని ఇంతలా అభివృద్ధి పరిచేందుకు అవకాశం దొరికిందని , ప్రజలు ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అద్భుతంగా రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తానని, నియోజకవర్గానికి సంబంధించిన ప్రగతి నివేదన మ్యానిఫెస్టోను త్వరలో విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో తాము చేసిన అభివృద్ధి, చేయబోయే అభివృద్ధి పనులు, వివిధ సంక్షేమ పథకాలను ప్రణాళిక రూపంలో విడుదలచేసిన మ్యానిఫెస్టోను నాయకులు, కార్యకర్తలు గడపగడపకు ప్రచారం నిర్వహించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధిని వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

తెలుగు సాహిత్య విమర్శనా ప్రక్రియలో ప్రతిభాశాలి జీ.వీ.ఎస్



నవతెలంగాణ-కల్చరల్

తెలుగు సాహిత్య విమర్శనా ప్రక్రియలో ప్రతిభాశాలి జీ వీ.ఎస్.అని ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వీ.రమణ అన్నారు.తెలుగు విశ్వవిద్యాలయం లోని ఎన్.టీ.అర్.కళా మందిరం లో ధ్రువ ఫౌండేషన్ నిర్వహణలో విఖ్యాత సహితీమూర్తి డాక్టర్ జీ.వీ.సుబ్రహ్మణ్యం సాహితీ పురస్కారం ప్రముఖ కవి పండితులు ఆచార్య బేతవోలు రామబ్రహ్మం కు, సుశీల సుబ్రహ్మణ్యం సారస్వత పురస్కారం ప్రముఖ అభ్యుదయ రచయిత్రి ఆచార్య కాత్యాయని విద్మహే కు ప్రదానం సభ జరిగింది.ముఖ్య అతిథిగా పాల్గొన్న రమణ పురస్కారాలు బహూకరించి మాట్లాడారు.బేతవోలు రామబ్రహ్మం విమర్శకునిగా అవధాని గా పద్య రచనలో విశిష్ట కలవారు గా ప్రసిద్ధులు అన్నారు.కాత్యాయని గొప్ప విశ్లేషకురాలు అభ్యుదయ భావాల వ్యాస రచయిత్రి అని ప్రశంసించారు. శాస్త్రవేత్త వెంకట్ చెంగవల్లి అధ్యక్షత వహించిన సభలో తెలంగాణ సారస్వత పరిషత్ కార్యదర్శి డాక్టర్ చెన్నయ్య,డాక్టర్ గంగిసెట్టి నారాయణ పాల్గొన్నారు లక్ష్మి స్వాగతం పలికారు కార్యక్రమానికి తొలుత వారణాసి శ్రీ సౌమ్య ఆలపించిన భక్తి గీతాలు శ్రోతల హృదయాలను రంజింప జేసాయి

ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి మంగళా శాసనములతో శరన్నవరాత్రి ఉత్సవాలు 15 నుంచి 23 ముచ్చింతల్, తెలంగాణ సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శ్రీ లంభోదర కల్చరల్ అకాడమీ నాట్య విజ్ఞాన్ డా.కళా అశోక్ నక్క, సిరిసిల్ల , నాట్య విజ్ఞాన్ డా.మౌనిక గోనె , సిద్దిపేట వారి శిష్యబందం ఆశ్రిత, శివ్వ శ్రేయ,సహస్ర నందన్, శ్రీ సాన్వీ ల చే నత్య ప్రదర్శన ఇవ్వడం జరిగిందన్నారు. అహోబిలం జీయర్ స్వామి ఘంటసాల పవన్‌కుమార్ , సురభి రాయులు చేతులమీదుగా శ్రీ లంభోదర కల్చరల్ అకాడమీ చిన్నారులు ఆశ్రిత, శివ్వ శ్రేయ ,సహస్ర నందన్, శ్రీ సాన్వీ నాట్య చార్యులు నాట్య విజ్ఞాన్ డాక్టర్ కళా అశోక్ నక్క సిరిసిల్ల ,నాట్య విజ్ఞాన్ డాక్టర్ మౌనిక ప్రశంసా పత్రాలు అందుకున్నారు

వాడ వాడలా అమ్మవారి పూజలు

సుల్తాన్ బజార్ : గోషామహల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో దుర్గామాత మండపాలలో భక్తులు అమ్మవారికి పూజలు నిర్వహించారు. జాంబాగ్ దుర్గామాత మండపంలో మహా ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 2 వేల మందికి పైగా అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి వెండి నాణెలను మండప నిర్వాహకులు పంపిణీ చేశారు. ఈ వెండి నాణెం భక్తులకు లక్కి కాయిన్ గా ఉంటుందని నిర్వాహకులు విజయకర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ యాదవ్, వికాస్ ఠాకూర్, రాహుల్, స్వాగత్, అమరేందర్ సింగ్, శంకరాభాయ్, మహేందర్, జితేందర్ తివారి పాల్గొన్నారు.





వివేక్ నగర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారి మండపాన్ని సందర్శించిన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ , మాజీ కార్పొరేటర్ ముఠా పద్మ నరేష్, లక్ష్మీ గణపతి దేవాలయం చైర్మెన్ ప్రభాకర్ , శంకర్ ముదిరాజ్, మాజీ చైర్మెన్ మాచర్ల పద్మజ, బీఆర్ఎస్ మహిళ విభాగం గాంధీనగర్ డివిజన్ అధ్యక్షురాలు వనజ, ప్రధాన కార్యదర్శి తుడుం లక్ష్మి రాజేందర్, సభ్యులు మనోజ్ కుమార్, రమాకాంత్, సోను, సాయికిరణ్,

31
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శుక్రవారం | అక్టోబర్ 21, 2023 | www.navatelangana.com

సీతాఫలమండీలో పద్మారావుగౌడ్ ప్రచారం

హారతులతో స్థానికుల స్వాగతం, భారీగా తరలిన శ్రేణులు

నవతెలంగాణ-ఓయూ



నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సంక్షేమానికి కృషి చేసే నాయకులనే ప్రజలు ఆదరిస్తారని, తమకు సికింద్రాబాద్‌లో భారీ ఆధిక్యతతో విజయం చేకురనుందని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావుగౌడ్ అన్నారు. తన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సీతాఫలమండీ డివిజన్‌లో పాదయాత్రను ప్రారంభించారు. కార్పొరేటర్ సామల హేమ, నేతల అధ్వర్యంలో సితాఫలమండీ డివిజన్ పరిధిలో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. వివిధ కాలనీలు, బస్తీల్లో స్థానికులు పద్మారావుకు హారతులతో స్వాగతం పలికారు. జోషి కాంపౌండ్ నుంచి ప్రారంభమైన పాద యాత్ర పిసోల్కేర్ కాలనీ, దత్తాత్రేయ టెంపుల్, వీరయ్య గల్లి, సందీప గల్లి, మేడి బావి, డేడ్ లాక్ బిల్డింగ్, రామాలయం, బీదల బస్తి, టీ ఆర్ టీ క్వార్టర్స్ తదితర ప్రాంతాల మీదుగా సాగింది. బతుకమ్మలతో పాటు వివిధ సంస్కృతిక రూపాలతో పద్మారావుగౌడ్ నిర్వహించిన పాద యాత్రకు స్వాగతం లభించింది. కార్పొరేటర్ సామల హేమతో పాటు సికింద్రాబాద్ కు చెందిన కార్పొరేటర్స్ రాసురి సునీత రమేష్, కంది శైలజ, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, బీఆర్ఎస్‌యువ నాయకులు, సీతాఫలమండీ డివి జన్‌కు చెందిన చెందిన నేతలందరూ పాల్గొన్నారు. పలుబస్తీల స్థానిక నేతలు పద్మారావుగౌడ్‌ను సత్కరించి, రానున్న ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతును తెలిపారు. పద్మారావు గౌడ్ మాట్లాడుతూ సీతఫలమండీలో ఎన్నో సమస్యలను తామే పరిష్కరించామని, గతంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ నిర్మించామని, ఇటీవల ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీల ఏర్పాటుకు అనుమతిని సాధించడంతో పాటు కొత్త భవనాల నిర్మా ణాన్ని రూ.30 కోట్ల ఖర్చుతో చేపట్టామని తెలిపారు.అదే విధంగా కుట్టి వెల్లోడి ప్రభుత్వ ఆసుపత్రికి కొత్త భవనాలను రూ.12 కోట్లతో నిర్మిస్తు న్నామని, మల్టీ పర్పస్ ఫంక్షన్‌హాల్, సెట్విన్ కేంద్రం కార్యకలాపాలే కాకుండా సితాఫలమండీలోని తమ కార్యాలయం నిత్యం ప్రజలకు ఉపకరిస్తోందని తెలిపారు. తొమ్మిదేండ్లలో కాలంలో చేపట్టిన పనులను వివరించి, అవి కొనసాగేందుకు తమకే ఓటు వేయాలని పద్మారావు గౌడ్ కోరారు.

హామీలు అమలు చేయకుండా ఓట్లు ఎలా అడుగుతారు



నవతెలంగాణ-ఓయూ

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఓట్లు అడగటానికి ఎలా వస్తారు అని, వైఎస్ఆర్టీపీ సికింద్రా బాద్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ కేఎస్. శిల్ప చారి అన్నారు. శుక్రవారం సీతాఫల్మండిలోని ఎన్‌పీఆర్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ 2014-2018 ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలో నిరుపేదలకు 10 వేల డబల్ బెడ్‌రూం ఇండ్లను కట్టిస్తా మని హామీ ఇచ్చారని, కానీ ఇప్పిటి వరకు 500 కూడా నిర్మాణం జరగలేదన్నారు. ఇప్పుడు ఏ మొ ఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తారన్నారు. .మెట్టుగూడా డివిజన్‌లో స్మశానవాటిక కబ్జా గుర వుతున్న ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదు ఎందు కంటే తన పార్టీ వారు కబ్జా చేస్తున్నారని, అడ్డ గుట్ట ఏర్పడి 40 ఏండ్లు అవుతున్న ఇప్పటికి డ్రయి నేజి వ్యవస్థలో ఆధునీకరణ జరగలేదు, ఇప్పటికి రోడ్లు పొంగిపొర్లుతున్నాయి ఆవేదన వ్యక్తం చేశారు. చిలకలగూడ, సీతాఫలమండి, వారాసి గూడా ప్రధాన నాల కబ్జాకు గురి అవుతున్న పట్టింపు లేదని, తూతుమంత్రంగా పూడికతీత పనులు చేశారన్నారు. ప్రధాన రహదారుల రోడ్ల విత్తరణ జరగలేదని, సీతాఫలమండి రైతు బజార్ అన్నాడు ఇప్పటి వరకు ఏర్పాటు జరగలేదని, సీతాఫలమండిలో ప్రభుత్వ ఇంటర్ డిగ్రీ కాలేజిలు ఏర్పాటు అయిన కనీస వసతులు లేక విద్యార్థులు చదువుకోడానికి ఆసక్తి చూపించడం లేదన్నారు. దళితబంధులో అవినీతి తన కార్యకర్తలకు మా త్రమే ఇచ్చి అర్హులైన వారికి మెండి చేయి చూపిన ఘనత పద్మారావు దే అన్నారు. అడ్డగుట్టలో 40 పడకల ఆసుపత్రి అన్నారూ, ఎన్నికలు సమీపిస్తు న్న సమయంలో హంగామా ఆర్భాటం ఎమ్మెల్యే మళ్ళీ తప్పుడు వాగ్దానాలు తెరలేపారు, పాద యాత్ర మొదటిరోజే అడ్డంకులు, ప్రజల నుండి నిరసన ఇదే ఉదాహరణ అన్నారు.ఈ ప్రభుత్వంలో పేపర్ లీకేజిలు విద్యార్థి జీవి తాలతో ఆడుకు ంటున్నాడు. ముఖ్యమంత్రి బౌద్ధ నగర్ డివిజన్ దత్తత అన్నాడు అభివృద్ధి లేదన్నారు. లిక్కర్ స్కా ముతో రాష్ట్రం పరువు పోయింద న్నారు. పాల్గొన్న వారు గీత నాయుడు,జై కుమార్, విజయ్, శ్రీనాథ, నాగరాజు, సైదులు, పాల్గొన్నారు.

ఎల్అండ్‌టీ మెట్రో ఆధ్వర్యంలో మెట్రో ఫెస్ట్

నవతెలంగాణ-సిటీబ్యూరో



దసరా పండుగ నేపథ్యంలో హైదరాబాద్ మెట్రో రైలు తమ ప్రయాణికుల కోసం ఉత్సహపూరితమైన రీతిలో 3 రోజుల పాటు మెట్రో ఫెస్ట్ నిర్వహిస్తున్నట్టు ఎల్అండ్‌టీ మెట్రో రైల్ ప్రకటించింది. శుక్రవారం అమీర్‌పేట్ మెట్రో స్టేషన్‌లో ఎల్అండ్‌టీ మెట్రో సీఎండీ కేవీబీ రెడ్డి, సీవోవో సుధీర్ చిప్లుంకర్, సీఎస్‌వో మురళీ వరదరాజన్, ఇతర అధికారులతో కలిసి ఆయన మెట్రో ఫెస్ట్‌ను ప్రారంభించారు. కేవీబీ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 23వరకు వినూత్నమైన సాంస్కృతిక ప్రదర్శనలు, ఉచిత మెహందీ కళ, శక్తివంతమైన ఫ్లీయా మార్కెట్‌తో పాటు ఆకర్షణీయమైన ఫోటో బూత్ కార్నర్‌తో ఆహ్లాదకరమైన అనుభూతులతో నిండిన ఈ అద్భుతమైన ఫెస్ట్‌లో పాల్గొనాలని హైదరాబాద్ మెట్రో ప్రయాణికులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజు అమీర్‌పేట్ మెట్రో స్టేషన్‌లో మధ్యాహ్నం 3గంటల నుంచి 8గంటల వరకు నిర్వహిస్తున్నామని, ఈ ఫెస్ట్‌లో పాల్గొనేవారికి మరపురాని అనుభూతిని కలిగిస్తుందని హామీమిచ్చారు. పయాణికులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ప్రతియేటా ప్రతి పండుగ సీజన్‌లో ఎల్అండ్‌మెట్రో రైల్ కస్టమర్ ఎంగేజ్‌మెంట్ ఈవెంట్‌లను నిర్వహిస్తుందని, ఈసారి మరింత పెద్దగా, గొప్పగా అన్ని వయసుల వారికి అనువైన రీతిలో ఉండేలా చేస్తున్నామని తెలిపారు. ఈ పండుగ సీజన్‌ను అమీర్ పేట్ మెట్రో స్టేషన్‌లో జరుపుకోవాలని, తమ విలువైన కస్టమర్లందరికి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

కొమరం భీమ్ జయంతి పోస్టర్స్ విడుదల



నవతెలంగాణ-ఓయూ

ఆదివాసీ యోధుడు కొమరం భీమ్ 122వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతా రామరాజు జిల్లా పోలవరం మం డలంలో విగ్రహాన్ని ఆవిష్కరించను న్నారు.ఈ కార్యక్రమానికి సంబం ధించిన కరపత్రాన్ని శుక్రవారం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ వేదికగా ఆవిష్క రించారు. విగ్రహావిష్కరణ కమిటీ మెంబర్ సొందే ఆన్సర్ దొర మాట్లాడుతూ ఈతరం యువత కొమరం భీం లాంటి విప్లవకారుడి ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో జరిగే అన్యాయాన్ని ప్రశ్నించడానికి ప్రతి ఒక్కరు ముందు అడుగు వేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్య క్రమంలో ఓయూ విద్యార్థి నాయకులు టీఎస్‌పీ జూక్ స్టేట్ ప్రెసిడెంట్ వలిగొండ నరసింహ ఎన్ఎస్‌యూఐ సెక్రటరీ తేజావత్ వెంకట్ నాయక్, డీటీసీపే ఓయూ ప్రెసిడెంట్ ప్రశాంత్, విద్యార్థి నాయకులు ఉప్పల ఉదయ్ కుమార్, రాము మహిపాల్, రోహిత్, శేఖర్‌లు విగ్రహ ఆవిష్కరణ కమిటీ మెంబెర్స్‌కు అభినందనలు తెలియజేశారు.

సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ : శ్రీనివాస్

నవతెలంగాణ-ఓయూ



బతుకమ్మ సంబరాలు తెలం గాణ సాంస్కృతి సంప్రదాయల కు ప్రతీకలు అని చీఫ్ వార్డెన్ డా.కొర్రె ముల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఓయూ చీఫ్ వార్డెన్ కార్యా లయం లో హాస్టల్స్ అండ్ మెస్ వర్కర్స్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్ర మంలో డా.శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో ఆడిషినల్ చీఫ్ వార్డెన్ డా.కె.లక్ష్మరెడ్డి, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

కామర్స్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-ఓయూ



ఉస్మానియా విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.డి.శ్రీరాములు ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాల ఆవరణలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా డబ్ల్యుఈ హబ్ సీఈఓ రావుల దీప్తి, ఓయూ ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ శివాంగి కుమార్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యాతో పాటుగా సాంస్కృతిక సంప్రదాయలను పాటించాలని, తెలంగాణ మహిళలు పండుగ బతుకమ్మ సంబరాలు ఎంతో ఘనంగా జరుపుకుంటారన్నారు. కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళశాల ఉపాధి కల్పనకు, ఉన్నత విద్యకు పెటింది పెరు అని, విద్యార్థులు ఎక్కడ ఉన్నా మూలాలు మార్చిపోవద్దన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొ.డి.శ్రిరాములు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.నరేష్ రెడ్డి, డీన్ ప్రొ.వెంకటయ్య, డా.విద్యాసాగర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అధిక ఫీజులను తగ్గించాలి

యూజీ, పీజీ బ్యాక్ లాగ్ పరీక్షలను మరొకసారి నిర్వహించాలి



ఓయూ ఎఐఎస్ఎఫ్

నవతెలంగాణ-ఓయూ

అధికంగా ఉన్న ఫీజులను తగ్గించి వన్‌టైమ్‌ఛాన్స్ బ్యాక్‌లాగ్ పరీక్షలను మరొ కసారి నిర్వహించాలని ఓయూ కౌన్సిల్ ఆధ్వర్యంలో యూని వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ వినతి పత్రం అంద జేశారు. ఎఐఎస్ఎఫ్ నాయకులు మాట్లా డుతూ గత సంవత్సరం ఓయూ పరిధిలోని బ్యాక్‌లాగ్ పరీక్షలకు నోటిఫికేషన్ ఇచ్చినట్లు తెలిపారు. ఇచ్చిన నోటిఫికేషన్‌లో ఫీజులు అధికంగా 2010 -2014 బ్యాచ్‌లకు ఒక సబ్జె క్టుకు పదివేలు, 2015-16 బ్యాచ్‌లకు ఒక సబ్జెక్టుకి రూ.1000లు ఉండడం మూలంగా చాలామంది పేద విద్యార్థులు ఫీజులు కట్టే స్తోమత లేక పరీక్షలు రాయలేకపోయారన్నారు. అధికంగా ఉన్న ఫీజులను తగ్గించి మరొకసారి వన్‌టైమ్‌ఛాన్స్ బ్యాక్‌లాగ్ పరీక్షలను నిర్వహించి పేద విద్యార్థులకు అవకాశం కల్పించాలన్నారు. సానుకూలంగా స్పందించిన రిజిస్ట్రార్ స్టాండింగ్ కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకొని విద్యార్థులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలి పారు.కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు లెనిన్, నెల్లిసత్య, సహాయ కార్యదర్శులు ఆరేకంటి భగత్, గంటి రాజు, శ్రావణ్‌లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

32

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

శనివారం | అక్టోబర్ 21 . 2023 | www.navatelangana.com

భారీగా బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



● జూబ్లీహిల్స్ పరిధిలో భారీగా బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-జూబ్లీహిల్

సంక్షేమ పథకాలకు పలువురు అకిర్షతులైన ఎర్రగడ్డ డివిజన్‌లో సుమారు 50 మంది ఎంఐఎం కార్యకర్తలు, జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మాగంటి గోపీనాథ్ బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాగంటి గోపీనాథ్ మాట్లాడుతు, సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోకి ముగ్ధులై అధిక సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ నజీర్, ఉమర్, ముదస్సిర్, మసూద్, తదితరులు పాల్గొన్నారు.

రహమత్ నగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ పాదయాత్ర

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, భారత రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్, రహమత్ నగర్ డివిజన్‌లోని మహాత్మ నగర్, హెచ్‌ఎఫ్ నగర్ ఫేస్ -1 హెచ్‌ఎఫ్ నగర్ -2 , సంజయ్ నగర్, సలీం బాబా దర్గా ,గంగానగర్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం పనితీరు, డివిజన్‌లో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తు పాదయాత్ర అండ్ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. నిరంతరం ప్రజల్లో తిరుగుతూ వారి సమస్యలు అన్నీ తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా శుక్రవారం రహమత్‌నగర్ డివిజన్ లో నిర్వహించిన పాదయాత్రలో ప్రజలు హారతులు ఇచ్చి స్వాగతిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,.ప్రతి గల్లీ ప్రతి గడప గులాబీ మయం తో వేల సంఖ్యలో మహిళలు పురుషులు యువకులు పాల్గొని మరోకసారి ప్రజలు అందరూ కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌కు హ్యాట్రిక్ విజయం అందజేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి, నజీర్, బషీర్, ఫయాజ్, ఆనంద్, జగన్, రాజు, చోటూ, మన్సూర్, షరీఫ్, అతిక్,రహీం ఖాన్ హైమద్, బస్తీ, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అబిడ్స్ తాజ్ మహల్ హెూటల్ జంక్షన్ వద్ద రూ.45 లక్షలు పట్టివేత

-వివరాలు వెల్లడించిన ఇన్ స్పెక్టర్ టి నరసింహారాజు

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

అబిడ్స్ తాజ్ మహల్ హెూటల్ జం క్షన్ వద్ద 45 లక్షల పైచిలుకు డబ్బును పట్టుకున్నట్టు అబి డ్స్ ఇన్స్పెక్టర్ నరసింహ రాజు తెలిపారు. శుక్ర వారం అబిడ్స్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో అబి డ్స్ ఏసిపి ఏ. చంద్రశేఖర్ లతో కలిసి వివరాలను వెల్లడించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శుక్రవారం వాహనాల తనిఖీలు చేపట్టమ న్నారు. అబిడ్స్ తాజ్‌మహల్ జంక్షన్ వద్ద అనుమానస్పందంగా కనిపించిన హెూండా యాక్టివాను తనీఖీ చేయగా ఆధారాలు లేని 45 లక్షల పైచిలుకు నోట్ల కట్టల ను పోలీసులు పట్టుకున్నారు. ఆ డబ్బులను వివరాలు అడగగా దాదాపు 45,90,000 వేల అమౌంటుగా ఉందన్నారు. వెంటనే వద్దనుండి డబ్బుతోపాటు మూడు మొబై ల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.డబ్బును అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులు బేగంబజార్ కు చెందిన మనోజ్ కుమార్ శర్మ, ముషీరాబాద్ కు చెందిన సయ్యద్ రహీముద్దీన్ ఖ్వారి, ఎండి జాకీర్ హుస్సేన్ లనీ చెప్పారు. వెంటనే వీరిని అరెస్టు చేసి వాహనంతో సహా అబిడ్స్ పోలీస్ స్టేషన్ కు తరలించామని ఆయన చెప్పారు. ఎస్సైలు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లయింగ్ స్క్వాడ్స్ ప్రత్యేక దృష్టి

● ఒకేరోజు రూ. 4,04,000 నగదు సీజ్ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్స్

● 224 ఎఫ్ఐఆర్‌ల నమోదు.. ● 1081 బైండోవర్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఫ్లయింగ్ స్క్వాడ్స్ ప్రత్యేక దృష్టి సారించింది. ఎక్కడిక్కడ తనిఖీను ముమ్మరం చేసింది. ఈ నేపథ్యంలో భారీ ఎత్తున నగదు, వస్తువులు, మద్యాన్ని సీజ్ చేస్తున్నారు. శుక్రవారం ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా రూ. 4,04,000 నగదును సీజ్ చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా ఇప్పటివరకు 1,04,12,250 నగదును సీజ్ చేశారు. పోలీస్ అథారటీ ద్వారా 16,64,143 సీజ్ చేయగా ఇప్పటివరకు 35,45,12,858 నగదును సీజ్ చేశారు. ఒకేరోజు ఎఫ్.ఐ.ఆర్‌లు 19 నమోదు కాగా ఇప్పటి వరకు 224 నమోదు చేయడం జరిగిందని తెలిపారు. లా అండ్ ఆర్డర్ కింద లైసెన్స్ ఆయుధాలను శుక్రవారం 85 సేకరించగా ఇప్పటి వరకు 4,249 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు సీ.ఆర్.పీ.సీ కింద 60 కేసులు ఉండగా ఇప్పటి వరకు 393 కేసులు నమోదయ్యాయి. శుక్రవారం 165 బైండోవర్ చేయగా ఇప్పటి వరకు 1081 బైండోవర్ చేశారు. 76 నక్కాస్ కేసులు నమోదు కాగా ఇప్పటి వరకు 568 నక్కాస్ కేసులు నమోదయ్యాయి. మొత్తం 472 కేసులు నమోదయ్యాయి. శుక్రవారం 62 వాల్ రైటింగ్ తొలగించగా ఇప్పటివరకు 5,031 వాల్ రైటింగ్స్‌ను తొలగించారు. 66,331 పోస్టర్లను తొలిగించారు. దాదాపు 21,049 బ్యానర్లను తీసేశారు. 71,671 రాజకీయ నాయకుల విగ్రహాలకు మాస్కులు వేశారు. 1,135 వాల్ రైటింగ్‌లను తొలగించారు. 18,346 పోస్టర్లు, 4,057 బ్యానర్లను తొలగించారు. అనుమతి లేకుండా సభలు, సమావేశాలు నిర్వహించడంతో 8 ఎఫ్.ఐ.ఆర్ ఇప్పటి నమోదయ్యాయి. ఎక్సైజ్ శాఖ ద్వారా భారీఎత్తున లిక్కర్‌ను సీజ్ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తున్నారు.

యువతి అదృశ్యం

నవతెలంగాణ-బడంగ్‌పేట

యువతి అదృశ్యమైన సంఘటన పహడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గద్వాల జిల్లా ధరూర్ మండలం పల్ చేర్ల గ్రామం బతుకు దెరువు కోసం 6సం.రాల క్రితం జల్ పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న శ్రీరాం కాలనీలో దేదపాగు జీవరత్నం తన కుటుంబ సభ్యులు భార్య ఇద్దరు కుమారుడు యాకూబ్, కూతురు మెరమ్మ (23)తో కలిసి జీవిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ నెల 19న సాయంత్రం ఇంటిలో ఎవ్వరికీ చెప్పకుండా బయటకు వెళ్లి రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో తండ్రి జీవరత్నం పహడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు.తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.యువతి ఆచూకీ తెలిసిన వారు ఈ క్రింది పోన్ నెంబర్లను పోన్ చేయగలరు.పోన్ నెంబర్లు 9848774810, 8309077627 పోన్ చేయాలని కోరారు.

దసరా పండగకి ఊరు వెళ్తున్నారా... జాగ్రత్త

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్



ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్తున్నారా .! అయితే మీ సమీప పోలీసుస్టేషన్ లో సమాచారం ఇవ్వండి... దొంగతనాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచుతారని పేట్ బషీరాబాద్ సీఐ జి. ప్రశాంత్ అన్నారు. దసరా పండుగ సెలవుల నేపథ్యంలో సొంత ప్రాంతాలకు వెళ్ళే ఆయా కాలనీ, అపార్టు మెంట్ వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటోలో లౌడ్ స్పీకర్ ద్వారా దొంగతనాల గురించి అవగాహన కల్పిస్తూ ప్రచారం చేస్తున్నారు. ఊళ్లకు వెళ్లే వారు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇళ్ళకు తాళం వేసి సొంత గ్రామాలకు వెళ్లే వారు ఇళ్ళల్లో బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, డబ్బులు ఉంచవద్దని పేట్ బషీరాబాద్ పోలీసు అధికారులు తెలిపారు. విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో గానీ, లాకర్లు లేని వారు వాటిని తమ తెలిసిన వారి ఇళ్ళల్లో లేదా బంధువుల ఇళ్ళల్లో భద్రపరుచుకోవాలన్నారు. ఇళ్ళకు తాళం వేసి ఇతర ప్రాంతాలకు వెళ్ళే వారు ముందస్తుగా పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్‌లో సమాచారం అందించాలన్నారు. దొంగతనాలు జరగకుండా గస్తీ పోలీసులు ఆయా ప్రాంతాలలో రాత్రి వేళ ప్రత్యేక నిఘా ఉంచుతామని పేట్ బషీరాబాద్ పోలీసు అధికారులు తెలిపారు. దసరా సెలవులకు తమ స్వంత ఊర్లకు వెళ్లే వారు ఈ క్రింది సూచనలు, సలహాలను ప్రతి ఒక్కరూ పాటిస్తే మంచిదన్నారు. ఇళ్ళల్లో నగదు, బంగారు, వెండి,ఇతర విలువైన ఆభరణాలు ఉంచుకోరాదన్నారు.‘ కొందరు తమ బ్యాగుల్లో నగదు, బంగారు, ఇతర ఆభరణాలను ఉంచుకుని బస్సుల్లో, ఇతర వాహనాలలో ప్రయాణం చేసే సమయంలో దొంగతనాలు జరిగే అవకాశం ఉంది. కావున తగిన జాగ్రత్తలు పాటించాలి. ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, కార్పెంటర్లు, గ్యాస్ స్టవ్ రిపేర్ పేరిట అపార్ట్మెంట్ లకు వచ్చే అనుమానిత వ్యక్తులను అనుమతించకూడదు. కాలనీలలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతూ వుంటే పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఫోన్ నం.7901113913, ఇన్స్పెక్టర్ పేట్ బషీరాబాద్ నం.9490617229 , డిఐ 8712663249 సమాచారం ఇవ్వాలి. లేదా డయల్ 100నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి.’ అని పోలీసులు తెలిపారు.

బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వీరారెడ్డి నగర్ కాలనీ, రాజీవ్ నగర్, భవానీ నగర్‌లో పాదయాత్ర నిర్వహించి గడపగడపకూ బండారి లక్ష్మారెడ్డి గెలిపించాలని కరపత్రాలను అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. నాచారం డివిజన్‌లో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు.

నిశ్చితార్థం వేడుకకు హాజరైన మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-కీసర

కీసర మండల ఎంపీపీ, చీర్యాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మెన్ మల్లారపు ఇందిరా లక్ష్మీనారాయణ దంపతుల కుమారె నిశ్చితార్థం వేడుకకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ విట్టల్ , మేడ్చల్ జిల్లా మాజీ కలెక్టర్ ఎంవీరెడ్డిలు పాల్గొని కాబోయే వధూవరులు శిరీషా మహర్షి గౌడ్‌లను ఆశీర్వదించారు.

'ఉప్పల్ నియోజకవర్గంలో ఖాళీ అవుతున్న కాంగ్రెస్'



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఖాళీ అవుతున్నదని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం ఆయన నివాసంలో బీఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో 30మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి హరీశ్‌రావు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు ముష్యం శ్రీనివాస్, రాష్ట్ర కాంగ్రెస్ మహిళా వైస్ ప్రసిడెంట్ కల్పనారెడ్డి, ఓంకార్‌సింగ్, వి.రాధాకృష్ణ, డా.ఉదయ్, ఏ.వెంకట్ రెడ్డి, ముజాఫర్, భాను ప్రసన్నాగౌడ్, మహేష్, అనిల్ గౌడ్, కే.శివ కుమార్, టి.హన్మంతరావు, రాజశేఖర్ రెడ్డి, సురేష్, చంద్ర శేఖర్, రాము యాదవ్ తదతరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో మూడోసారి గులాబీ జెండా ఎగురేయాలి



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ గడ్డపై హ్యాట్రిక్ విజయం తో గులాబీ జెండా ఎగురవేయాలని మంత్రి హరీశ్ రావు అన్నారు. ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వలు పార్టీల చెందిన నాయకులు, అనీల్‌కుమార్, హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఉప్పల్ గడ్డా..గులాబీ అడ్డా అన్నారు. ఉప్పల్‌లో లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ముష్యం శ్రీను, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలి



- కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి

నవతెలంగాణ-జవహర్‌నగర్

అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రాబోతుందని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కార్పొరేషన్‌లోని కృష్ణానగర్ కాలనీలో కొమ్మరాజుల వెంకటేష్ ఆధ్వర్యంలో కొలువుదీరిన అమ్మవారికి మంత్రి మల్లారెడ్డి, మేయర్ కావ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారని, అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలుపునకు నాంది అవుతున్నాయని చెప్పారు. పదేండ్లుగా అధికారం లేకపోవడంతో ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అయి ఎం మాట్లాడాలో వారికే అర్థం కావడం లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని పేర్కొన్నారు. తెలంగాణలో ఎక్కడా చూసిన బీఆర్ఎస్ మాటే వినిపిస్తుందని తెలిపారు. అనంతరం కొమ్మరాజుల వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని మంత్రి మల్లారెడ్డి, మేయర్ కావ్య ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు లావణ్య సతీష్ గౌడ్, జిట్టా శ్రీవాణిశ్రీనివాస్ రెడ్డి, మేరు సతీష్ కుమార్, కోఆప్షన్ సభ్యురాలు శోభారెడ్డి, శైలేష్ యాదవ్, శ్రీనివాస్, కుమార్, ఆశోక్, కాలనీవాసులు పాల్గొన్నారు.

అన్నదానం చేయడం సంతోషం : వరకాంత్‌రెడ్డి



నవతెలంగాణ-కీసర

భక్తులకు అన్నదానం చేయడం చాలా సంతోషమని రియల్టర్ కౌకుంట్ల వరకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాంపల్లిలోని దుర్గామాత మండపం దగ్గర కుటుంబ సభ్యులతో కలిసి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం దగ్గర వందలాది మంది భక్తులకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను దుర్గామాత నిర్వాహకులు సన్మానించారు.

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలో శ్రీశివ్వంపేట పోచమ్మ-మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత వద్ద దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన నాగరాణి ప్రథమ, పూజిత ద్వితీయ, శివానీలకు తృతీయ బహుమతి నిర్వాహకుడు తుపాకుల శివశంకర్ నాగమణి ముదిరాజ్, ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తుపాకుల మల్లికార్జున్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు బహుమతిని అందజేయడం జరిగిందని తెలిపారు. యువతులు, మహిళలలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ఇలాంటి పోటీలు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో పురోహితుడు వెంకట్ శర్మ, ఉత్సవ కమిటీ సభ్యులు కంభం సుమన్, శ్రీధర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్

నవతెలంగాణ-కాప్రా

జన విజ్ఞాన వేదిక కాప్రా, మల్కాజిగిరి, కీసర మండల కమిటీల ఆధ్వర్యంలో బీపీ, షుగర్ పేషెంట్స్ కోసం మెడికల్ క్యాంపు శ్రీచక్రి విద్యానికేతన్ హై స్కూల్ చక్రిపురం క్రాస్ రోడ్‌లో ఈనెల 22వ తేదీన ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక కాప్రా మండల కోశాధికారి జన్నీషాషేక్ తెలిపారు. ఈ మెడికల్ క్యాంపులో బీపీ, షుగర్ పరీక్షలు చేసి మందుల పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని చక్రిపురం, కుషాయిగూడ, చెర్లపల్లి, నాగారం, దమ్మాయిగూడ, రాంపల్లి ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. మరిన్నీ వివరాల కోసం ఫోన్ 9989925997, 9700616679, 9959536083 సంప్రదించాలని కోరారు.

20 ఏండ్ల తర్వాత.. మనసారా నవ్వింది!

- ఇన్నాళ్లూ ఆమె నవ్వితే.. మూత్రం లీకేజీ..
- దగ్గినా, తుమ్మినా బయటకొస్తున్న మూత్రం
- శస్త్రచికిత్సతో నయం చేసిన ఏఐఎన్‌యూ వైద్యురాలు
- సమస్య ఉంటే వైద్యులను సంప్రదించాలి
- డాక్టర్ సారికా పాండ్యా



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆమె వయసు 72 ఏండ్లు. 20 ఏండ్లుగా ఆమె నవ్వు వచ్చినా బలవంతాన ఆపుకోవాల్సి వచ్చేది. ఎందుకంటారా.. నవ్వితే ఆమెకు మూత్రం దానంతట అదే వచ్చేస్తుంది. నవ్వడమే కాదు.. కాస్త దగ్గినా, ఒకసారి తుమ్మినా, చివరకు చిన్నపాటి బరువులు ఎత్తినా అప్రయత్నంగా మూత్రం లీకవుతున్న వద్దురాలికి నగరంలోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ)లో శస్త్రచికిత్స చేసి ఊరట కల్పించారు. ఇన్నాళ్లూ డైపర్లు వాడటం తప్పనిసరి అయిన ఆమెకు ఇక ఆ అవసరం లేకుండా చేశారు. ఆస్పత్రికి చెందిన మహిళా యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ సారికా పాండ్యా ఇందుకు సంబంధించిన వివరాలను తెలిపారు.

"సికింద్రాబాద్ ప్రాంతానికి చెందిన 72 ఏండ్ల వద్దురాలికి దాదాపు 20 ఏండ్లుగా ఈ సమస్య ఉంది. కొన్నాళ్లు దీన్ని చిన్న సమస్యగానే కొట్టి పారేశారు. తర్వాత వయసుతోపాటే సహజం అనుకున్నారు. చివరకు రోజంతా తప్పనిసరిగా డైపర్లు వాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు ఇటీవలి కాలంలో కొద్దిగా నవ్వినా కూడా మూత్రం దానంతట అదే వచ్చేస్తోంది. దాంతో చాలాసార్లు నవ్వు బిగబట్టుకోవాల్సి వస్తోంది. సమస్య తీవ్రం అవ్వడంతో బంజారాహిల్స్‌లోని ఏఐఎన్‌యూ మెయిన్ బ్రాంచికి వచ్చి నన్ను సంప్రదించారు. ఆమెకు ఉన్న సమస్యను స్ట్రెస్ యూరినరీ ఇన్‌కాంటినెన్స్ (ఎస్‌యూఐ) అంటారు. ఆమెకు యూరోడైనమిక్ స్టడీ, ఇతర పరీక్షలు చేసి.. ఇది కాక ఇంకేమైనా ఇబ్బందులు ఉన్నాయేమోనని చూశాం. ఆమెకు కొద్దిగా దగ్గినా మూత్రం వస్తోందన్న విషయాన్ని యూరోడైనమిక్ స్టడీలో గుర్తించాం. అప్పుడు ఆమెకు స్ట్రెస్ ఇన్‌కాంటినెన్స్ సర్జరీ అనే శస్త్రచికిత్స చేయించుకోవాల్సిందిగా సూచించాం. శస్త్రచికిత్స చేసినప్పుడు ఆమె మూత్రద్వారం కింద ఒక మెష్ పెట్టాం. అది హెర్నియా వచ్చినప్పుడు పెట్టేలాంటిదే. అది ఎలాంటి కార్యకలాపాలు చేసినా మూత్రద్వారానికి రక్షణ కల్పిస్తుంది. దానివల్ల మూత్రవిసర్జన దానంతట అదే అవ్వకుండా ఆగుతుంది. అన్నీ సాధారణంగా ఉండటంతో ఆమెను డిశ్చార్జి చేశాం. ఇప్పుడు ఆమె డైపర్లు వాడాల్సిన అవసరం పోయింది. హాయిగా నవ్వగలుగుతున్నారు. గతంలో పది మందిలోకి రావడానికి ఇబ్బందిపడేవారు. ఇప్పుడు ఎలాంటి భయం లేకుండా వచ్చేస్తున్నారు. ఆమె కుమార్తెకు కూడా ఇలాంటి సమస్యే ఉంది, కానీ ఇన్నాళ్లూ ఆమె కూడా చూపించుకోలేదు. ఇప్పుడు తన తల్లికి పూర్తిగా నయం కావడంతో ఆమె కూడా చికిత్స కోసం మా దగ్గరకు వచ్చారు. మహిళల్లో సాధారణంగా గర్భధారణ సమయంలో గానీ, ప్రసవం అప్పుడు గానీ (అది సాధారణమైనా, సిజేరియన్ అయినా) ఈ సమస్య మొదలయ్యే అవకాశం ఉంది. కొన్నిసార్లు 16-18 ఏండ్ల యువతులకు సైతం కండరాల బలహీనత వల్ల ఈ మూత్రం లీకేజీ సమస్య వస్తుంది. సమస్య వచ్చిన తొలినాళ్లలోనే.. అంటే కొద్ది చుక్కలు మాత్రమే వస్తున్నప్పుడు, అలాగే రోజులో మరీ ఎక్కువసార్లు రాకుండా ఉన్నప్పుడే వైద్యులను సంప్రదించాలి. అప్పుడు వారికి శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం లేకుండా కెగెల్స్ ఎక్సర్‌సైజ్ అనే వ్యాయామం సూచిస్తాం. ఇంకా అవసరమైతే కొన్ని మందులు ఇస్తాం. వాటిని చేస్తే సమస్య నయమైపోతుంది. అలా కాకుండా సమస్య ఎక్కువ అయ్యే వరకు చూపించుకోకపోతే.. అప్పుడు తప్పనిసరిగా శస్త్రచికిత్స చేయాల్సి ఉంటుంది. అది ఇక జీవితాంతం రక్షణ కల్పిస్తుంది" అని డాక్టర్ సారికా పాండ్యా వివరించారు.

'యాంటీ స్మోకింగ్ క్యాంపెయిన్'



నవతెలంగాణ-సిటీబ్యూరో

స్టాప్ స్మోకింగ్, స్టార్ట్ లివింగ్ అనే నినాదంతో వినియోగదారుల హక్కుల సంస్థ జాతీయ అధ్యక్షులు నవీన్ శర్మ ఆధ్వర్యంలో వినియోగదారుల ఆరోగ్యం కోసం జాతీయ వ్యాప్తంగా యాంటీ స్మోకింగ్ క్యాంపెయిన్ నిర్వహించారు. ధూమపానం చేస్తున్న వారిపై సంస్థ జాతీయ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో చేస్తున్న సర్వే, కార్యక్రమాన్ని సికింద్రాబాద్‌లోని రైల్వే స్టేషన్ దగ్గర సీఆర్వో రాష్ట్ర అధ్యక్షులు రామగిరి హరిబాబు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మహావీర్ జైన్‌తో కలిసి సర్వే చేస్తూ, "యాంటీ స్మోకింగ్ క్యాంపెనింగ్" నిర్వహించారు. ఈ సందర్భంగా పొగ తాగడం ఆరోగ్యానికి హానికరమని ప్ల కార్డ్ ప్రదర్శనలు చేస్తూ పొగ తాగే వాళ్లకు అవగాహన కల్పిస్తూ, ఎందుకు పొగ తాగాలనిపిస్తుంది అన్న విషయంపై కమిటీ సభ్యులతో కలిసి సర్వే చేస్తూ పెద్ద ఎత్తున పబ్లిక్ ఎంగేజ్మెంట్ క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు సీఆర్వో రాష్ట్ర అధ్యక్షులు రామగిరి హరిబాబు మాట్లాడుతూ జాతీయవ్యాప్తంగా వినియోగదారుల హక్కుల కోసం పోరాడే తాము వినియోగదారుల ఆరోగ్యం కూడా కాపాడుకోవాలనే ఉద్దేశంతో జాతీయ అధ్యక్షులు నవీన్ శర్మ చేపట్టిన ఈ కార్యక్రమం అన్ని రాష్ట్రాల్లో లాగే తెలంగాణలో కూడా విజయవంతం చేస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో నిర్వహిస్తామని తెలిపారు. కొనుగోలు విషయంలో జాగ్రత్త వహించండి, ప్రాణాలకు హానికరం కలిగే చిన్న పదార్థాలపై అప్రమత్తంగా ఉండండి అని అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. డబ్బులు ఖర్చు చేసి సిగరెట్ ఎందుకు తాగుతున్నారు అన్న విషయంపై సర్వే నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్వో రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.శివకుమార్, రవి, ప్రధాన కార్యదర్శి నాగేష్, ప్రభాకర్, సుగుణ రాజు, క్రిస్టఫర్, మహిళా విభాగం అధ్యక్షురాలు ఆకుల కవిలత, భానుప్రియ, సంధ్య, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కిరణ్, ఆదిలాబాద్ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం

- మేడ్చల్ అభ్యర్థి వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

పేదల ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ రూపొందించిన ఆరు గ్యారెంటీల పథకాలను ప్రజలకు వివరించేందుకు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకూ పాదయాత్ర నిర్వహించారు. శుక్రవారం బోడుప్పల్‌లోని 17,4 వ డివిజన్ లలో కొనసాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో ప్రజలు పట్టం కట్టిపెట్టడం ఖాయమని అందుకు నాయకులు, కార్యకర్తలు అవిశ్రాంతంగా పోరాడుతూ అవినీతి టిఆర్ఎస్ పాలనను ప్రజలకు వివరించాలన్నారు. బీఆర్ఎస్ పాలనను అంతమొందించినప్పుడే ప్రజా సంక్షేమం తిరిగి ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ప్రధాన కరదర్శి పొన్నం తరుణ్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, కార్పొరేటర్లు కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,బొమ్మకు కళ్యాణ్,తోటకూర అజయ్ యాదవ్,ప్రధాన కార్యదర్శిలు కొత్త ప్రభాకర్ గౌడ్,విశ్వం గుప్త,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు,కంటెస్టెంట్ కార్పొరేటర్లు, యూత్ కాంగ్రెస్, ఎస్సీ సెల్, బీసీ సెల్,మహిళా, మైనారిటీసెల్ నాయకులు పాల్గొన్నారు.

త్రిపుర గవర్నర్‌ను కలిసిన కళహర్‌రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డిని తెలంగాణ శబరిమలై దేవస్థానం బోర్డ్ సలహాదారుడు వరకాంతం కళహర్ రెడ్డి ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ సీనియర్ నేత నల్లు ఇంద్రసేనారెడ్డి అనూహ్యంగా త్రిపుర రాష్ట్ర గవర్నర్‌గా నియమితులయ్యారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తరుణంలో పార్టీలో కీలక బాధ్యతలను నిర్వహిస్తున్న ఆయనను గవర్నర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడటంతో చాలా సంతోషంగాందని వరకాంతం కళహర్ రెడ్డి తెలిపారు.

బీజేపీ బూత్ లెవెల్ సమ్మేళనం



నవతెలంగాణ-సిటీబ్యూరో

బీజేపీ మేడ్చల్ రూరల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బూత్ లెవల్ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశంలో ఘట్ కేసర్ ఎంపీపీ వైఎస్సార్ మాట్లాడుతూ ప్రతి బూత్ అధ్యక్షుడు శక్తిలాగ పని చేస్తేనే మన పార్టీ గెలుస్తుందని బూత్ స్థాయి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. బీజేపీ గెలవాలి అంటే వ్యక్తితో సంబంధం లేదని, కార్యకర్తల శక్తితోనే సాధ్యం అవుతుందన్నారు. మేడ్చల్‌లో బీజేపీ గెలుపును ఆపే దమ్ము ఏ పార్టీకీ లేదన్నారు. బీఆర్ఎస్, మంత్రి మల్లారెడ్డి ఓటమిని మేడ్చల్ నియోజకవర్గంలో ఎవరూ ఆపలేరన్నారు. సామాన్య కార్యకర్త కూడా ప్రధాన మంత్రి, రాష్ట్రపతి, సెంట్రల్ మినిస్టర్, గవర్నర్లుగా నియమించిన ఏకైక పార్టీ బీజేపీ అని కార్యకర్తలకు మరోసారి గుర్తు చేశారు. దేశం కోసం, ధర్మం కోసం 40 రోజులు బీజేపీకి ఇవ్వాలని కోరారు.

పండుగకు ఊరుకు వెళ్లేవారు జాగ్రత్తలు తీసుకోవాలి



నవతెలంగాణ-మేడ్చల్

దసరాకు సొంత ఊర్లకు వెళ్లేవారు జాగ్రత్తలు తీసుకోవాలని మేడ్చల్ సీఐ బీ.నర్సింహ రెడ్డి, డీఐ పి.ప్రసాద్ తెలిపారు. శుక్రవారం మేడ్చల్ పట్టణంలోని వివిధ కాలనీల ప్రజలకు జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగారం, వెండి, డబ్బును బ్యాంకు లాకర్లు లేదా ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాల ని అన్నారు. ఇంటికి అల్లారం, మోహన్ సెన్సార్, సెంట్రల్ లాకింగ్ సిస్టం గల తాళం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఊరికి వెళ్లే ముందు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో డీఐ ప్రసాద్, ఎస్సైలు నవీన్‌రెడ్డి, నర్సింహగౌడ్ పాల్గొన్నారు.

సీఎంఆర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ-మేడ్చల్

గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకొయ్య సీఎంఆర్ సెట్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మెన్ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి సంవత్సరం కళాశాలలో బతుకమ్మ పండుగ వేడుకలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో సీహెచ్ శ్రీశైలం రెడ్డి, డాక్టర్ నారాయణ, దేవదాస్, రోహిణిరెడ్డి, డీన్‌లు,హెచ్ ఓడిలు పాల్గొన్నారు.

మైనారిటీలకు అండగా కాంగ్రెస్



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి నియోజకవర్గంలోని ముస్లీం ప్రజలను కలిసి ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని శుక్రవారం బాచుపల్లి మండల పరిధిలోని పలు మసీదులకు వెళ్లి ముస్లిం ప్రజల మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కేసీఆర్ మైనార్టీలకు రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదని.. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లీంలకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ముస్లీం ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో ఏండ్లుగా మద్దతుగా నిలుస్తూ వస్తోందని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించడం ద్వారా మరిన్ని సంక్షేమ పథకాలు చేపడతామని తెలిపారు.

మహిళా మండలి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-మల్కాజిగిరి

శక్తి మహిళా మండలి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఘనంగా మల్కాజిగిరిలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శక్తి మహిళా మండలి అధ్యక్షులు, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు కె. అనురాధ రెడ్డి మాట్లాడు తూ స్వరాష్ట్రం వచ్చిన తరువాత బతుకమ్మ పండుగ సంబరాలు ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన దని మహిళలు రకరకాల పూలు తెచ్చి బతుకమ్మను పేర్చి ఘనంగా జరుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కవిత, బాలేశ్వరి, కవిత, రేఖ, బుచ్చమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే



- **ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. శుక్రవారం ఆయన వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని శివనగర్‌లో కాలనీ వాసులతో ఏర్పాటు చేసిన సమావేశానికి హజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేదల నేస్తం కాంగ్రెస్ పార్టీ అని, ఇటీవల కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోని ఆరు పథకాలు వివరించారు. వచ్చే ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలు చేతి గుర్తుకు ఓటేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. నాయకులు, కార్యకర్తలు ప్రతి గడపకు వెళ్లి కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను గురించి తెలియజేయాలని సూచించారు. మహా లక్ష్మీ పథకం కింద మహిళలకు ప్రతి నెలా రూ.2500లు, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. గృహజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్లు లేని వారికి ఇంటి స్థలం ఉంటే రూ. 5 లక్షలు, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం ఇవ్వనున్నట్లు చెప్పారు. యువ వికాసం కింద విద్యార్థులకు రూ. 5 లక్షలు వరకు విద్యా భరోసా కార్డు, తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్, నెలవారీ పింఛన్లు రూ.4 వేలు రూ.10లక్షలు వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, చెన్నారెడ్డి పిట్ల నాగరాజు, బ్రహ్మ చారి, కాలనీ వాసులు పాటు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

కిడ్స్ ప్రీ స్కూల్‌ను ప్రారంభించిన డిప్యూటీ మేయర్



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28 వ డివిజన్ పరిధిలో నూతనంగా వావ్ కిడ్స్ ప్లే స్కూలును శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు డిప్యూటీ మేయర్ ధనరాజ్ ఎంఎస్‌సీ బీఆర్ఎస్ అధ్యక్షులు అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, గ్రామ పెద్దలు కోలన్ లీడర్ నర్సింహా రెడ్డి, సీనియర్ నాయకులు బొర్రా చందు ముదిరాజ్ ముఖ్య అతిథులుగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. చిన్న పిల్లలు పాఠశాలలకు వెళ్లేందుకు, స్కూల్ వాతావరణానికి అలవాటు పడేందుకు అనుగుణంగా ఉందన్నారు. అదే విధంగా పిల్లలకు మానసికంగా తమ ఇంటి వాతావరణాన్ని తలపించే విధంగా వావ్ కిడ్స్ పేరిట ప్రీ స్కూల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రిన్సిపల్ విజయలక్ష్మి వారి కుటుంబ సభ్యులకు, ఉపాధ్యాయ బృందానికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దలు రుకమా రెడ్డి, హరి, స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీకి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలి



- **కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, డివిజన్ పరిధిలోని సాయి నగర్ వెస్ట్ వెల్ ఫెయిర్ అసోసియేషన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశమై, రానున్న ఎన్నికల కార్యాచరణ గురించి చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, మన ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీని, మరోసారి గెలిపించుకోవడానికి మనందరం కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. పోలింగ్ బూత్‌లలో ఇన్‌చార్జ్‌లను నియమించే బాధ్యత కూడా మనమే తీసుకుని ప్రతి బూత్ లోను పదిమంది ఇన్‌చార్జ్‌లను నియమించాలని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కోసం ఇప్పటివరకు మీరందరు ఎంతో కష్టపడ్డారని, ఇకముందు కూడా సీఎం కేసీఆర్ అమలు చేసిన ఎన్నో సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను ప్రజలలోకి తీసుకువెళ్లి వారికి వివరించే బాధ్యత కూడా మన కార్యకర్తలు తీసుకోవాలని అన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఎమ్మెల్యే గాంధీ తోడ్పాటుతో ఆల్విన్ కాలనీ డివిజన్‌లో వంద కోట్లకు పైన నిధులతో రహదారులు, డ్రయినేజీలు, త్రాగునీరు, వరద కాలువలు, కమ్యూనిటీ హాళ్ల వంటి విస్తృతమైన మౌలిక వసతులు కల్పించినట్లు గుర్తుచేశారు. అందరూ కలిసి బీఆర్ఎస్ పార్టీ విజయం కోసం సమిష్టిగా పనిచేసి గాంధీ కి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు రాజేష్ చంద్ర, ఎస్టీ సెల్ అధ్యక్షులు వెంకట్ నాయక్, కాలనీ వెల్ ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జి.ప్రభాకర్, గౌరవ అధ్యక్షులు శివరాజ్ గౌడ్, సుబ్బారావు, అజ్జాస్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను నియంత్రించాలని మేనేజర్‌కు వినతి



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గంనిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప బ్లాక్ నెంబర్ 101 వద్ద నిర్మిస్తున్న రెండు అక్రమ బిల్డింగ్ నిర్మాణాల పై నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ చంద్ర ప్రకాష్ కు సీపీఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలోని ఎక్కడ చూసినా కబ్జాల మయం అవుతుందని అన్నారు. ఈ కబ్జాలకు రెవెన్యూ మున్సిపల్ అధికారుల, ప్రోత్సాహం తోనే జరుగుచున్నాయని స్థానిక ప్రజలు బాహటంగానే తెలియజేస్తున్నారు. 191 నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప బ్లాక్ నెంబర్ 101 దగ్గర ఎలాంటి పర్మిషన్ లేకుండా కమర్షియల్ పర్మిషన్ తీసుకోకుండా టౌన్ ప్లానింగ్ అధికారుల హస్తం లేనిది ఎలా నిర్మిస్తారని ప్రశ్నించారు. అదే ఒక పేదవాడు ఒక చిన్న రూమ్ కట్టుకుంటే ఉదయానే వచ్చి కూల్చివేసే అధికారులు ఐదు అంతస్థుల భవనం అయే వరకు నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు. అదే కాకుండా పదిహేను సం,, రంలుగా వున్న రాజీవ్ గృహకల్ప బస్టాండ్ ను తీసివేసి కమర్షియల్ బిల్డింగ్ చేస్తున్న అధికారులు చోద్యం చూస్తున్నారని కనీసం ప్రజల చెల్లించే పన్నులతో జీతాలు తీసుకుంటున్నము ప్రభుత్వ భూమి కాపాడాలని ఆలోచన వారికి లేదని అన్నారు. అలాగే 191 ఎన్టీఆర్ నగర్ ను అయ్యప్ప దేవాలయం వద్ద ప్రభుత్వ భూమి కబ్జా చేసి చుట్టూ రేకులతో పెన్షన్ చేసి దాదాపు పది రోజులు అవుతున్న రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారు అని ప్రశ్నించారు. వందల కోట్ల ప్రభుత్వ భూమి కబ్జా యదేచ్చగా ఏదేచ్చగా చేస్తుంటే కాపాడవలసిన రెవెన్యు అధికారులు చోద్యం చూస్తూ కూర్చున్నారని అన్నారు. వచ్చే నెల ఎన్నికలు కనుక అధికారులు ఎవరూ ఇటు రారులే అన్నట్టుగా కబ్జాదారులు కబ్జాలకు పాల్పడుతున్నారు, అధికారులు ఇప్పటికైనా మేల్కొని ప్రభుత్వ భూములను కాపాడాలన వారు డిమాండ్ చేశారు.

ఇంద్రసేనా రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన స్రవంతి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

త్రిపుర గవర్నర్‌గా నియమితులైన బీజేపీ సీనియర్ నాయకులు నల్లు ఇంద్రసేనా రెడ్డిని సెంట్రల్ ఫిల్మ్ బోర్డ్ సభ్యురాలు చెన్నమనేని స్రవంతి కలిసి,శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దశాబ్దాలుగా పార్టీ విస్తరణ కోసం, ప్రజా సంక్షేమం కోసం, సైద్ధాంతిక నిబద్ధతతో ఎమ్మెల్యేగా, పార్టీ అధ్యక్షునిగా ఆయన చేసిన కృషి ఈ తరం నాయకులకు ఎంతో స్ఫూర్తిదాయకమని తెలిపారు. త్రిపుర గవర్నర్‌గా నూతన బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. విజయవంతంగా గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు. మైనార్టీలకు తమ ప్రభుత్వంలో పెద్ద పీట వేస్తామని.. తనకు పూర్తి మద్దతు ఇచ్చి గెలిపించాలని మైనార్టీలను కోరారు.

ఘనంగా దుర్గామాత ఉత్సవ వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గాజులరామారం డివిజన్, పరిధి ఉమాదేవి నగర్ ప్రాంతంలో స్థానిక భద్రకాళి యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం దుర్గామాత సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కమిటీ సభ్యులు తొమ్మిది రోజులపాటు ఈ వేడుకలు ఎంతో నియమనిష్ఠలతో జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సాయి కృష్ణ యాదవ్, కుమార్, మని, జగదీష్ ఉదయ్, ఆనంద్ రెడ్డి, అరుణ్, వరుణ్, రాజిరెడ్డి, గణేష్ ,కిషోర్, మహిళా నాయకురాళ్లు శ్రీలత, సుగుణ, లక్ష్మి, స్థానిక సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పి. సమ్మయ్య యాదవ్ కూరపాటి కరుణాకర్ రాజు, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

నన్ను గెలిపిస్తే మల్కాజిగిరిని అభివృద్ధిచేస్తా..



- **మర్రి రాజశేఖర్ రెడ్డి**

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వచ్చే ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజక వర్గంలో తనను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని బీఆర్ఎస్ పార్టీ మల్కాజగిరి నియోజకవర్గ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం నేరేడ్‌మేట్ 136 డివిజన్ పరిధిలోని సైనిక్ విహార్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ మీనా ఉపేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు నివ్వాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలుపునకు కృషి చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ఆయన గెలిస్తే మీ అందరికీ అందుబాటులో ఉంటూ, ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మేనిఫెస్టో అంశాలపై అవగాహన



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మాజీ ఎమ్మెల్యే చింతల కనకా రెడ్డి నివాసంలో అల్వాల్ డివిజన్‌కు సంబంధించిన కార్యకర్తలు, ఎన్నికల ప్రచారానికి సంబంధించిన కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. మార్కెట్‌లో వ్యాపారస్తులకు ఆ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలపై వారికి అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తొమ్మిదిన్నర ఏండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే రానున్న ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపిస్తాయన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పై ప్రజల్లో అద్భుతమైన స్పందన లభిస్తుందన్నారు. మరోసారి మల్కాజిగిలో గులాబీ జెండా ఎగుర వేస్తామని తెలిపారు. ముచ్చటగా మూడవసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు నంది నిర్మల రెడ్డి, రాజు, మల్లేష్ గౌడ్, చంద్ర శేఖర్, శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ స్థలం కబ్జా



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప101బ్లాక్ వద్ద గత కొంతకాలంగా స్థలంగా వివాదంగా మారిన ఈ స్థలాన్ని ఎట్టకేలకు ప్రభుత్వం ఇచ్చిన 59 జీవో ఆధారంగా సదరు వ్యక్తి సానుకూలంగా చేసుకొని ఇటీవల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. దీనిపై గతంలో అనేక ఫిర్యాదులు, కూల్చడంలు జరిగిన విషయం ప్రజలందరికీ విధితమే. ఈ నేపథ్యంలో శుక్రవారం అక్రమ నిర్మాణంలో భాగంగా జి ప్లస్ టు అనుమతులు తీసుకొని అదనపు ఫ్లోర్లు నిర్మించడమే కాకుండా ప్రక్కనున్న 15 సంవత్సరముల కాలంగా ఉన్న బస్టాండ్‌ను సైతం తొలగించి అట్టి స్థలం కూడా కబ్జా చేస్తుండడంతో స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పనితీరుపై శుక్రవారం పార్టీలకతీతంగా బైటాయించి ఆందోళనతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి అక్రమ బస్ స్టాండ్ నిర్మాణాన్ని ఆపివేసి నియంత్రించాలని, ఆయన నిర్మించే స్థలమే, పక్కనున్న స్థలంలో, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించడమే కాకుండా ఆపై బస్టాండ్ స్థలం కబ్జా చేసేందుకు యత్నించ డం ఎంతవరకు సభవని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనంత రం కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లి అధికారులకు ఫిర్యాదు చేశారు.

బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.
నవతెలంగాణ-దుండిగల్



పెట్ టెలిమెడిసిన్ సర్వీస్‌ను ప్రారంభించిన వెట్ బీస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

పెంపుడు జంతువుల ఆరోగ్య సంరక్షణ రంగంలో అగ్రగామిగా ఉన్న వెట్‌బీస్‌కి వారి వినూత్నమైన పెట్ టెలిమెడిసిన్ ప్లాట్‌ఫారమ్‌ను బంజారాహిల్స్‌లోని వెట్ బీస్ క్లినిక్‌లో ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాగ్ ట్రైనింగ్ సర్వీస్ సంస్థ కమాండో కెన్నెల్స్ ఎండీ ఫిలిప్ బట్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వెట్ బీస్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ వెట్ బీస్ పెట్ టెలిమెడిసిన్ జంతు ఆరోగ్య సంరక్షణ ప్రపంచంలో గణనీయమైన పురోగతిని సూచిస్తుందన్నారు. పెంపుడు జంతువుల యజమానులు వత్తిపరమైన పశువైద్య సలహాలు, సంరక్షణను వారి గృహాల నుంచి పొందేందుకు వీలు కల్పిస్తుందన్నారు. సౌకర్యవంతమైన, సురక్షితమైన ఆరోగ్య సంరక్షణ ఎంపికలు గతంలో కంటే చాలా ముఖ్యమైన సమయంలో ఈ విప్లవాత్మక సేవ వస్తుందన్నారు. వెట్ బీస్ సమగ్ర డోర్‌స్టెప్ ట్రీట్‌మెంట్‌ను పరిచయం చేయడం పట్ల సంతోషిస్తున్నట్టు తెలిపారు. పెంపుడు జంతువులకు సాధ్యమైనంత ఉత్తమమైన సంరక్షణను అందించడమే తమ లక్ష్యం అన్నారు. ఈ ప్రక్రియను ఒత్తిడి లేకుండా, వారి యజమానులకు వీలైనంత సౌకర్యవంతంగా చేస్తుందన్నారు. వీడియో సంప్రదింపుల శక్తి, నైపుణ్యం గల బందంతో పెంపుడు నర్సులు, ఈ వినూత్న విధానం పెంపుడు జంతువులు, వారి కుటుంబాలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని తెలిపారు. ప్రారంభ ఆఫర్‌గా కస్టమర్లకు 10 రోజుల ఉచిత సర్వీస్ ఇస్తున్నట్టు తెలిపారు. మరిన్ని వివరాల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 080- 69330000 ను సంప్రదించాలని కోరారు.

ఎల్బీనగర్‌లో 'స్టార్ మా' సీరియల్ నటుల సందడి



నవతెలంగాణ-సిటీబ్యూరో

దసరా, బతుకమ్మ పండుగ సంబురాల్లో తెలుగు ఎంటర్‌టైన్‌మెంట్ ఛానెల్, స్టార్ మా సీరియల్ నటులు.. తమ అభిమాన ప్రేక్షకులతో కలిసి నగరంలోని వివిధ ప్రాంతాల్లో దుర్గా పూజా మండపాల వద్ద సందడి చేశారు. స్టార్ మా ప్రముఖ షో "కృష్ణ ముకుంద మురారి, మామగారు, వంటలక్క, పాపే మా జీవనజ్యోతి" సీరియల్ నటులు ఎల్బీనగర్‌లో తమ అభిమానులతో సంతోషంగా గడపటంతో పాటు చిరస్మరణీయ క్షణాలను సష్టించారు. ప్రకాశవంతంగా వెలిగిపోతున్న దుర్గా పూజా మండపాల వద్ద బతుకమ్మ ఆడుతూ, పాటలు పాడుతూ, డ్యాన్స్ చేస్తూ, సెల్ఫీలు తీసుకుంటూ, బహుమతులను అందిస్తూ, సమిష్టి స్ఫూర్తిని చాటుతూ కళాకారులు తమ అభిమానులతో ఆనందోత్సాహాలతో గడిపారు. తమ వీక్షకులతో దఢమైన బంధాన్ని పెంపొందించుకోవడానికి, ప్రతి పండుగనూ సంతోషకరమైన అనుభూతిగా మార్చడానికి స్టార్ మా కట్టుబడి ఉంది. దసరా, బతుకమ్మ వేడుకల సందర్భంగా తమ కళాకారులను ప్రేక్షకులకు మరింత చేరువ చేసేందుకు ఛానెల్ చేస్తున్న ప్రయత్నం ఐక్యత, వేడుకల సంతోషకరమైన క్షణాలను ఆనందంగా గడిపారు.

లైసెన్సింగ్ బోర్డ్ మెంబర్‌గా నేమాల బెనర్జీ నియామకం



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డు మెంబర్‌గా నేమాల బెనర్జీ నియామకం అయ్యారు. తెలంగాణ ప్రభుత్వ విద్యుత్ తనిఖీ అధికారి ఎస్.శ్రీనివాస్ రావు చేతుల మీదుగా బెనర్జీ నియామక పత్రం అందుకున్నారు. ఏండ్ల క్రితం ఎలక్ట్రికల్ లైసెన్స్ బోర్డు నెంబర్‌ల కోసం నామినేషన్ దాఖలు చేశారు. కానీ రాజకీయ ఒత్తిళ్ల వల్ల నామినేషన్ వ్యక్తిని కాకుండా, సంబంధం లేని వ్యక్తి బోర్డు నెంబర్‌గా నియమితులయ్యారు. ఇది చట్ట విరుద్ధమని, హై కోర్ట్ ఆర్డర్ ప్రకారం నేమాల బెనర్జీ సరైన వ్యక్తి అని కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. దీంతో ఎనర్జీ ప్రిన్సిపల్ సెక్రెటరీ ద్వారా ఉత్తర్వులు జారీ అయ్యాయి. రాజకీయ ఒత్తిళ్ల వల్ల సంబంధం లేని వ్యక్తులకు బోర్డును కట్టబెట్టడం వల్ల వ్యవస్థకు చెడ్డ పేరు అని కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. తెలంగాణ ఎలక్ట్రికల్ బీ గ్రేడ్ కాంట్రాక్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నేమాల బెనర్జీయే సరైన వ్యక్తి అని కోర్టు తీర్పును ఇచ్చింది. నామినేషన్ వ్యక్తి కాకుండా బీ గ్రేడ్ కాంట్రాక్టుకు సంబంధం లేని వ్యక్తిని బీ గ్రేడ్ మెంబర్‌గా నియమించడం వల్ల చాలా ఇబ్బందులకు గురయ్యామని ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ అసోసియేషన్ పేర్కొంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డు మాజీ మెంబర్ నక్క యాదగిరి, కె.మహేష్. బి.శేఖర్. వి.నరేష్, తదితరులు పాల్గొన్నారు.

సబండ వర్గాలు జరుపుకునే పండుగ బతుకమ్మ



- **జాతీయ మహిళా సమాఖ్య నియోజకవర్గ అధ్యక్షురాలు ఉజ్జిని హైమావతి**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్రంలోని సబండ వర్గాల మహిళలు సమానంగా జరుపుకునే ఏకైక గొప్ప పండుగ బతుకమ్మ అని భారత జాతీయ మహిళా సమాఖ్య కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షురాలు ఉజ్జిని హైమావతి అన్నారు. శుక్రవారం సాయంత్రం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి జగద్గిరిగుట్ట నల్లమల గిరిప్రసాద్ విజ్ఞాన కేంద్రం(సి.పి.ఐ) ఆవరణలో భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో రంగురంగు పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రపంచంలోనే పూవ్వులను పూజించే సంస్కృతి కేవలం మన తెలంగాణలోనే వుందని అది కేవలం పువ్వులను కాదు సమస్త ప్రకృతికి పండగ అని తెలిపారు. నేడు బీజేపీ మనుషులకు మనుషులకు మధ్య చిచ్చు పెట్టి తమ పబ్బం గడుపుకోవాలని చూస్తుందని విమర్శించారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టలేని నాయకులు బెటి బచావో- బేటి పడావో అని నినదిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ సిగ్గుమాలిన రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టడం సమంజసం కాదని రానున్న ఎన్నికల్లో వీళ్ళ ఆగడాలకు అడ్డుకట్ట వేయడానికి మనకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు తో తగిన బుద్ధి చెప్పాలని, మహిళా శక్తిని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి మహేశ్వరి, నాయకురాళ్లు పూజ, పద్మావతి, సత్యవతి, లక్ష్మి, ఉజ్జిని లక్ష్మి, మధుమిత, శ్యామల, రాజు, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.



చింతల్ దుర్గామాత సన్నిధిలో పూజల్లో పాల్గొన్న కమిటీ సభ్యులు..



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని శుక్రవారం శంభీపూర్ కార్యాలయంలో కలిశారు.
నవతెలంగాణ-దుండిగల్

సాంసంగ్ ఎక్స్ క్లూజివ్ షోరూం ప్రారంభం



నవతెలంగాణ - నాగోల్

రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ మున్సిపాలిటీ అత్తాపూర్‌లో వాసవీ టెక్ మార్కెటింగ్ ప్రయివేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంసంగ్ ఎక్స్ క్లూజివ్ షోరూంను శుక్రవారం ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ శ్రీనివాస్ గుప్త, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగను కలసిన నర్సింహారెడ్డి



నవతెలంగాణ - బడంగ్ పేట్

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (యం.ఆర్.పి.ఎస్) వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగను శుక్రవారం బడంగ్ పేట్ నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిగురింత నరసింహారెడ్డి కలిశారు. తర్వాత ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఎస్.సి సెల్ వైస్ ప్రెసిడెంట్ బాల్ లింగని జంగయ్య, నీరుడి శ్రీరాములు, కప్పటి అంజయ్య, పగడాల ఉమేష్ తదితరులు ఉన్నారు.

ఈ.వీ.ఎం, బ్యాలెట్ యూనిట్, వీ.వీ.ప్యాట్‌ల మొదటి ర్యాండమైజేషన్ పూర్తి



నవతెలంగాణ - సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల నిర్వహణను సమగ్రంగా నిర్వహిస్తున్నామని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. శుక్రవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం కమాండ్ కంట్రోల్ రూంలో ఎన్నికల్లో వినియోగించే ఈ.వీ.ఎంలు, బ్యాలెట్ యూనిట్, వీ.వీ.ప్యాట్‌ల మొదటి ర్యాండమైజేషన్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధులు, డిప్యూటీ డీ.ఈ.ఓ అనుదీప్ దురిశెట్టి సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శంకరయ్య, జాయింట్ కమిషనర్ మంగతాయారు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయం



● మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - మీర్ పేట్

ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ హైట్రిక్ విజయం సాధించడం ఖాయమని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ వార్డు కార్పొరేటర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో జనప్రియ కాలనీకి చెందిన బీజేపీ కంటెస్టెంట్ ఎంపీటీసీ పద్మ నాగ భూషణం తన కార్యకర్తలతో శుక్రవారం మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందని తెలిపారు. అందుకే ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నార న్నారు. ఏ రాష్ట్రంలో జరగనంత అభివృద్ధి తెలంగాణలో జరిగిందని..అందుకే మూడోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయ మని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కార్పొ రేటర్ ఇంద్రావత్ రవి నాయక్ పాల్గొన్నారు.

కారెక్కిన స్వతంత్ర కార్పొరేటర్ కొంద్రు గౌరి శంకర్

నవతెలంగాణ - మీర్ పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ స్వతంత్ర కార్పొరేటర్ కొంద్రు గౌరి శంకర్ తన అనుచరులతో కలిసి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఆకర్షితులై పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి..అభివృద్ధిని కొనసాగిద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి, మరోసారి ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కార్పొరేటర్ గౌరీ శంకర్ మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి సబితా ఇంద్రా రెడ్డి పనితీరును చూసి తాను బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. వేలాది కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి.. అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తూ మంత్రి అందరీ ఆదరాభిమానాలు పొందుతున్నారని కొనియాడారు. అనంతరం బీజేపీ ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ కేతరాజు సాయినాథ్ సైతం మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేశారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీపులాల్ చౌహాన్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు పద్మా రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌పై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం



● డీసీసీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి

నవతెలంగాణ - మీర్ పేట్

ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై సంపూర్ణ విశ్వాసం ఉందని, వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయమని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ పరిధిలోని జిల్లెలగూడ అంబేద్కర్ నగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ.. తెలంగాణ ప్రజల బతుకులు మార్చేందుకు ఆరు గ్యారెంటీ పథకాలను ప్రకటించారని కొనియాడారు. ఈ పథకాలు ప్రజల్లోకి బలంగా వెళ్లాయన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ మున్సిపల్ అధ్యక్షులు సామిడి గోపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కందెల బాబు, కార్పొరేటర్లు చల్లా బాల్ రెడ్డి, సిద్దాల శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు దేవగొని కృష్ణ, జిల్లా జనరల్ సెక్రెటరీ ఎరుకల వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ నిమ్మల వెంకటేష్ గౌడ్, మాజీ వార్డు మెంబర్ కీసర యాదిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎన్‌డీపీ నాలా పనుల పరిశీలన



నవతెలంగాణ - సంతోష్ నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని పద్మ నగర్ కాలనీలో చేపట్టిన ఎస్ఎన్‌డీపీ నాలా నిర్మాణ పనులను శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనుల్లో వేగం పెంచి..సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. సీవరేజ్ లైన్లు, కేబుల్స్ లైన్స్, తాగునీటి పైపులైన్‌లను నాలా మధ్యలో లేకుండా నాలా స్లాబ్ కిందనుండి వేయాలన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కోరారు. ఈ పరిశీలనలో కాంట్రాక్టర్ ప్రతాప్ రెడ్డి, బీజేపీ చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక రుగ్మతలతో యువత భవిష్యత్ నిర్వీర్యం



నవతెలంగాణ - ధూల్ పేట్

సామాజిక రుగ్మతలతో యువత బంగారు భవిష్యత్ నిర్వీర్యమవుతోందని జమాఅతె ఇస్లామీహింద్ స్టేట్ సెక్రటరీ ఖతీజా మెహవీన్ అన్నారు. గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ (జి.ఐ.వో) చేపట్టిన 'నీ ఉజ్వల భవిష్యత్‌కు నీవే బాట వేసుకో' ప్రచార ఉద్యమాన్ని ఆమె శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిర్వీర్యమవుతున్న మన యువతరాన్ని చెడు వ్యసనాల నుండి కాపాడుకోవాలన్నారు. ఈ ప్రచార ఉద్యమంలో భాగంగా కాలేజీలు, యూనివర్శిటీల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సవాళ్లపై దిశానిర్దేశం చేసే పలు కార్యక్రమాలు చేపట్టనున్నారని జీఐవో స్టేట్ ప్రెసిడెంట్ మసీరా ఫిర్దౌస్ తెలిపారు. కాలేజీల్లో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, డ్రగ్స్ లాంటి రుగ్మతుల నుండి యువతరాన్ని కాపాడుకోవడం సామాజిక బాధ్యత అని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జీఐవో స్టేట్ సెక్రెటరీ ఖన్సా సదఫ్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న పలువురు నాయకులు



నవతెలంగాణ- సంతోష్ నగర్

మలక్ పేట్ నియోజకవర్గం సైదాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ దాసరి శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ పూజలో ఆలయం కమిటీ సభ్యులు యశ్వంత్, బాబురావు, మల్లేష్, ప్రవీణ్, శేఖర్, అమర్, యాదగిరి, శశిధర్ రెడ్డి, సి.అమరేందర్, మధుకర్, జ్ఞానేశ్వర్, గిరిధర్, అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పూజలు చేయాలి



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భక్తులందరూ భక్తిశ్రద్ధలతో పూజలు చేయాలని వాణి నగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు పి విశాల్ అన్నారు. యాకుత్‌పురా నియోజకవర్గం ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని వివిధ ఆలయాలతోపాటు మండపాలల్లో కొలువుదీరిన అమ్మవార్లు..ఐదో రోజైన శుక్రవారం ప్రత్యేక అలంకరణల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఫణీంద్ర, ఉమాదేవి, అనిల్, కృష్ణ, పూజ, యు. సరిత గుప్త కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నపూర్ణ పూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, పెద్దలు పాల్గొన్నారు.

ప్రజలు ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి



నేటి ఆధునిక ప్రపంచంలో ప్రజలు ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని శ్రీరామ్ సేనా యూత్ అసోసియేషన్ కోరింది. రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని యాదగిరి నగర్‌లో శ్రీరామ్ సేనా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యన్. దినేష్ గౌడ్, జె. సురేష్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రవీణ్, శ్రీను, కృష్ణ, అంజి బాబు, శ్రవణ్, సంతోష్, రవి సెట్, చంద్రశేఖర్, మహేందర్ రెడ్డి, రామ, రజిత, హారిక, స్వాతి, సరిత, యన్. దినేష్ గౌడ్ కుటుంబ సభ్యులు, జ్ఞానేశ్వర్, రాజు, శ్రవణ్, సంతోష్, అంజి ు పాల్గొన్నారు.

నవతెలంగాణ - నాగోల్



నాగోల్, కొత్తపేట, కొంపల్లీలలో జరిగిన బతుకమ్మ సంబరాలు, దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో శుక్రవారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, టూరిజం మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గుప్తను శాలువాతో సన్మానించారు.

నవతెలంగాణ- బడంగ్‌పేట్



మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీలోని శ్రీరామ్ కాలనీలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారికి శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు కపిల్ గౌడ్, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, ప్రజాప్రతినిధులు శ్రీధర్ గౌడ్, నాయకులు శాంతకుమార్, గొరిగె మల్లేశ్, సంతోష్, హరికృష్ణ, బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, రాహుల్, వికాస్, లక్ష్మణ్ పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

జీఎస్ఐ ఎంప్లాయిస్ సంఘం ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ - నాగోల్



నాగోలు డివిజన్ బండ్లగూడలోని జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా కార్యాలయంలో శుక్రవారం జీఎస్ఐ ఎంప్లాయిస్ సంఘం ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని మల్టీపర్పస్ హాల్లో మహా పూజ, యజ్ఞాలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డైరెక్టర్ జనరల్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ సిహెచ్ వెంకటేశ్వరరావు, జీఎస్ఐ సంస్థ అధికారులు హర్మోహన్ మిత్ర, తారకేశ్వరరావు, జీఎస్ఐ ఉద్యోగుల సంఘం నాయకులు ఆదర్శ మహేష్, మధిర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్‌లోని వేణుగోపాల స్వామి దేవాలయ ఆవరణంలో



ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారిని శుక్రవారం కంటెస్టెంట్ ఎమ్మెల్యే, పీసీసీ కార్యదర్శి ఎల్మెటి అమరేందర్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగేటి మధుసూదన్ రెడ్డి, ప్రేమ్ కుమార్, కొండల్, చిన్న, మున్నా, నాగరాజ శర్మ, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చైతన్యపురి

చైతన్యపురి డివిజన్ పరిధిలోని ప్రబాత్ నగర్, మారుతి నగర్, ఇంద్రా నగర్, ద్వారక పురం, పలు కాలనీలో నెలకొల్పిన దుర్గామాతకు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజలకు చైతన్యపురి కార్పొరేటర్ రంగా నర్సింహ గుప్త హాజరయ్యారు. అనంతరం డివిజన్లలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్, శంకర్, వినోద్ యాదవ్ ఉన్నారు.



వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో

సామూహిక విశేష కుంకుమార్చన



నవతెలంగాణ- వనస్థలిపురం



వనస్థలిపురంలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు 6వ రోజు అంగరంగ వైభవంగా జరిగాయి. శుక్రవారం ఉదయం 5 గంటలకు మంగళ వాయిద్యాలు, సుప్రభాత సేవ, తిరువారాధన, సహస్ర నామార్చన, స్వర్ణ పుష్పార్చన ఉత్సవమూర్తులకు అభిషేకం, సరస్వతి హెూమం, హంస వాహనంపై స్వామి తిరు వీధి ఉత్సవం, శ్రీ పద్మావతి అమ్మవారి సన్నిధిలో సామూహిక విశేష కుంకుమార్చన, శ్రీవారి కళ్యాణ మహెూత్సవం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం గజవాహనంపై తిరువీధి ఉత్సవం, యాగశాల నందు మహాలక్ష్మి హెూమం, రాత్రి 9:30 గంటలకు పవళింపు సేవ తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను వేద పండితుల నేతృత్వంలో కన్నుల పండువగా ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో ఆలయ కమిటీ చైర్మన్ కే. లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి పి.సత్యనారాయణ, కో- చైర్మన్ కేఎల్ గణపతి, వైస్ చైర్మన్లు జగదీష్ కుమార్, పాపారావు, కే .సత్తయ్య, కోశాధికారి కే. శ్రీధర్, సంయుక్త కార్యదర్శి పి. శ్యామల, సహాయ కోశాధికారి కే. రామలక్ష్మి, సాంబశివరావు, సునీల్ కుమార్ గౌడ్, వెంకటేశ్వరరావు, రమేష్ బాబు, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు గోషామహల్ స్టేడియంలో పోలీస్ ఫ్లాగ్ డే

నవతెలంగాణ-సిటీబ్యూరో

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం గోషామహల్ స్టేడియంలో పోలీస్ ఫ్లాగ్ డేను నిర్వహిస్తున్నారు. ఉదయం 8.45 గంటలకు ప్రారంభమయ్యే ఫ్లాగ్ డేకు డీజీపీ అంజనీ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమర పోలీసులకు నివాళులు అర్పిస్తారు. సీనియర్ పోలీస్ అధికారులు, పదవీ విరమణ పొందిన పోలీసాధికారులు, పోలీసు అమరుల కుటుంబాలు ఈ కార్యక్రమంలో పాల్గొంటాయి.

'సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం'



నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్ గూడ గ్రామం 2వ డివిజన్‌కు చెందిన సాంబశివరావు ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్‌లో చేరాడు. ఈ విషయాన్ని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంరెడ్డి మంత్రి సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి సీఎం సహాయ నిధి నుండి రూ.40 వేల చెక్కును బాధిత కుటుంబానికి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదతరులు పాల్గొన్నారు.

అక్షయ ట్రస్ట్ అన్నప్రసాదశాల మొదటి అంతస్తు ప్రారంభం




నవతెలంగాణ - చైతన్యపురి

శ్రీభాష్యకార సిద్ధాంత పీఠాధిపతులు త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి శుక్రవారం అష్టలక్ష్మి దేవాలయం అక్షయ ట్రస్ట్ అన్నప్రసాదశాల మొదటి అంతస్తును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సోమ సురేష్, ఫౌండర్ చైర్మన్ గౌరీ శెట్టి చంద్ర శేఖర్, ప్రధాన కార్యదర్శి గంప జగన్, కోశాధికారి అయిత అంజయ్య, అక్షయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మ్యాడం సుధాకర్ గుప్త, చిలుక ఉపేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
36
హైదరాబాద్
HMDA
శనివారం | అక్టోబర్ 21, 2023 | www.navatelangana.com

సీఎం ఓఎస్‌డీనీ వదలని సైబర్ నేరస్తులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

సీఎం ఓఎస్‌డీని సైబర్ నేరస్తులు వదలలేదు. సీఎం క్యాంపు కార్యాలయంలో ఓఎస్‌డీగా పనిచేస్తున్న శ్రీధర్ దేస్పాండే హెల్ప్‌లైన్ కోసం గూగుల్‌లో సర్చ్ చేశారు. అయితే అదే సమయంలో అపరిచితుల నుంచి ఓ లింక్ రావడంతో దాన్ని క్లిక్ చేశారు. దాంతో రూ.7లక్షలను సైబర్ నేరస్తులు ట్రాన్స్‌ఫర్ చేసుకున్నారు. గుర్తించిన శ్రీధర్ రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసునమోదు చేసుకున్న పోలీసులు అన్నికోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు.

ప్రవల్లిక కేసు నిందితుడు కోర్టులో హాజరు

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ప్రవల్లిక ఆత్మహత్య కేసులో నిందితుడు శివరాం రాథోడ్ శుక్రవారం కోర్టులో లొంగిపోయాడు. శివరాంను అరెస్టు చేయవద్దని నాంపల్లి కోర్టును నుంచి శివరామ్ అడ్వకేట్ అనుమతులు తీసుకున్నారు. ఈ మేరకు అడ్వకేట్ చీఫ్ జస్టిస్‌ను కలిసి కేసు పూర్తి వివరాలు నాంపల్లి కోర్టు కు తెలియజేశామని శివ రామ్ రాథోడ్ న్యాయవాది చెప్పారు. శివ రామ్ రాథోడ్ పై నేరారోపణ అభియోగాలు లేనందున జ్యుడిషియల్ రిమాండ్ పిటిషన్ కొట్టేసినట్టు చెప్పారని న్యాయవాది చెప్పారు. అనంతరం శివరాంను నాంపల్లి కోర్టు నుంచి నేరుగా చిక్కడపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారని శివరాం బాబాయ్ మీడియాకు తెలిపారు. వరంగల్ జిల్లా చిక్కాజీపల్లికి చెందిన ప్రవల్లిక హైదరాబాద్‌లోని చిక్కడపల్లిలోని హాస్టల్ గదిలో ఈ నెల 13న ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలీసులు దర్యాప్తు చేయడంతో శివరాం రాథోడ్ వ్యవహారం వెలుగుచూసింది. దాంతో నిందితుడిపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

షార్ట్ సర్క్యూట్‌తో బాయ్స్ హాస్టల్‌లో అగ్ని ప్రమాదం

- విద్యార్థులు దసరా సెలవులకు వెళ్లడంతో తప్పిన పెను ప్రమాదం
- ఇరుకు గదుల్లో ఎక్కువ మొత్తం సామాన్లు పెట్టడం వల్ల ఎగసిపడ్డ మంటలు
- విద్యార్థుల సర్టిఫికెట్లు, బట్టలు, ల్యాప్ టాప్ లు అగ్నికి ఆహుతి

నవతెలంగాణ-హిమాయత్ నగర్

నారాయ ణగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొగ్గులకుంట కామినేని హాస్పిటల్ ఎదురుగా ఉన్న శ్రీనివాస బాయ్స్ హాస్టల్ లో శుక్రవారం షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ మేరకు స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది రెండు ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపు చేశారు.హాస్టల్ లో ఉన్న ఎనిమిది మంది యువకులను రెస్క్యూ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ డిస్ట్రిక్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సాయంత్రం 6:40 గంటల సమయంలో రెండంతస్తుల భవనంలో అగ్నిప్రమాదం సంభవించినట్లు సమాచారం వచ్చిందని తెలిసి సకాలంలో ఘటన స్థలానికి చేరుకుని, మంటలను అదుపు చేశామన్నారు. మామూలు సమయంలో 30 మంది వరకు ఈ హాస్టల్‌లో ఉంటారని, దసరా సెలవులు కావడంతో చాలా మంది ఊర్లకు వెళ్లినట్లు వివరించారు. ఇరుకు గదుల్లో ఎక్కువ సామాన్లు పెట్టడం వల్ల మంటలు వేగంగా వ్యాపించా యన్నారు.రెసిడెన్షియల్ బిల్డింగ్ లో హాస్టల్ ను నడుపుతూ ఎలాంటి ఫైర్ సేఫ్టీ పాటించని బిల్డింగ్ యజమానికి నోటీసులు ఇస్తామన్నారు. ఈ బిల్డింగ్ రెండో అంతస్తులో మొదట మంటలు వ్యాపించాయని, అవి మొదటి అంతస్తుకు చేరుకున్నట్లు తెలిపారు. మొదటి అంతస్తులో కిచెన్ లో గ్యాస్ సిలిండర్లు ఉన్నాయని, అక్కడి వరకు మంటలు వ్యాపించి ఉంటే పెను ప్రమాదం సంభవించేదని పేర్కొ న్నారు. ఈ ప్రమాదంలో కొంత మంది యువకుల సర్టిఫికెట్లు అగ్నికి ఆహుతయ్యాయని తెలిపారు.

ఈ ప్రమాదంలో తమ సర్టిఫికేట్లు, బట్టలు, ల్యాప్ టాప్ లు ప్రమాదంలో కాలి బూడిద య్యాయని హాస్టల్ లో ఉండే యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. సమీపంలోని కామినేని హాస్పిటల్ లో పని చేసే ఓ యువకుడు వేతనం పడటంతో డబ్బులు హాస్టల్‌లో పెట్టి వచ్చానని, ఊరికి వెళ్లేందుకు సిద్ధమవుతుండగా ఈ ప్రమాదం సంభవించిందని కన్నీరు పెట్టుకున్నాడు. ప్రమాదం విషయం తెలుసుకున్న కామినేని ఆసుపత్రి సీఓఓ ఐజాక్, వైద్య బృందం, వైద్య సేవల నిమిత్తం అంబులెన్స్ ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు.

ఎల్‌బీనగర్‌లో రూ. 2,33,000 పట్టివేత

నవతెలంగాణ-హాయత్ నగర్

ఎన్నికల కోడ్ అమలులో ఉన్న తరుణంలో ఎల్‌బీ నగర్ పోలీసులు చేస్తున్న వాహనాల తనిఖీల్లో భాగంగా శుక్రవారం ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కుంభం దుర్గారాజు అనే వ్యక్తి నుంచి రూ. 1,32,000,.ఈశ్వర్ సింగ్ అనే వ్యక్తి నుంచి రూ. 1,01,000,నగదు పట్టుకున్నారు. మొత్తం రెండు లక్షల ముప్పై మూడు వేల రూపాయలు అని, వాటిని సీజ్ చేశాయని ఎల్‌బీనగర్ పోలీసులు తెలిపారు.

"జీవితంలో సాహసోపేతంగా ఉండు గెలిస్తే ఓ నాయకుడు అవుతావు
ఓడితే మరొకరికి మార్గదర్శివి అవుతావు."



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 61,530	5	770
22 క్యారెట్లు	- 56,400	5	700
కిలో వెండి	- 77,500	---	----



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 94
రిటైల్ (లైవ్)	రూ. 116
స్కిన్‌తో	రూ. 168
స్కిన్‌లెస్	రూ. 191

వృత్తిరక్షణ ఉద్యమాలను బలోపేతం చేద్దాం..

- ఉపాధి, సంక్షేమం, సామాజిక న్యాయం లక్ష్యంగా ముందుకు
- గీత కార్మిక సంఘం 66 ఏండ్ల ప్రస్థానంలో త్యాగాలెన్నో..
- కేజీకేఎస్ ఉత్సవాల్లో పలువురు వక్తలు
- ఆటపాటలతో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ఆకట్టుకున్న సర్వాయి పాపన్న చిత్ర ప్రదర్శన

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గీత వృత్తిదారుల బతుకు బాధలన్నింటిని ఒడిసిపట్టి, పోరాట నినాదాలకు రూపమిచ్చిన సంఘం కల్లుగీత కార్మిక సంఘం(కేజీకేఎస్). పాలకుల నిర్లక్ష్యం, పెత్తందార్ల దాష్టీకంపై అది అలుపెరగని పోరాటాలు చేసింది. కార్మికుల కష్టాలు, వృత్తి రక్షణ కోసం రాజీలేని రణం నడిపింది. ఎన్నో త్యాగాలు చేసింది. ఈ క్రమంలో అమరులైన వారెందరో..వారందరికీ వందనాలంటూ సభికులు నినాదాలు చేశారు. కల్లుగీత కార్మిక సంఘానికి 66ఏండ్లు నిండిన సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కేజీకేఎస్ ఆధ్వర్యంలో సాంస్కృతికోత్సవాలను నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఒకరికొకరు అలాయ్‌బలాయ్ తీసుకున్నారు. గీత వృత్తి రక్షణకోసం ఉద్యమిస్తామంటూ నినాదాలు చేశారు. మోకు, ముస్తాదుతో వచ్చిన కొందరు కార్మికులు వృత్తి కష్టాలను వెళ్లబోసుకున్నారు. కళాకారులు ఆటపాటలతో అదరగొట్టారు. గీత వృత్తిలో కార్మికుడి వెతల్ని కైకట్టి పాడారు. ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. నీరా, తాటి, ఈత ఉత్పత్తులు, స్వచ్ఛమైన కల్లు, సేఫ్టీ మోకు, ఆకర్షణీయంగా నిలిచాయి. గీత వృత్తికోసం పాటుపడిన పెద్దలనూ, వివిధ సంఘాల నేతలను సభలో సత్కరించారు. 'అమరులను యాది చేసుకుందాం.. హక్కులను సాధించుకుందాం'మంటూ పెద్దపెట్టున నినదించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న వీరోచిత పోరాట చరిత్రను వివరించే చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేశారు. చిత్రకారుడు భాస్కర్ కుంచెతో రూపుదిద్దిన ఈ ఎగ్జిబిషన్ సభికులను విశేషంగా ఆకట్టుకున్నది.సంఘం అధ్యక్షులు ఎంవీ రమణ అధ్యక్షతన ఈ సభ జరిగింది. పలువురు వక్తలు మాట్లాడారు. కేజీకేఎస్ పోరాటాలను మననం చేసుకున్నారు. సంఘాన్ని నడిపిస్తున్న నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమణ



మాట్లాడుతూ 1957 అక్టోబర్ 19,20 తేదీల్లో తమ సంఘం మొదటి రాష్ట్ర మహాసభ మహబూబాబాద్ జిల్లా గార్లలో జరిగిందని తెలిపారు. బొమ్మగాని ధర్మభిక్షం, ఎస్ఆర్ దాట్ల నాయకత్వంలో గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై అది ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించిందన్నారు. అనేక హక్కులు సాధించిందని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజకీయ పార్టీల కతీతంగా గీత కార్మికులను సమీకరించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మెన్ బాలగోని బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ నాడు సంఘం నాయకులు వేలం పాటల విధానానికి వ్యతిరేకంగా పోరాడి సొసైటీలను ఏర్పాటుకు ఒత్తిడి తెచ్చారని గుర్తుచేశారు. మహిపూజ్ చట్టాన్ని రద్దు చేయించి, చెట్టుపై హక్కు గీత కార్మికులకే కల్పించారన్నారు. వారి త్యాగం మరువలేనిదన్నారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలకు పాట ఆయుధంగా పనిచేస్తుందన్నారు. కళల ద్వారా ప్రజా చైతన్యం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆయిలి వెంకన్న గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చింతల మల్లేశం గౌడ్, సుప్రజ హాస్పిటల్ ఎండి శిగ విజయ్ కుమార్ గౌడ్, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు, కేజీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి వెంకట నరసయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు యం. కృష్ణ స్వామి గౌడ్, బోయపల్లి సుధాకర్ గౌడ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్లు గౌనీ వెంకన్న, బాల్నే వెంకట మల్లయ్య, ఎస్ రమేష్ గౌడ్, గాలి అంజయ్య, పామను గుల్ల అచ్చాలు రాష్ట్ర కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు, రాగిరి కృష్ణయ్య, అబ్బ గాని బిక్షం ,అంతటి అశోక్ కొండ వెంకన్న, రాచకొండ వెంకట్ గౌడ్, కుర్ర ఉప్పలయ్య, కంకటి రాజన్న,యమగని ఎంకన్న తండా రాముడు డొంకెల రామన్న ,బబ్బూరి ఉప్పలయ్య, గౌని సాంబయ్య ,మెరుగు వీరస్వామి, తాళ్లపల్లి నరసయ్య, నడిమింటి ఆశన్న గౌడ్, గడ్డమీద జంగన్న గౌడ్, అంబాల శ్రీనివాస్ గౌడ్, భీమ గాని చంద్రయ్య, మాటూరి బాలరాజు గౌడ్, గుణగంటి మోహన్ బుర్ర శ్రీనివాస్, బండి కుమార్, కప్పల లింగం, సట్ల ప్రభాకర్ ,కొండ అన్నపూర్ణ, ఎం స్వర్ణ, బొడ పట్ల జయమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

అధిక వడ్డీ రేట్లు కొనసాగుతాయ్..

- ఎంతకాలమో చెప్పలేము
- ఆహార ద్రవ్యోల్బణంలో అనిశ్చితి : ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్



న్యూఢిల్లీ/వాషింగ్టన్: రుణ గ్రహీతలు హెచ్చు వడ్డీ రేట్లను మరికొంత కాలం భరించాల్సిందే. అధిక వడ్డీ రేట్లు ఎంత కాలం కొనసాగుతాయో చెప్పలేమని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన ఓ సమావేశంలో దాస్ మాట్లాడుతూ.. కొంతకాలం వడ్డీ రేట్లు ఇదే స్థాయిలో కొనసాగుతాయన్నారు. ప్రస్తుత ఆర్థిక విధాన రూపకల్పన సంక్లిష్టంగా మారిందన్నారు. 2023లో ఇప్పటివరకు పాలసీ రేట్లపై ఆర్బీఐ విరామం కొనసాగించిందన్నారు. భౌగోళిక రాజకీయ అనిశ్చిత పరిస్థితుల వల్ల ద్రవ్యోల్బణం కట్టడికి కేంద్ర బ్యాంకులన్నీ వడ్డీ రేట్లు పెంచాయన్నారు. ఈ క్రమంలో ఆర్బీఐ సైతం 2022 మే నెల నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి వరకు వరుసగా వడ్డీ రేట్లను పెంచుతూ రెపోరేటును దాదాపు 250 బేసిస్ పాయింట్ల (2.5 శాతం) మేర హెచ్చించింది. ఇప్పటికే రెపో రేటు 6.50 శాతానికి చేరింది. ఈ రుణ రేట్లు ఎంతకాలం స్థిరంగా ఉంటాయో అప్పుడే చెప్పలేమని, కాలమే దానికి సమాధానం చెప్పొచ్చని శక్తికాంత అన్నారు.

ప్రపంచ వృద్ధిలో మందగమనం, ద్రవ్యోల్బణం వంటి సవాళ్లు ఉన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉందన్నారు. ఆహార ద్రవ్యోల్బణంలో అనిశ్చితి నెలకొందన్నారు. ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆర్బీఐతో సహా సెంట్రల్ బ్యాంకులు ఆర్థిక స్థిరత్వాని కాపాడుకోవడంలో బాధ్యత వహించాలన్నారు. ముడి చమురు ధర పెరుగుదల, బాండ్ల రాబడి పెరగడం వంటి తాజా సవాళ్లు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కలవరపెడుతున్నాయని దాస్ అన్నారు. ఎటువంటి విపత్కర పరిస్థితుల్లో అయినా బ్యాంకులు కనీస మూలధన అవసరాలను తీర్చగల సామర్థ్యం కలిగి ఉన్నాయన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం వృద్ధి చోటు చేసుకోవచ్చని అంచనా వేశారు. రూ.10వేల కోట్ల విలువైన రూ.2వేల నోట్లు వెనక్కి రావాల్సి ఉందని అన్నారు. ప్రస్తుతం 19 ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లో రూ.2వేల నోట్లను స్వీకరిస్తున్నారు.

రేట్ల పెంపు తప్పదు : యూఎస్ ఫెడ్ చైర్మెన్

ప్రస్తుతం నెలకొన్న అంతర్జాతీయ క్లిష్ట పరిస్థితుల నేపథ్యంలో వడ్డీ రేట్లను మరింత పెంచాల్సి ఉంటుందని అమెరికా ఫెడ్ రిజర్వ్ చైర్మెన్ జెరోమ్ పావెల్ అన్నారు. బలమైన ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకు రేట్ల పెంపు ఉంటుందన్నారు. ముఖ్యంగా ద్రవ్యోల్బణ కట్టడికి ఈ చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం కావాల్సి ఉందన్నారు. ఇందుకోసం భవిష్యత్తులో వడ్డీరేట్లు పెంచక తప్పదన్నారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టినా ఇంకా ఆందోళనకర స్థాయిలోనే కొనసాగుతుందన్నారు. ద్రవ్యోల్బణం రెండు శాతానికి పడిపోయేంత వరకు వడ్డీరేట్లు పెంచే అవకాశం ఉందన్నారు.

ఐడిబిఐ బ్యాంక్‌కు అసోచామ్ అవార్డులు

IDBI BANK

న్యూఢిల్లీ: ప్రముఖ పారిశ్రామికవేత్తల సంఘం అసోచామ్ తన 18వ వార్షిక బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సెక్టార్ లెండింగ్ సదస్సు అండ్ అవార్డుల కార్యక్రమంలో ఐడిబిఐ బ్యాంక్‌కు మూడు అవార్డులు దక్కాయి. బ్యాంక్ మిడ్ సైజ్ బ్యాంక్ విభాగంలో "బెస్ట్ డిజిటల్ ఇనిషియేటివ్స్"లో విజేతగా మరియు "బెస్ట్ రిస్క్ అండ్ సైబర్ సెక్యూరిటీ ఇనిషియేటివ్స్", "బెస్ట్ ప్రొడక్ట్/సర్వీస్ ఇన్నోవేషన్"లో అవార్డులు అందుకున్నట్లు ఐడిబిఐ బ్యాంక్ వెల్లడించింది. ఈ అవార్డులను రిజర్వు బ్యాంకు మాజీ డిప్యూటీ గవర్నర్ ఎస్ఎస్ విశ్వనాథన్, అసోచామ్ అధ్యక్షుడు జి రాజ్‌కిరణ్ రాయ్ సమక్షంలో ఆర్‌బిఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అజయ్ కుమార్ చౌదరి నుంచి ఐడిబిఐ బ్యాంక్ డిఎండి సురేష్ ఖతన్‌హార్‌కు అందజేశారని తెలిపింది.

బాదంపప్పుల చక్కదనంతో మీ నవరాత్రికి ఆరోగ్యకరమైన ట్విస్ట్ ఇవ్వండి!

నవతెలంగాణ - హైదరాబాద్

నృత్యం, భక్తి, ఆహ్లాదకరమైన రంగుల పండుగ, నవరాత్రి. భారతీయ క్యాలెండర్లో అత్యంత పవిత్రమైన పండుగల్లో ఇది ఒకటి. మీ నవరాత్రికి బాదం ప ప్పుల చక్కదనంతో.. ఆరోగ్యకరమైన ట్విస్ట్ ఇవ్వండి. ఈ సందర్భంగా బాలీవుడ్ సెలబ్రిటీ, నటి, సోహాఅలీ ఖాన్ వెల్లడిస్తూ.. నవరాత్రి



ఉపవాస కాలంలో, అల్పాహారం ప్రాముఖ్యతను అతిగా చెప్పలేమన్నారు. బాదంపప్పులు ఆహారంలో చక్కటి పోషకాలుగా ఉంటాయన్నారు. భోజనంలో బాదంపప్పును చేరుస్తుంటానన్నారు. న్యూట్రీషన్ అండ్ వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి మాట్లాడుతూ... నవరాత్రి పండుగ సమతుల్య ఆహారాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. మీ నవరాత్రి ఆహారంలో బాదంపప్పును చేర్చడం వల్ల సంతోషకరమైన క్రంచు జోడించడమే కాకుండా అవసరమైన పోషకాలను కూడా అందిస్తుందన్నారు. మాక్స్ హెల్త్కేర్-ఢిల్లీ, రీజనల్ హెడ్-డైటెటిక్స్, రితికా సమద్దర్ మాట్లాడుతూ... మాంసకృత్తులు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, విటమిన్లు, ఖనిజాల అద్భుతమైన కలయికతో, బాదం రుచి, పోషకాహారం రెండింటినీ అందించే సంపూర్ణ అల్పాహార అనుభవాన్ని అందిస్తుందన్నారు. పోషకాహార నిపుణుడు, డాక్టర్ రోహిణి పాటిల్ ఎంబీబీఎస్ మాట్లాడుతూ... మిఠాయిలు, స్నాక్స్ నవరాత్రిలో అంతర్భాగమన్నారు. పొడి, కాల్చిన లేదా తేలికగా సాల్టెడ్ బాదం ఆరోగ్యానికి మంచిదన్నారు. ఫిటెనెస్ నిపుణులు అండ్ సెలబ్రిటీ మాస్టర్ ఇన్స్ట్రక్టర్ యాస్మిన్ కరాచీవాలా మాట్లాడుతూ... నవరాత్రి సమయంలో స్వీట్లు, స్నాక్స్ ఇతర పండుగల మాదిరిగానే ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటాయన్నారు. ఒక తెలివైన వ్యూహం ఏమిటంటే డ్రైఫ్రూట్స్ లేదా బాదం వంటి గింజలు వంటి ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాల వైపు మారడమన్నారు. ఆయుర్వేద నిపుణుడు డాక్టర్ మధుమిత కృష్ణన్ మాట్లాడుతూ... ఆయుర్వేద సూత్రాల ప్రకారం సాత్విక ఆహారంలో విలువైన భాగంగా బాదం పరిగణించ బడుతుందన్నారు. నానబెట్టిన లేదా పచ్చి బాదం వినియోగం దీర్ఘకాలిక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందన్నారు.

ఎయిర్‌టెల్ ఎక్స్‌ట్రీమ్ ప్లేకు 50 లక్షల చందాదారులు

గూర్‌గావ్ : ప్రముఖ టెలికమ్యూనికేషన్స్ సర్వీస్ ప్రొవైడర్ భారతి ఎయిర్‌టెల్ తన వీడియో స్ట్రీమింగ్ సర్వీస్ అయిన ఎయిర్‌టెల్ ఎక్స్‌ట్రీమ్ ప్లే 50 లక్షల చెల్లింపు చందాదారుల మైలురాయికి చేరినట్లు తెలిపింది. తమ సంస్థ ఓటిటి కంటెంట్‌ని ఒకే యాప్‌లో సమగ్రంగా అందిస్తోందని పేర్కొంది. 20 కంటెంట్ భాగస్వాములకు సంబంధించి కనీస రీఛార్జ్ రూ. 148తో 40వేల పైగా టైటిల్స్, షోలను చూడవచ్చని పేర్కొంది.

పాలస్తీనా రచయితల గొంతు నొక్కేస్తున్నారు !

ప్రపంచవ్యాప్తంగా 1300 మందికిపైగా రచయితలు, ప్రచురణకర్తల నిరసన

- మద్దతు లేఖపై సంతకాలు

న్యూఢిల్లీ : రచయిత ఆదానియా షిబ్లితో సహా పాలస్తీనా సాహిత్య కళాకారులకు మద్దతుగా ప్రపంచ వ్యాప్తంగా 1300మందికి పైగా రచయితలు, ప్రచురణకర్తలు ఒక లేఖపై సంతకాలు చేశారు. వీరిలో నోబెల్ బహుమతి గ్రహీతలు కూడా వున్నారు. ఇజ్రాయిల్‌పై హమస్ దాడి నేపథ్యంలో పాలస్తీనియన్ల కళలు, కథనాలు, వారి రచనలకు సంబంధించిన కార్యక్రమాలను ప్రపంచవ్యాప్తంగా రద్దు చేస్తున్నట్లు వార్తలు వచ్చిన నేపథ్యంలో వీరందరూ మద్దతు లేఖను విడుదల చేశారు. అరబిక్ నుండి అనువాదం చేసిన అనేక రచనలతో మూడు మాసాలకోసారి



వెలువడే అరబ్‌లిట్ మేగజైన్‌ను ప్రచురించే సంస్థ అరబ్‌లిట్ ప్రయత్నాల మేరకు ఈ మద్దతు లేఖ వెలువడింది. పాలస్తీనా రచయితలకు సంబంధించిన అనేక సాంస్కృతిక కార్యక్రమాలను పలు యురోపియన్ దేశాల్లో రద్దు చేసినట్లు వార్తలు వెలువడ్డాయని అరబ్‌లిట్ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. ప్రతిష్టాత్మక అవార్డు పొందిన పాలస్తీనియన్ రచయిత అదానియా షిబ్లి ఆ అవార్డును అందుకునే కార్యక్రమాన్ని రద్దు చేయడాన్ని ఆ లేఖ ప్రస్తావించింది. వచ్చే వారం ఫ్రాంక్‌ఫర్ట్‌లో పుస్తక ప్రదర్శన ప్రారంభం కానుంది. అందులో షిబ్లి రాసిన పుస్తకానికి గానూ 2023 సంవత్సరానికి ప్రతిష్టాత్మకమైన జర్మనీ అవార్డు అందుకోవాల్సి వుంది. అయితే ఈ పుస్తక ప్రదర్శనలో ఆమె ఆ అవార్డును అందుకోలేరంటూ నిర్వాహకులు ఈ నెల 13న తెలియ చేశారు.పైగా పుస్తక ప్రదర్శనలో షిబ్లి, ఆమె అనువాదకురాలుతో జరగాల్సిన చర్చను కూడా రద్దు చేశారు. ఈ నిర్ణయం తీసుకోవడానికి ముందు షిబ్లికి తెలియచేశామని నిర్వాహకులు తప్పుడు ప్రకటన చేశారు. కానీ షిబ్లి ముందుగా తనకు ఏ విషయం తెలియచేయలేదని, నిర్ణయం తీసుకున్న తర్వాతనే తెలియచేశారని చెప్పారు. ఇజ్రాయిల్‌లో యుద్ధం కారణంగా అదానియా షిబ్లి వాణిని నొక్కివేయడానికి చేసే ప్రయత్నంలోనే ఈ కార్యక్రమాన్ని రద్దు చేశారని ఆ లేఖ విమర్శించింది. ఇది పిరికిపంద చర్య తప్ప మరొకటి కాదని వ్యాఖ్యానించింది.

ఆల్ట్ న్యూస్ జుబైర్‌కు అంతర్జాతీయ ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ అవార్డ్

- లండన్‌లో బహుకరించనున్న పురస్కారం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

జర్నలిజంలో అంతర్జా తీయ ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ అవార్డ్-2023ను ఫ్యాక్ట్ చెక్ సంస్థ ఆల్ట్ న్యూస్ సహ వ్యవస్థాపకుడు మహమ్మద్ జుబైర్ సొంతం చేసుకున్నారు. ఇండెక్స్ ఆన్ సెన్సార్‌షిప్ ఈ అవార్డును శుక్రవారం ప్రకటిం చింది.. "అధికార పార్టీకి చెందిన ప్రభావవంతమైన సభ్యులు ప్రచారం చేసిన తప్పుడు సమాచారాన్ని సవాలు చేసిన తరు వాత జుబైర్ చాలా బెదిరింపులను ఎదుర్కొన్నారు" అని సంస్థ తెలిపింది. ఇండెక్స్ ఆన్ సెన్సార్‌షిప్ అనేది లండన్ ఆధారిత లాభాపేక్ష లేని సంస్థ. ఇది భావ ప్రకటన స్వేచ్ఛ కోసం ప్రచారం చేస్తోంది. "ప్రపంచంలో ఎక్కడైనా సెన్సార్‌షిప్‌పై గణనీయమైన ప్రభావం చూపే కళలు, ప్రచారం, జర్నలిజం, ట్రస్టీ అనే నాలుగు విభాగాలలో వార్షిక వ్యక్తీకరణ స్వేచ్ఛా పురస్కారాలు అందజేస్తుంది. యునైటెడ్ కింగ్‌డమ్ లోని లండన్‌లో జరిగే వేడుకలో విజేతలను సత్కరిస్తారు. ఆర్థిక సహాయాన్ని అందజేస్తారు. ఈ అవార్డును స్వీకరించడం గురించి జుబైర్ స్పందిస్తూ తమ యువ సహోద్యోగులకు ఇది "ఆశాజ్యోతి" అనిఅని అన్నారు. "భావప్రకటన స్వేచ్ఛ అవార్డును అందుకోవడం ఒక గౌరవం. ప్రత్యేకించి దేశంలో ఫేక్ న్యూస్, తప్పుడు సమాచారం ఫ్రాంకెన్‌స్టెయిన్ రాక్షసుడిగా ఉద్భవించింది" అని జుబైర్ చెప్పారు. "నేను పని చేసేటపుడు.. నాపై దాడి జరిగినప్పుడు, దూషించబడినప్పుడు, జైలు శిక్షకు గురైనప్పుడు నాకు అండగా నిలిచిన వారికి కృతజ్ఞతలు" తెలిపారు. జుబైర్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసే వరకు గతేడాది 24 రోజుల పాటు జైలు శిక్ష అనుభవించాడు. ఉత్తరప్రదేశ్‌లో జుబేర్ ఆరు కేసులు, ఢిల్లీలో ఒక కేసును ఎదుర్కొంటున్నారు.

ఐపీఎస్‌లకు పోస్టింగులు

- హైదరాబాద్ సిటీ కమిషనర్‌గా రాధాకృష్ణ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఇటీవల పలువురు ఐపీఎస్, ఐఏఎస్ అధికారుల్ని కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) ఎన్నికల విధుల నుంచి తప్పించిన విషయం తెలిసిందే. వారి స్థానంలో ఇప్పటికే కొందరు ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల్ని నియమించింది. తాజాగా మరో ఆరుగురు ఐపీఎస్ అధికారులకు బదిలీ అయిన వారి స్థానాల్లో పోస్టింగులు ఇవ్వాలని సీఈసీ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని అదేశించింది. ఈ మేరకు శుక్రవారంనాడామె వారికి పోస్టింగులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ సిటీ టాస్క్‌ఫోర్స్ విభాగంలో ఓఎస్డీగా పనిఏస్తున్న పీ రాధాకృష్ణను హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా నియమించారు. తక్షణం ఆయన్ని ప్రస్తుత బాధ్యతల నుంచి రిలీవ్ చేసి కొత్త పోస్టులో నియమించాలని డీజీపీ అంజనీ కుమార్‌ను ఆదేశించారు. గ్రే హౌండ్స్‌లో గ్రూప్ కమాండర్‌గా పనిచేస్తున్న బిరుద రాజు రోహిత్‌రాజును హైదరాబాద్ సిటీ సౌత్, ఈస్ట్‌జోన్ డీసీపీగా నియమించారు. రాచకొండ స్పెషల్ బ్రాంచ్‌లో డీసీపీగా పనిచేస్తున్న బీ బాలస్వామికి హైదరాబాద్ సిటీ సౌత్ వెస్ట్‌జోన్ డీసీపీగా నియమితులయ్యారు. సైబరాబాద్ ఉమెన్ సేఫ్టీ విభాగంలో డీసీసీగా పనిచేస్తున్న నితికాపంత్‌ను హైదరాబాద్ సిటీ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా నియమించారు. అవినీతి నిరోధకశాఖలో జాయింట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న డాక్టర్ మైలాబత్తుల చేతనను పెద్దపల్లి, రామగుండం కమిషనరేట్‌లో డీసీపీగా నియమించారు. డీజీపీ కార్యాలయంలో ట్రైనీ ఐజీపీగా పని చేస్తున్న డాక్టర్ తరుణ్ జోషి రాచకొండ జాయింట్ కమిషనర్‌గా నియమితు లయ్యారు. వీరంతా తమ తమ పోస్టుల్లో తక్షణం రిపోర్టు చేయాలని ఆదేశించారు.

పోయిన పశ్చిమ దేశాల పరువు!

బట్టబయలైన ఐరోపా మిత్రదేశాల నిజస్వరూపం



రష్యాను ఉక్రెయిన్ దురాక్రమణదారుగా చిత్రించటానికి ప్రయత్నించిన అమెరికా, దాని పశ్చిమ ఐరోపా మిత్ర దేశాలు గాజాలో ఇజ్రాయిల్ కు వెనుకాముందు ఆలోచించకుండా మద్దతు పలకటంతో వాటి నిజ స్వరూపం వర్ధమాన దేశాలకు మరోసారి తేటతెల్లమైంది. ఉక్రెయిన్ పైన ఎటువంటి కారణంలేకుండా రష్యా యుద్ధ ప్రకటన చేసిందని, సదరు యుద్ధంలో అనేకమంది అమా యక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని పశ్చిమ దేశాలు ఆరోపించేవి. అయితే అవే దేశాలు ఇజ్రాయిల్ విషయానికి వచ్చేసరికి తొందరపాటు కూడ దని చెప్పకుండా తమ మద్దతును ప్రకటించాయి.

ఇజ్రాయిల్ పైన ఈ నెలారంభంలో హమస్ దాడి చేసిన తరువాత ఇజ్రాయిల్ జనావాసాలపైన, హాస్పిటల్స్ పైన విచక్షణారహితంగా బాంబుదాడులు చేస్తూ వేలాది ప్రజల ప్రాణ హననానికి పాల్పడు తోంది. అంతేకాకుండా 23 లక్షల ప్రజలు నివాస ముంటున్న గాజా ప్రాంతానికి నీరు, ఆహారం, ఇతర నిత్యావసర వస్తువుల సరఫరా అందకుండా అడ్డు పడుతోంది. ఈ దౌర్జన్య మారణకాండపైన నోరు విప్పకుండా ఇజ్రాయిల్‌కు మద్దతు పలకట మంటే వర్ధమాన దేశాలకు రష్యా గురించి చెబుతున్న కట్టుకథలు వట్టి బూటకమని మరోసారి తేటతెల్లం అవుతోంది. "వర్ధమాన దేశాల హృదయాలను గెలవటంలో మేము కచ్చితంగా విఫలమయ్యాం. ఉక్రెయిన్‌పై వర్ధమాన దేశాలకు మేము చెప్పినదంతా వృథా అయింది. నియమాలను మర్చిపోండి. ప్రపం చ క్రమం గురించి మర్చిపోండి. మేము ఏమి చెప్పినా వర్ధమాన దేశాలు ఇక వినవు. తాము ఉక్రెయిన్ గురించి చెప్పినది గాజాకు కూడా వర్తి స్తుంది. అలా జరగకపోతే మా ప్రతిష్ట మంటగలు స్తుంది. మానవ హక్కులను గౌరవించవలసిన అవసరం ఉందని మేం చెబితే బ్రెజిలియన్లు, దక్షిణ ఆఫ్రికా వాసులు, ఇండోనేషియన్లు ఎందుకు నమ్ముతారు?" అని జి-7 దేశాలకు చెందిన ఒక సీనియర్ దౌత్యవేత్త అన్నట్టు ఫైనాన్షియల్ టైమ్స్ పేర్కొంది.

ఉక్రెయిన్‌లో నీరు, ఆహారం, విద్యుచ్ఛక్తి సరఫరాను నిలిపివేయటం యుద్ధ నేరం అయినప్పుడు గాజాలో కూడా యుద్ధ నేరమే కావాలి కదా? అని ఒక అరబ్ అధికారి పశ్చిమ దేశాల ద్వంద వైఖరిని ప్రశ్నించాడు. అలాగే సిఎన్ఎన్ హోస్ట్ జాక్ టప్పర్ "ఎక్కడ నివసించినా పౌరులు పౌరులే కదా" అని అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సల్లివాన్‌ని అడి గాడు. గాజాలోకి పౌర సరఫరాలను పునరుద్ధ రించమని అమెరికా ఇజ్రాయిల్ పైన వత్తిడి తెచ్చే విషయంపైన తాను మాట్లాడదలచ లేదని ఆయన అన్నాడు.

మధ్యప్రాచ్యంలో పనిచేస్తున్న ఉన్నత స్థాయి అమెరికా దౌత్యవేత్త లను మూడు పదబంధాలను వాడరాదని అమెరికా విదేశాంగ శాఖ నిర్దేశించినట్టు హఫ్ఫిం గ్టన్ పోస్టు రిపోర్ట్ చేసింది. ఆ మూడు ప్రత్యేక పదబంధాలు ఇలా ఉన్నాయి: కాల్పుల విరమణ లేక ఘర్షణ పెరగకుండా చూడటం (డిఎస్కలేషన్), హింసను విడనాడటం లేక రక్తపాతాన్ని ఆపమనటం, శాంతిని పున్ణస్థాపన చేయటం. పౌరులపై హింసను ఖండించి కాల్పుల విరమణ చేయాలని ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో రష్యా ప్రతి పాదించిన తీర్మానం వీగిపోయింది. బ్రెజిల్ ప్రతిపాదించిన మరో తీర్మానాన్ని కూడా అమెరికా వీటో చేసింది.

ఇజ్రాయిల్‌కు ఆయుధ సరఫరా తగదు

నిరసనగా అమెరికా విదేశాంగ శాఖ అధికారి రాజీనామా

అమెరికా విదేశాంగ శాఖలో ఆయుధ సరఫరాకు బాధ్యుడుగావున్న ఒక అధికారి ఇజ్రాయిల్ కు అమెరికా ఆయుధ సరఫరా చేయటంపట్ల నిరసనగా రాజీనామా చేశా రు. ఇజ్రాయిల్‌కు అమెరికా ఆయుధ సర ఫరా చేయటం "దూరదృష్టిలేని, వినాశకర మైన, అన్యాయమైన, అమెరికా నిత్యం బహి రంగంగా ప్రకటించే విలువలకు వ్యతిరేకమై న చర్య"గా ఆయన అభి వర్ణించారు. జోష్ పాల్ బ్యూరో ఆఫ్ పొలిటికల్-మిలిటరీ ఎఫైర్స్(పిఎమ్)కి 11 ఏండ్లపాటు డైరెక్టర్‌గా వ్యవహ రించారు. బుధవారంనాడు తన రాజీనామా లేఖను తన లింక్డ్ఇన్ ప్రొఫైల్‌లో పెట్టారు. అదేరోజు మొట్టమొదటిసారిగా హఫ్పింగ్టన్ పోస్టు ఈ విషయాన్ని రిపోర్ట్ చేసింది. తను చేసేపనిలో 'నైతిక సంక్లిష్టత, నైతికంగా రాజీ పడటం"వంటివి ఉంటాయని తెలుసని, తను చేసే చెడుకంటే "తను చేయగల మంచి ఎక్కువగా ఉంటుందని" భావించానని పాల్ అన్నాడు.

అయితే ఇజ్రాయిల్‌కు మానవ హనన ఆయుధా లను అందించాలనే అమెరికా నిర్ణయంతో తన పనిలో మంచి కంటే చెడే ఎక్కువగా ఉందని గ్రహించి రాజీనామా చేశానని ఆయన అన్నారు. అమెరికా దశాబ్దాలుగా అవే తప్పులను మరలామరలా చేస్తోందని, "పక్షపాతమనే పునాదిపై మరుక్షణమే ప్రతిస్పందించటం, రాజకీయ సౌకర్యం, మేధో దివాళాకోరుతనం, అధికార మందబుద్ధి'లతో కూడిన విధానాన్ని అమెరికా అవలంభిస్తోందని ఆయన చెప్పారు. మధ్యప్రాచ్యంలో తనకున్న అనుభవం, ఇజ్రాయిల్, పాలస్తీనా అథారిటీలతో చేసిన అధికారిక పనిని గురించి పాల్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు.



ఘర్షణలోవున్న ఇరువైపులా తనకు లోతైన వ్యక్తిగత సంబంధాలు ఉన్నాయని, తన భాగస్వామి చేస్తున్న తప్పుడు పనులను అమెరికా సమర్థించటాన్ని తాను ఖండిస్తున్నా నని పాల్ తన రాజీనామా లేఖలో రాశారు. మెరుగైన ప్రపంచాన్ని నిర్మించటంలో సమిష్టిగా శిక్షించటం అడ్డంకిగా ఉంటుందని, అది ఒక ఇంటిని లేక ఒక వేయి ఇండ్లను కూల్చటం, ప్రజలను తెగ ఆధారంగా నిర్మూ లించటం, ఆక్రమించటం, వర్ణ వివక్షవంటి రూపాలలో ఉంటుందని ఆయన అన్నారు.

సహాయ ట్రక్కులకు అనుమతివ్వండి : ఐరాస

ఇజ్రాయిల్ దిగ్బంధనంతో ఇబ్బందులు పడుతున్న గాజా ప్రజలకు సాయం అందేందుకు వీలుగా సహాయ ట్రక్కులను అనుమతించాల్సిందిగా ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన రాఫా సరిహద్దు క్రాసింగ్‌ను సందర్శించారు. పాలస్తీనియన్లు కూడా అందబోయే సాయం కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఇదిలావుండగా, లెబనాన్‌తో గల సరిహద్దులో హిజ్బులా తీవ్రవాదులతో రోజుల తరబడి ఘర్షణలు కొనసాగించిన అనంతరం ఉత్తర ప్రాంత కిర్యాత్ షామోనా నగరాన్ని ఖాళీ చేయనున్నట్లు శుక్రవారం ఇజ్రాయిల్ అధికారులు ప్రకటించారు.

107 మందిపై అనర్హత వేటు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

గత ఎన్నికల్లో పోటీచేసి, ఎన్నికల నిబంధనావళి పాటించని 107 మందిపై కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) అనర్హత వేటు వేసింది. వీరంతా ప్రస్తుత శాసన సభ, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హులు కాదని పేర్కొంది. వీరంతా గత ఎన్నికల్లో పోటీ చేసి, ఎన్నికల ఖర్చు వివరాలను సీఈసీకి సమర్పించలేదని తెలిపింది. వీరిలో నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీచేసిన 68 మంది అభ్యర్థులు ఉండటం గమనార్హం. పసుపు బోర్డు డిమాండ్‌తో వీరంతా గత ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా నిజామాబాద్ లోక్‌సభ స్థానం నుంచి పోటీచేసిన వారే. ఆ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ఓటమిపాలై, బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ విజయం సాధించారు. మిగిలిన అభ్యర్థులు కూడా స్వతంత్రులుగా పోటీచేసిన వారే కావడం గమనార్హం.

సింగరేణీయులకు దసరా బోనస్

- ఒక్కో కార్మికుడికి రూ.1.53 లక్షలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సింగరేణి కార్మికులకు బోనస్ కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.711 కోట్లు విడుదల చేసింది. దీనివల్ల ఒక్కో కార్మికుడికి రూ.1.53 లక్షలు ఆర్థిక లబ్ధి చేకూరిందని యాజమాన్యం తెలిపింది. సంస్థలో పనిచేస్తున్న 42వేల మంది కార్మికులు దసరా బోనస్ అందుకున్నారు. శుక్రవారం వారి ఖాతాల్లో ఈసొమ్మును జమచేసినట్టు యాజమాన్యం పేర్కొంది. రెండ్రోజుల్లో పండుగ అడ్వాన్స్ కూడా చెల్లిస్తామని అధికారులు తెలిపారు.

ఫెస్టివ్ సీజన్ షాపింగ్ కోసం నగరం చుట్టూ జిప్ చేయడానికి టాప్ 4 ఈవీలు

నవతెలంగాణ - హైదరాబాద్

ఫెస్టివ్ సీజన్లో ఉల్లాసంగా ఉంది. గాలితో పొందిన ఆనందం, సెలెబ్రేషన్, ప్రకాశవంతమైన లైట్లతో నిండి ఉంటుంది. ఈ సంవత్సరం సమయాన్ని మీ ప్రియమైన వారితో ప్రతిష్టాత్మకమైన జ్ఞాపకాలను సృష్టించడం, షాపింగ్ చేయడం మాత్రమే! మీ షాపింగ్ అనుభవాన్ని పర్యావరణ అనుకూలమై నదిగా, మరింత సౌకర్యవంతంగా, ఫెస్టివ్ స్ఫూర్తితో సమకాలీకరించడానికి, ఎలక్ట్రిక్ వెహికల్ (ఈవీ)ని పొందడం గురించి ఆలోచించండి. హాలిడే హుషారుకు సహకరిస్తూ మీ ఫెస్టివ్ సీజన్ షాపింగ్ కోసం నగరం చుట్టూ జిప్ చేయడంలో మీకు సహాయపడే ఈవీలు ఇవే.. ఎంజి కామెట్, మహీంద్రా ఎక్స్ యూవీ 400, టాటా టియాగో ఈవీ, సిట్రోయెన్ ఈసీ 3. ఈ ఈవీలు ఫెస్టివ్ సీజన్ షాపింగ్ కోసం నగరం చుట్టూ జిప్ చేసేందుకు ఉన్నవి. ఇందులో ఎంజి కామెట్ ప్రారంభ ధర రూ.7.98 లక్షలు, ఇది గరిష్టంగా 230 కిలోమీటర్ల పరిధిని అందిస్తుంది. మహీంద్రా ఎక్స్ యూవీ 400 ప్రారంభ ధర రూ.15.99 లక్షలకు 456 కి.మీల వరకు అందించబడే శ్రేణిని అందించడం గొప్ప ఎంపిక. టాటా టియాగో ప్రారంభ ధర రూ. 8.69 లక్షల నుండి 315 కిలోమీటర్ల పరిధిని కలిగి ఉంది. సిట్రోయెన్ ఈసీ 3 ప్రారంభ ధర రూ. 11.50 లక్షలు. 320 కి.మీల వరకు ఇది ప్రముఖ సీ3 హ్యాచ్బ్యాక్. ఈ ఈవీలు పర్యావరణ ప్రయోజనాలను అందించడమే కాకుండా ఫెస్టివ్ సీజన్లో సందడిగా ఉండే సిటీ షాపింగ్ కు అవసరమైన సౌలభ్యం, సామర్థ్యాన్ని కూడా అందిస్తాయి.

రూ.30 వేల కోట్ల అదానీ సిమెంట్ రుణాల రీఫైనాన్స్

న్యూఢిల్లీ : అదానీ సిమెంట్ కంపెనీల రుణాలను రీఫైనాన్స్ చేయడానికి అంతర్జాతీయ బ్యాంక్‌లు అంగీకరించాయని అదానీ గ్రూపు వెల్లడించింది. దాదాపు రూ.30వేల కోట్లు (3.5 బిలియన్ డాలర్లు) దీంతో మరిన్ని అనుకూలమైన షరతులతో పాత రుణ స్థానంలో కొత్త రుణాన్ని ఇవ్వనున్నాయి. ఏసీసీ, అంబుజా సిమెంట్ కంపెనీలను కొనుగోలు చేయడం కోసం అదానీ గ్రూపు వివిధ సంస్థల నుంచి అప్పులను తీసుకుంది. 3.5 బిలియన్ డాలర్ల ఆ రుణాన్ని రీఫైనాన్స్ చేయడానికి 10 అంతర్జాతీయ బ్యాంకులు సానుకూలత వ్యక్తం చేశాయని అదాని గ్రూపు వెల్లడించింది.